


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com





సంపుటి 19 | సంచిక 37

గురువారం | 27 నవంబర్ 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం సప్తమి రా.7.08, ధనిష్ట రా.10.22, వర్జ్యం తె.5.32 నుంచి
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.50 నుంచి 10.35 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 1022 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్, 320 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- తొలిసారిగా 26,200 స్థాయిని దాటిన నిఫ్టీ
- గ్లోబల్ ర్యాలీ, దేశీయ పెట్టుబడులే కారణమంటున్న నిపుణులు

## ఇమ్రాన్ ఖాన్ జైల్లో మృతి?



6 లో

- సామాజిక మాధ్యమాలలో వార్తా కథనాలు
- తమకు చూపించాలంటూ మద్దతుదారుల ఆందోళనలు
- కుటుంబ సభ్యులు సైతం కలవడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్

### ఎరోస్పేస్, ఏవియేషన్

# హబ్‌గా హైదరాబాద్

- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
- యువతను తీర్చిదిద్దడానికి నైపుణ్యశిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశాం
- సాఫ్రాన్ సంస్థకు సహకారం అందిస్తాం
- హైదరాబాద్‌లో సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2 లో

హైదరాబాద్‌లో విమానయాన రంగానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఫ్రెంచ్ దిగ్గజ సంస్థకు చెందిన సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీని ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించగా, ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగాను, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీకి చెందిన కేంద్ర మంత్రి గాను అతిథులగాను బుధవారం ఉదయం హాజరయ్యారు. భారత ఏవియేషన్ రంగంలో ఇదో కీలక మలుపన్న మోదీ, సాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### అతిపెద్ద రాజ్యాంగం

# భారతదేశానిది

- తెలుగు సహా.. 9 భాషల్లో రాజ్యాంగం
- తెలుగు, మరాఠీ, నేపాలి, పంజాబ్, బోడో, కాశ్మీరి, ఒడియా, అస్సామీ, మలయాళం భాషల్లో



6 లో

తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్‌న్యూస్ వచ్చింది. ఇప్పుడు రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు సులువుగా అర్థం చేసుకునే రోజు వచ్చింది. తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగాన్ని తొమ్మిది భాషలలో డిజిటల్గా విడుదల చేశారు. తెలుగు భాష సహా.. మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, ఒడియా, అస్సామీ, మలయాళంలో రాజ్యాంగాన్ని అనువాదించారు. బుధవారం మొత్తం దేశం రాజ్యాంగ నిర్మాతలకు గౌరవం ఇచ్చే రోజు అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారతదేశానిది. ఇందులో 26 భాగాలు, 12 షెడ్యూళ్లు 448 అధికకరణలు ఉన్నాయి.

## 2 కోట్ల మంది ఆధార్ నెంబర్లు తొలగింపు

- కేంద్రం సంచలన నిర్ణయం
- దాదాపు మరణించిన వ్యక్తుల ఆధార్ నెంబర్లను తొలగించినట్టు వివరణ
- వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన డేటా ప్రకారం తొలగింపు ప్రక్రియ

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు

# ప్రధానిని ఆహ్వానించండి

- దేశ విదేశాల వ్యాపార వేత్తలు, ప్రముఖులను పిలవండి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి



2 లో

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి మోదీతో పాటు వివిధ శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను ఆహ్వానించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖులను సమ్మిట్ కు ఆహ్వానించేందుకు ముందుగానే జాబితాను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఆహ్వానితులకు అనుగుణంగా ఎక్కడా లోటు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

### మెదక్ పార్లమెంట్ ముఖచిత్రం

# అభివృద్ధి అంతంతే




3 లో

మెదక్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా సాగుతున్నాయి. రఘునందన్ రావు ఎంపీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రతి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్య సేవలు, వ్యవసాయ అభివృద్ధి వంటి రంగాల్లో అనేక ప్రాజెక్టులను ముందుకు తెచ్చి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి మండలంలో ఆయన ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేశారు.రఘునందన్ రావు దృష్టి.....ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం,తాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారం,రైతుల కోసం సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాల కల్పన,మహిళల స్వయంసహాయ సంఘాలకు ప్రోత్సాహం,ప్రజల అభిప్రాయం ప్రకారం, రఘునందన్ రావు నాయకత్వం వలన మెదక్ పార్లమెంట్ అభివృద్ధి దిశగా పయనిస్తోంది.

## అంతా ఇంతే!




మన ప్రభుత్వం మారితేనే కదా స్కాములు ఏంటో తేలేది !

### బీసీలకు మంత్రి కోమటిరెడ్డి

# మోకాలడ్డు

- బీసీలకు పదవి అడ్డుకోవడంపై సర్వత్రా నిరసన
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, పార్టీ పదవులు ఇస్తే అడ్డుకోవడమా
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నేతలు
- బీసీ నేతను అడ్డుకుంటున్న రెడ్డి మంత్రి
- ఏఐసీసీ, సీఎం, టీపీసీసీ అధ్యక్షులకు లేఖ రాసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు బీసీ ఉద్యమం ఉధతంగా జరుగుతున్న పరిస్థితుల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి బీసీ నేతకు పదవి ఇవ్వడాన్ని నిరసిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ డిసిసి అధ్యక్ష పదవులను ప్రకటించింది. ఇందులో భాగంగా నల్గొండ డిసిసి అధ్యక్షునిగా బీసీ పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమకారుడు పున్న కైలాష్ నేతను నియమించారు.

### తెలంగాణ వన్యప్రాణి సంరక్షణలో

# కొత్త అధ్యాయం

- ప్రయోగాత్మకంగా టెక్నాలజీతో వైల్డ్ సేఫ్టీ
- దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ అటవీ శాఖ చర్యలు
- అడవులు, అడవుల్లో వన్యప్రాణులను సంరక్షించడమే మా జెండా... ఎజెండా
- రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

రాష్ట్రంలో పులుల సంరక్షణలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో హైదరాబాద్ అరణ్యభవన్‌లో స్టేట్-లెవల్ టైగర్ ప్రొటెక్షన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించింది. ఈ చర్య పులలను పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున ఉపయోగపడనుంది. దాంతోపాటు, పులులు, మనుషుల మధ్య సంఘర్షణను కూడా తగ్గించనుంది.



2 లో

### యూరియా నిల్వలు

# అందుబాటులో ఉంచాలి

- పత్తి కొనుగోళ్లు, యూరియా సరఫరాపై మంత్రి తుమ్మల సమీక్ష
- గత సంవత్సరం జొన్న నిల్వలు, శాటిలైట్ మ్యాపింగ్‌పై చర్చ
- పత్తి కొనుగోళ్ళలో రైతులను వేగవంతం చేయాలని అధికారులకు సూచన



2 లో

గత రబీ సీజన్‌లో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన జొన్నలను ఎక్కువకాలం నిల్వ చేయకుండా, మంచి ధర వచ్చిన వెంటనే వాటిని తరలించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. తద్వారా ఖాళీ అయిన గోదాములను రైతులకు ఇతర ఉత్పత్తుల నిల్వల కోసం ఉపయోగించాలని అన్నారు. బుధవారం రోజు సెక్రటేరియట్ లో వ్యవసాయశాఖ సెక్రటరి మరియు డైరెక్టర్ తో పలు అంశాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.



మహాత్మా గాంధీ :
"హింసలేనిదే శాంతి పుడదు!
హృదయం మారితే ప్రపంచం మారుతుంది."



అబ్దుల్ కలాం:
"కలలతో మొదలైన ప్రయాణం, కష్టంతో నిజమవుతుంది."



సుభాష్ చంద్ర బోస్:
"స్వాతంత్ర్యంపై ప్రేమ ఉందంటే, త్యాగం ఒక బాధ కాదు... అది గౌరవం."

# ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్

● వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ ● యువతను తీర్చిదిద్దడానికి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశాం ● సాఫ్రాన్ సంస్థకు సహకారం అందిస్తాం ● హైదరాబాద్‌లో సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్‌లో విమానయాన రంగానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఫ్రెంచ్ దిగ్గజ సంస్థకు చెందిన సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీని ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించగా, ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగాను, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీకి చెందిన కేంద్ర మంత్రి ............ గాను అతిథులుగాను బుధవారం ఉదయం హాజరయ్యారు. భారత ఏవియేషన్ రంగంలో ఇదో కీలక మలుపన్న మోదీ, సాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఫ్రెంచ్ దిగ్గజ సంస్థ సాఫ్రాన్ వాణిజ్య విమానాలకు శక్తినిచ్చే ఎల్ఈఏపీ ఇంజిన్ల నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ సౌకర్యాన్ని కల్పించనుంది. ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫెల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే ఎం 88 ఇంజిన్ల కోసం మరో ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని త్వరలో ఏర్పాటు చేయనుంది. ఇవాల్టి నుంచి భారతదేశ విమానయాన రంగం కొత్త ఊపును సంతరించుకుంటుందన్న ప్రధాని సాఫ్రాన్ ఏర్పాటు చేసిన ఎమ్ఆర్ఓ కేంద్రం వల్ల భారతదేశాన్ని గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

**దేశంలో విమాన రంగం వేగంగా విస్తరిస్తోంది : ప్రధాని మోడీ**

"భారత్ విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్నందున మెయింటనెన్స్, రిపేర్, ఓవర్‌ఆల్ రంగం ఎమ్ఆర్ఓ అవసరం కూడా పెరుగుతోంది. మన దేశం 85 శాతం ఎమ్ఆర్ఓ పని దేశం వెలుపలే జరుగుతోంది. దీని వల్ల ఖర్చు పెరుగుతోంది. ఎక్కువ సమయం పడుతోంది. విమానం చాలా రోజులు నేలపైనే ఉంటోంది. భారత్ వంటి విశాలమైన ఏవియేషన్ రంగానికి ఈ పరిస్థితి సరికాదు. అందుకే భారత ప్రభుత్వం దేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. సాఫ్రాన్ సంస్థ అంతర్జాతీయ శిక్షణ, భారతీయ సంస్థలతో కలిసి దేశంలో తయారు చేసే శ్రామిక శక్తి రాబోవు సంవత్సరాల్లో ఎమ్ఆర్ఓ ఎకోసిస్టమ్‌కు కొత్త దిశను నిర్దేశిస్తుంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా మాట్లాడుతూ అన్నారు.

**స్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది : సీఎం రేవంత్ రెడ్డి**

స్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రెంచ్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌ను ఎంచుకున్న సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని, ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందన్నారు. ఏవియేషన్‌కు చెందిన ఎన్నో సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో నెలకొన్నాయని, ఏవియేషన్, ఎరోస్పేస్‌కు చెందిన ఉన్నత నిపుణులు కూడా హైదరాబాద్ ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూర్ మధ్య వైమానిక, రక్షణ రంగ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రధానిని సీఎం కోరారు. "ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఈ కొత్త ఫెసిలిటీ తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన మైలురాయి. ఏరోస్పేస్, రక్షణ రంగంలో హైదరాబాద్ భారత్‌కు మేజర్ హబ్‌గా ఉంది. మా వద్ద 25 అతిపెద్ద అంతర్జాతీయ సంస్థలు, 1500 ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. మా ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎంఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమంగా నిలిచాయి. అత్యంత సంక్లిష్టమైన, కచ్చితమైన ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు తెలంగాణ ప్రథమ ఎంపికగా ఉంది. సాఫ్రాన్ వంటి భాగస్వామ్యులకు తెలంగాణ మద్దతు కొనసాగిస్తుంది. ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పిస్తుంది. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాన్ని ప్రోత్సహిస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫెల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే ఎం88 ఇంజిన్ల కోసం ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం జీఎంఆర్ ఏరోపార్క్‌లోనే ఏర్పాటు చేసే ప్రత్యేక ఫెసిలిటీ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు భూమిపూజ చేశారు.

సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీ 2026లో అందుబాటులోకి రానుంది. ఏటా 300 లీప్ ఇంజిన్లకు సేవలందించే ఈ ఫెసిలిటీ 2035 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. ఈ ఫెసిలిటీ ద్వారా వెయ్యి మందికి పైగా అత్యంత నైపుణ్యం కలిగిన భారతీయ సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లకు ఉపాధి లభించనుంది. ఈ కొత్త ఫెసిలిటీలో స్వదేశీ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం వల్ల విదేశీ మారక ద్రవ్య నిల్వల వినియోగం తగ్గటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఈ ఫెసిలిటీ ద్వారా భారతదేశం ప్రపంచ విమానయానానికి హబ్‌గా మారనుంది.





## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు ప్రధానిని ఆహ్వానించండి

● దేశ విదేశాల వ్యాపార వేత్తలు, ప్రముఖులను పిలవండి
● అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
● పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి మోదీతో పాటు వివిధ శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను ఆహ్వానించాలని సీఎం రేవంత్ రెడ్డి అదికారులను ఆదేశించారు. దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖులను సమ్మిట్ కు ఆహ్వానించేందుకు ముందుగానే జాబితాను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఆహ్వానితులకు అనుగుణంగా ఎక్కడా లోటు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. బుధవారం నాడు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ఏర్పాట్లు, ఇతర అంశాలపై చర్చిస్తూ ...

సమ్మిట్ లో పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకునే విషయంలో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పటికే 2,600 మందికి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వానాన్ని అందించామని అధికారులు వారందరికీ భద్రతా ఏర్పాట్లు చూడాలన్నారు. సమ్మిట్ లో స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఇన్ఫ్రా స్ట్రక్చర్, సంక్షేమం, ఇండస్ట్రీ, వైద్యంతో పాటు వివిధ విభాగాలకు చెందిన స్టాల్స్ ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని, టైమ్ నిడివి ముందుగానే నిర్ణయించాలని ముఖ్యమంత్రి సూచించారు. . ఈవెంట్స్ వారీగా ఒక్కో ఈవెంట్ కు ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారిని బాధ్యుడిగా నియమించాలని, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించిన అన్ని డిజైన్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఇందిరమ్మ చీరలపై దుష్ప్రచారం

## బీఆర్ఎస్ నేతల విమర్శలపై మంత్రి సీతక్క ఆగ్రహం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరమ్మ చీరల పంపిణీపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు అనవసరమని, మహిళల సంతోషాన్ని కూడా ఓర్చుకోలేని స్థితికి వారు చేరారని రాష్ట్ర మంత్రి సీతక్క తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చీరల నాణ్యతపై అబద్ధపు ప్రచారానికి దిగుతున్నారని ఆమె ధ్వజమెత్తారు.

"ఆడబడుచులు, మహిళా సంఘాల సభ్యులు ఎంపిక చేసిన డిజైన్లతోనే చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. అయినా రంగు బాగోలేదని, డిజైన్ తేడాగా ఉందని విమర్శించడం చిన్న మనస్తత్వం" అని మంత్రి సీతక్క అన్నారు. మహిళలు సంతోషంగా చీరలు వేసుకుంటే బీఆర్ఎస్ నాయకులకు కళ్లలో నిప్పులు మెరుస్తున్నాయన్నారు. "మేం ఇస్తున్న చీరలు సూరత్ నుంచి కిలోల లెక్కన తెచ్చినవి కాదు. సిరిసిల్ల నేతన్నలు తమ చేతులతో నేసిన చీరలు. కావాలంటే కేటీఆర్, హరీష్ రావు, కవిత స్వయంగా వెళ్లి నేతన్నలను అడిగి తెలుసుకోవచ్చు" అని ఆమె స్పష్టం చేశారు. చీరలు బాగాలేదని కావాలని ప్రచారం చేయడం నేతన్నలకు అవమానమని ఆమె అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే ఇస్తున్నామన్న ఆరోపణలను తిరస్కరించిన సీతక్క, "సంఘాల్లో సభ్యులు కానివారిని కూడా చేర్చుకుని చీరలు ఇస్తున్నాం. ఎవరికైనా ఆహ్వానం అందుతోంది. ఇందులో తప్పేముంది?" అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం మహిళల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని, గతంలో ఉన్న 60 ఏళ్ల వయస్సు పరిమితిని తొలగించామని, కోటి మంది మహిళలను సంఘాల్లో చేర్చి వారి ఆర్థిక స్థాయిని పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇప్పటికే మహిళా సంఘాల రుణాలపై రూ. 1,300 కోట్ల వడ్డీ చెల్లించామని ఆమె గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు చేస్తూ సీతక్క, "మీరు ఇచ్చిన చీరలు చేలల్లోకే పోయాయి. మేము ఇచ్చేవి మహిళలు సంతోషంగా ధరిస్తున్నారు. మహిళల పట్ల ఎగతాళి చేసే ఫ్యూడల్ మెంటాలిటీని వీడండి" అన్నారు. ఇందిరమ్మ జయంతి సందర్భంగా 65 లక్షల చీరలకు ఏడాది క్రితమే ఆర్డర్ ఇచ్చామని, మరో 35 లక్షల చీరలకు ఇప్పటికే ఆర్డర్ ఇవ్వబడిందని మంత్రి వెల్లడించారు. చీరల్లో నిజంగానే లోపాలుంటే ఆధారాలతో చెప్పాలని, కానీ అబద్ధపు ప్రచారానికి పాల్పడవద్దని బీఆర్ఎస్ నేతలను సీతక్క హెచ్చరించారు.



## సర్పంచ్ ఎన్నికలపై తెలంగాణ ఈసీ సమీక్ష

**కలెక్టర్లు, ఎస్పీలతో ఐ. రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని బుధవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణపై చర్చించారు. భద్రత అంశాలు, ఎన్నికల కోడ్ అమలు, సామగ్రి తరలింపు వంటి కీలక అంశాలపై కమిషనర్ పలు సూచనలు చేసారు. ఇక మూడు దశల్లో జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో నవంబర్ 27న మొదటి దశకు చెందిన నామినేషన్లు మొదలు కానున్నాయి. గ్రామ పంచాయతీల ఎన్నికలు మూడు దశల్లో అనగా.. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో జరగనుండగా.. మొత్తం 12,728 పంచాయతీలు, 1.13 లక్షల వార్డులకు ఎన్నికలు జరుగుతాయి. 1.66 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారు. కాగా ఈ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నికల అధికారులకు శిక్షణ కూడా ముగిసింది. ఇక బీసీ రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు జరుగుతాయని సమాచారం.

# యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలి

● పత్తి కొనుగోళ్లు, యూరియా సరఫరాపై మంత్రి తుమ్మల సమీక్ష ● గత సంవత్సరం జొన్న నిల్వలు, శాటిలైట్ మ్యాపింగ్‌పై చర్చ ● పత్తి కొనుగోళ్ళలో రైతులను వేగవంతం చేయాలని అధికారులకు సూచన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గత రబీ సీజన్ లో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన జొన్నలను ఎక్కువకాలం నిల్వ చేయకుండా, మంచి ధర వచ్చిన వెంటనే వాటిని తరలించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. తద్వారా ఖాళీ అయిన గోదాములను రైతులకు ఇతర ఉత్పత్తుల నిల్వల కోసం ఉపయోగించాలని అన్నారు. బుధవారం రోజు సెక్రటేరియట్ లో వ్యవసాయశాఖ సెక్రటరి మరియు డైరెక్టర్ తో పలు అంశాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. యూరియా సరఫరాలపై కూడా సమీక్షించిన మంత్రి తుమ్మల.. రానున్న రబీ సీజన్ కోసం అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలలో ప్రతి నెల 2 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గకుండా సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. అందుకనుగుణంగా ఇప్పటి వరకు 4 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 3.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందని, మిగిలిన యూరియా కూడా రాష్ట్రానికి సరఫరా అయ్యే విధంగా కేంద్ర రసాయనాల శాఖ అధికారులతో మాట్లాడాలని వ్యవసాయశాఖ సెక్రటరీ గారిని ఆదేశించారు. అదే విధంగా రైల్వే శాఖ వారు వరంగల్ రేక్ పాయింట్ ను మూసివేసి గుడ్ హ్యాండ్లింగ్ ను చింతలపల్లి రేక్ పాయింట్ కు మార్చాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, కావునా రబీ సీజన్ ముగిసే సమయం వరకు వరంగల్ రేక్ పాయింట్ ను కొనసాగించాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రికి లేఖ రాసినట్టు తెలిపారు.

అదేవిధంగా రామగుండం ఎరువుల కర్మాగారం నుండి 100 శాతం కేటాయింపులు రాష్ట్రానికి జరిగేలా చూడాలని కేంద్ర రసాయనాల శాఖ మంత్రిని లేఖ ద్వారా కోరడం జరిగిందని పేర్కొన్నారు. జనవరి వరకు కనీసం 3.50 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ తో రబీ సీజన్ కోసం రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెగ్యులర్ గా వచ్చే యూరియా సరఫరాలతో రైతులకు యూరియా పంపిణీ చేయడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడవచ్చని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక పత్తి కొనుగోళ్లపై అధికారులతో చర్చించిన మంత్రి.. అన్ని జిన్నింగ్ మిల్లులను ప్రారంభించడం జరిగిందని, కావునా పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా స్లాట్ బుకింగ్ లో ఇంకా అక్కడక్కడ రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు దృష్టికి వచ్చిందని, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఇప్పటి వరకు 2.63 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సేకరించినట్టు అధికారులు తెలిపారు. శాటిలైట్ చిత్రాల ద్వారా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేసే సాంకేతికతను త్వరగా అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. రబీ సీజన్ రైతు భరోసా అందించే సమయానికి ఈ సాంకేతికతను పూర్తిగా వినియోగంలోకి తేవాలని, తద్వారా సాగు విస్తీర్ణం ప్రకారం రైతుభరోసా నిధులు జమ చేయడం సులభం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మి బాయి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాల్లో అగ్రగామిగా తెలంగాణ ఆర్ అండ్ బీ

● సురక్షిత నిర్మాణాలకు జాతీయ అవార్డు
● సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి ఎన్ఎస్‌సీఐ ప్రశంసలు
● అభినందించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాల అమలులో విశేష ప్రతిభ కనబరుస్తూ తెలంగాణ రోడ్లు%–%భవనాల శాఖ జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించిన జాతీయ భద్రతా అవార్డును రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ఎంపికైంది. వరంగల్ రంగంపేటలో నిర్మాణం జరుగుతున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనుల్లో భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ, కార్మిక భద్రత చర్యలు సమర్థంగా అమలైనందుకు ఈ అవార్డు లభించింది. ఎన్ఎస్‌సీఐ పరిశీలనలో భాగంగా ప్రాజెక్టు అమలు విధానం, భద్రతా ప్రోటోకాల్‌లు, మానిటరింగ్ సిస్టమ్, ప్రమాద నివారణ చర్యలు వంటి అంశాలను విశ్లేషించగా, రాష్ట్రం పాటించిన విధానం ఆదర్శంగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రోడ్లు%–%భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ "ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణాల్లో భద్రత అత్యంత ప్రాధాన్యం పొందుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు వేగంగా పూర్తవడంతో పాటు నాణ్యత, భద్రత, స్థిరత్వం కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్ అండ్ బి పరిధిలో సుమారు ఒక కోటి చదరపు అడుగుల ప్రభుత్వ నిర్మాణాలు జరిగితే,ప్రజా ప్రభుత్వం ఏర్పాటై నేను ఆర్ అండ్ బి శాఖ మంత్రి అయిన ఈ రెండు సంవత్సరాల్లోనే దాదాపుగా అదే స్థాయిలో కోటి చదరపు అడుగులు నిర్మాణాలు జరుగుతుండడం, %=ఒదీ% శాఖ పనితీరుకు నిదర్శనం." అని మంత్రి పేర్కొన్నారు. "అధునాతన ఇంజినీరింగ్ పద్ధతులు, మానిటరింగ్, డిజిటల్ టెక్నాలజీల వినియోగం నిర్మాణాల్లో సమర్థవంతత పెంచుతుందని మంత్రి తెలిపారు. "వేగం మాత్రమే కాదు%ా% భద్రత, నాణ్యత కూడా సమానంగా ఉండాలి అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అని తెలిపారు. ఈ అవార్డుతో తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ ప్రజా నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు అమలు చేసే ఉత్తమ ప్రభుత్వ శాఖల జాబితాలో నిలిచేలా కృషి చేసిన అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రేపు ఢిల్లీలో ఆర్ అండ్ బి శాఖ తరుపున సి.ఈ రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలోని బృందం అవార్డు అందుకోనుంది.

# తెలంగాణ వన్యప్రాణి సంరక్షణలో కొత్త అధ్యాయం

● ప్రయోగాత్మకంగా టెక్నాలజీతో వైల్డ్ సేఫ్టీ ● దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ అటవీ శాఖ చర్యలు ● అడవులు, అడవుల్లో వన్యప్రాణులను సంరక్షించడమే మా జెండా... ఎజెండా ● రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో పులుల సంరక్షణలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో హైదరాబాద్ అరణ్యభవన్‌లో స్టేట్-లెవల్ టైగర్ ప్రొటెక్షన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించింది. ఈ చర్య పులలను పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున ఉపయోగపడనుంది. దాంతోపాటు, పులులు, మనుషుల మధ్య సంఘర్షణను కూడా తగ్గించనుంది. దేశంలోని చాలా రాష్ట్రాలు ఇప్పటికీ జిల్లాల వారీగా, విడివిడిగా పులుల కదలికలను గమనిస్తుండగా, తెలంగాణ మాత్రం మొత్తం రాష్ట్రాన్ని కవరుచేసే కేంద్రీకృత కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఇలాంటి సాంకేతిక వ్యవస్థలు ప్రస్తుతం కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో మాత్రమే కొంతవరకు అమల్లో ఉన్నాయని అటవీ అధికారులు చెబుతున్నాయి. 2023 డిసెంబర్ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అటవీ శాఖ మంత్రి అయ్యాక... ఈ చర్యలు మరింత వేగవంతం అయ్యాయి.

**టైగర్ సెల్ ఎందుకు అసలు?**

సాధారణంగా వన్యప్రాణి విభాగాలు తమ తమ పరిధుల్లోనే పని చేస్తుంటాయి. కానీ, తెలంగాణ నూతన టైగర్ సెల్ ఇందుకు వినూత్నంగా ఉన్నది. ఈ విభాగం నిత్యం పులులు, చిరుత పులుల కదలికల పర్యవేక్షించనున్నది. దాంతోపాటు, పులులు... పులుల మధ్య ఘర్షణ ప్రాంతాలు... మనుషులు, పులుల మధ్య సంఘర్షణ ప్రాంతాలను గుర్తించి నిత్యం నిఘా ఉంచుతుంది. దాంతోపాటు, ఆ ప్రాంతాన్ని అనునిత్యం అంచనా వేస్తూ మ్యాపింగ్ చేసి పెట్టనుంది. దాంతోపాటు, అడవి ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ట్రాకింగ్ చేయనుంది. యాంటీ-పోచింగ్, రెస్క్యూ బృందాల తక్షణ పాట్రోలింగ్ చేసేందుకు ఉపయోగపడుతుంది. ఇవన్నీ సమగ్రంగా ఒకే చోట నిర్వహించే వ్యవస్థ ఈ టెగల్ సెల్ కింద చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కేంద్రీకృత వ్యవస్థ భారతదేశంలో చాలా అరుదుగా ఉంది.

**పులుల కారిడార్లలో టైగర్ సెల్ ఎలా ఉపయోగం?**

రాష్ట్రంలోని కవాల్, ఏటూరునాగారం, కిన్నెరసాని, నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల్లోని పులుల కదలికలు సెల్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు. వీటితో పాటు మహారాష్ట్ర%–%ఛత్తీస్‌గఢ్%–%ఉత్తర తెలంగాణ అడవులను ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాంతాలతో కలిపే ఈ మార్గం దేశవ్యాప్తంగా ముఖ్యంగా టైగర్ కారిడార్‌గా గుర్తించి ఆ ప్రాంతాల్లో నిఘా ఉంచనున్నారు. అయితే, పొరుగు రాష్ట్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోయినా, తెలంగాణ మాత్రం నిరంతర మానిటరింగ్ చైన్‌ను ఏర్పరచి ముందడుగు వేయడం సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నది. పులుల సంచారం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్విక్ రియాక్షన్ టీమ్స్ పై ఈ సెల్‌కు ప్రత్యక్ష నియంత్రణ ఉండనుంది. ఇతర రాష్ట్రాల్లో సాంప్రదాయ పద్ధతిలో జిల్లాల అనుమతులతో ఆలస్యం జరుగుతుంది. తెలంగాణలో మాత్రం టైగర్ కమాండ్ సెంటర్ నుంచే నేరుగా టీంలను పంపే విధానాన్ని ఈ విధానంలో అవలంభించనున్నారు. పులులు గ్రామాల వద్ద కనిపించినా, వేట ముఠాల కదలికలు ఉన్నా, పశువులపై దాడులు జరిగినా, గాయపడిన పులులకు చికిత్స అవసరమైనా - స్పందన మరింత వేగంగా అందేలా వ్యవస్థ రూపొందించి ముందుకు వెళుతున్నారు.

**శాస్త్రీయ పద్ధతిలో పులుల సంరక్షణ**

టైగర్లపై రేడియో కాలర్ అమర్చే కార్యక్రమాన్ని కూడా తెలంగాణ ప్రారంభించేందుకు సిద్ధమైందని అటవీ అధికారులు చెబుతున్నారు. కర్ణాటక, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు ఈ విధానాన్ని ఎక్కువగా వాడుతుండగా, %చీజూా% అనుమతి లభించిన వెంటనే తెలంగాణ కూడా ఈ జాబితాలో చేరనుంది. ఈ డేటా మొత్తం టైగర్ సెల్ నుంచే సేకరించి విశ్లేషించబడుతుంది. దాంతోపాటు, జాతీయ టైగర్ లెక్కల్లో తెలంగాణకు అదనపు ప్రయోజనం లభించనుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (%ూుఎజు%) లో తెలంగాణకు నూతన సెల్ పెద్దగా సహకరించనుంది. కేవలం రిజర్వుల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పులుల కదలిక పెరుగుతున్న వేళ, ఈ సెల్ కీలకంగా మారనుంది. భారతదేశంలో పులుల సంరక్షణకు గట్టి సమన్వయం, సాంకేతిక నిఘా, వేగవంతమైన ఫీల్డ్ స్పందన అవసరమైన ఈ సమయంలో, తెలంగాణ టైగర్ కమాండ్ అండ్ కంట్రోల్ సెల్ జాతీయ స్థాయిలో ప్రాముఖ్యతగల ముందడుగుగా నిలవనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



**అడవులు, అడవుల్లో వన్యప్రాణులను సంరక్షించడమే మా జెండా... ఎజెండా**

అడవులు, అడవుల్లో వన్య ప్రాణులను సంరక్షించడమే మా ప్రజా ప్రభుత్వం జెండా... ఎజెండా అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు. వన్య ప్రాణులు ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం మనం నిత్యం గుర్తుంచుకోవాలన్నారు. పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో మనుషులు, వన్య ప్రాణుల మధ్య తరుచూ జరిగే సంఘరణ్షలు దాడులు నేపథ్యంలో మన తెలంగాణలో ఇప్పటికే పలువురు మనుషులు మరణించారన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని క్రూర జంతువులు కూడా ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ నేపథ్యంలో%ా% మనుషుల భద్రత, వన్య ప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు 2019లోనే పలు కీలక సూచనలు చేసిందన్నారు.

## డిజిపి కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది భారత రాజ్యాంగం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, మల్టీ జోన్ - అడిషనల్ డీజీపీ డి.ఎస్. చౌహన్ తదితరులు పాల్గొన్నారు. కార్యాలయ సిబ్బంది అందరిచేత అడిషనల్ డీజీపీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రవేశికను గౌరవంగా పఠింపజేశారు, అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. "భారత ప్రజలు భారతదేశాన్ని సార్వభౌమ, సామ్య వాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రంగా నిర్మించుటకు... ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, భావ వ్యక్తీకరణ, విశ్వాసం, ఆరాధనలో స్వేచ్ఛ, సమాజంలోని వారందరికీ సమానత్వం, సౌభ్రాతృత్వం, దేశ సమైక్యతను మరియు సమగ్రతను కాపాడడం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని... తేదీ 26 నవంబర్ 1949న, ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకొనుచున్నాము" అని ప్రతిజ్ఞ చేశారు.



రవీంద్రనాథ్ ఠాగూర్:
"మనసు తెరిచి ఉన్నప్పుడే ప్రపంచం నిజమైన అందాన్ని చూపిస్తుంది."



స్వామి వివేకానంద:
"నీ శక్తిని నువ్వు నమ్ముకుంటే, ప్రపంచం నిన్ను నమ్మక తప్పదు."



బాబా ఆమ్టే:
"సేవకు చేతులు ఉన్నవారే కాదు, మనసున్నవారే తగిన వారు."

## మెదక్ పార్లమెంట్ ముఖచిత్రం

# అభివృద్ధి అంతంతే...!!!

మెదక్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా సాగుతున్నాయి. రఘునందన్ రావు ఎంపీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రతి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్య సేవలు, వ్యవసాయ అభివృద్ధి వంటి రంగాల్లో అనేక ప్రాజెక్టులను ముందుకు తెచ్చి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి మండలంలో ఆయన ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేశారు.రఘునందన్ రావు దృష్టి.....ప్రతి గ్రామానికి రహదారి



సౌకర్యం,తాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారం,రైతుల కోసం సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాల కల్పన,మహిళల స్వయంసహాయ సంఘాలకు ప్రోత్సాహం,ప్రజల అభిప్రాయం ప్రకారం, రఘునందన్ రావు నాయకత్వం వలన మెదక్ పార్లమెంట్ అభివృద్ధి దిశగా పయనిస్తోంది. ఆయన ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు."ప్రజల ఆశీర్వాదంతోనే ఈ అభివృద్ధి కొనసాగుతుంది" అని రఘునందన్ రావు తెలిపారు.మెదక్ ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఆయన చేస్తున్న కృషి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది.

- మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో

### గజ్వేల్ (బిఆర్ఎస్) కల్వకుంట్ల చంద్రశేఖర రావు



కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంపై ప్రస్తుత పట్టుకొనసాగుతోంది. రాజకీయంగా ఇంకా బలమైన స్థితి.2023 ఎన్నికల్లో గజ్వేల్‌లో కేసీఆర్ మళ్లీ విజయం సాధించడం, ఆయనకు ఆ ప్రాంతంలో ఇంకా బలమైన స్థితి ఉందని సూచిస్తుంది.ఆయనకు గజ్వేల్ ప్రజలతో 10 ఏళ్లకుపైగా ప్రత్యక్ష సంబంధం ఉంది. ముఖ్యమంత్రి కాలంలో అక్కడే పెద్ద మొత్తంలో అభివృద్ధి పనులు చేశారు.ఆ పనుల ఫలితంగా ఇప్పటికీ గ్రామాల్లో ఆయనకు వ్యక్తిగత అభిమానం, గౌరవం కొనసాగుతుంది. గజ్వేల్‌ను కేసీఆర్ ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దారు."మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఇండస్ట్రియల్ పార్క్, మెడికల్ కాలేజీ లాంటి ప్రాజెక్టులు అందరి గుర్తుల్లో ఉన్నాయి.ప్రజలు ఆయన చేసిన పనులను గుర్తించి ఇప్పటికీ గౌరవంగా చూస్తున్నారు.చివరి రెండేళ్లలో అభివృద్ధి మందగించింది."స్థానిక నాయకుల చురుకుదనం తగ్గిందని, కేసీఆర్ ఎక్కువగా రాష్ట్ర స్థాయి రాజకీయాలపైనే దృష్టి పెట్టారని కొందరు అంటున్నారు.ఇప్పుడాయన విపక్షంలో ఉన్నందున పాత ప్రాజెక్టులు నెమ్మదించాయి" అని ప్రజలలో ఒక భావన ఉంది.గజ్వేల్‌లో బిఆర్ఎస్ పార్టీకి ఇంకా బలమైన మద్దతు ఉంది, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో.అయితే పట్టణాలు, యువతలో కొంత వంతు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు.కేసీఆర్ వ్యక్తిగతంగా నియోజకవర్గం పర్యటనలు తగ్గినా, స్థానిక కేడర్ ఆయన పట్ల భక్తి భావం కొనసాగిస్తోంది.









### మెదక్ (కాంగ్రెస్) రోహిత్ రావు



మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రోహిత్ రావు గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాప్రతినిధిగా పనిచేస్తున్నారు. ఆయన పనితీరుపై ప్రజల్లో మిశ్రమ స్పందన కనిపిస్తోంది.అభివృద్ధి కార్యక్రమాలు: రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధిలో రోహిత్ రావు చురుకుగా వ్యవహరించారు.స్వచ్ఛమైన నాయకత్వం: యువ నాయకుడిగా ఆయన తీరుతెన్నులు ప్రశాంతంగా, ప్రజలతో సన్నిహితంగా ఉండేలా కనిపిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.విద్యా, ఆరోగ్య రంగాలపై దృష్టి: ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి, హెల్త్ సెంటర్ల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు.ప్రజల విమర్శలుఉద్యోగావకాశాల లోపం: యువతకు ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండటంపై కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది.గ్రామీణ ప్రాంతాల నిర్లక్ష్యం: కొన్ని దూర ప్రాంత గ్రామా ల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేరకపోవడం ప్రజల ఆందోళనకు కారణమవుతోంది.రాజకీయ చురుకుదనం తక్కువ: హరీష్ రావు వంటి సీనియర్ నేతలతో పోల్చితే, రోహిత్ రావు రాజకీయంగా అంతగా కనిపిం చరని కొంతమంది అంటున్నారు.రోహిత్ రావు సమర్థవంతమైన, నిశ్శబ్దంగా పనిచేసే నాయకుడిగా గుర్తింపు పొందారు. అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నప్పటికీ, ప్రజలతో నేరుగా మమేకమయ్యే స్థాయిని ఇంకా పెంచుకోవాలని సూచనలు ఉన్నాయి.

### దుబ్బాక (బీఆర్ఎస్) కొత్త ప్రభాకర్ రెడ్డి



ఇది 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన మార్పు..2020లో ఉపఎన్నికలో గెలిచిన బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ని ఓడించి, కొత్త ప్రభాకర్ రెడ్డి తిరిగి విజయం సాధించారు.పనితీరు– ప్రజల స్పందన గ్రామీణ రహదారుల విస్తరణ, పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేశారు.దుబ్బాక పట్టణానికి కొత్త నీటి ప్రాజెక్ట్, కాలువ పనులు ప్రగతిలో ఉన్నాయి.ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, పాఠశాలల మరమ్మతు కార్యక్రమా లు ప్రారంభించారు.యువత కోసం ఉద్యోగ మేళాలు, క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు "మళ్లీ పాత అభివృద్ధి దశ మొదలైంది" అని సంతృప్తిగా చెబుతున్నారు.కొంతమంది మాత్రం స్థానిక స్థాయిలో అభ్యర్థుల మధ్య కూటమి రాజకీయాలు, ఆలస్యంగా పనులు జరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి ఆయన శాంతమైన, వ్యవస్థాత్మక నాయకుడిగా పేరు తెచ్చుకు న్నారు.సిద్దిపేట్ రాజకీయ వర్గాల్లో ఆయనకు హరీష్ రావు మద్దతు ఉన్నట్లు భావిస్తున్నారు.బీఆర్ఎస్ తిరిగి బలపడటానికి దుబ్బాక కీలక కేంద్రంగా మారింది.రాబోయే ఎన్నికల దిశగా ఆయన స్థిరమైన పట్టు, ప్రజా మద్దతు పెంచుకుంటూ సాగుతున్నారు.

### నర్సాపూర్ (బిఆర్ఎస్) సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన సునీత లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ తరపున ప్రజల నమ్మకం గెలుచుకుని ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.ఆమెకు రాజకీయ అనుభవం, సామాజిక సేవా దృక్పథం రెండూ ఉన్న కారణంగా నియోజకవర్గ ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది. మహిళా నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తూ, గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించారు.సునీత లక్ష్మారెడ్డి ప్రాధాన్యతా రంగాలు:రహదారులు మరియు మౌలిక సదుపాయాలు – పలు గ్రామాల్లో కొత్త సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణం, పంచా యతీ భవనాలు ఏర్పాటుచేశారు.విద్యా రంగం –ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు.ఆరోగ్య రంగం – ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల విస్తరణ, మహిళా ఆరోగ్యంపై అవ గాహన కార్యక్రమాలు.మహిళా సంఘాల బలోపేతం – డ్వాక్రా గ్రూపులకు సబ్సిడీ రుణాలు, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం.వ్యవసాయ రంగం, రైతు బంధు, రైతు బీమా పథకాల అమలు పట్ల ప్రత్యేక పర్యవేక్షణ.ప్రజల అభిప్రాయం ప్రకారం:సానుకూలత ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలు.గ్రామీణ అభివృద్ధికి చిత్తశుద్ధి.మహిళల సమస్యల పరిష్కారంలో చురుకైన వైఖరి.విమర్శాత్మకంగా: కొన్ని గ్రామాల్లో అభివృద్ధి నెమ్మదిగా ఉందనే విమర్శలు ఉన్నాయి. ఉద్యోగావకా శాలు, యువతకు ప్రోత్సాహం కొంత తక్కువగా ఉందని అభిప్రాయం.భవిష్యత్ దృష్టి సునీత లక్ష్మారెడ్డి రాబోయే ఎన్నికల్లో కూడా అభివృద్ధి మరియు మహిళా సాధికారతనే ప్రధాన అజెండాగా పెట్టుకున్నారు. నర్సాపూర్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పలు కొత్త ప్రాజెక్టులు ప్రణాళికలో ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ రోడ్లు, నీటి పారుదల, విద్యారంగం బలోపేతం. కోసం కృషి.

### పటాన్‌చెరు (బిఆర్ఎస్) గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్‌చెరు నియోజకవర్గం గత కొన్నేళ్లుగా పరిశ్రమల కేంద్రంగా, శాసన పరంగా కూడా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నియోజక వర్గాన్ని ప్రాతినిధ్యం వహిస్తు న్న గూడెం మహిపాల్ రెడ్డి (బిఆర్ఎస్) గత మూడు సార్లు విజయం సాధిం చి స్థానిక రాజకీయాల్లో బలమైన నాయకుడిగా నిలిచారు.అభివృద్ధి పనులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్‌చెరులో పలు ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి :పటాన్‌చెరు–బోల్లారం ప్రాంతాల్లో రహదారి విస్తరణ, రోడ్ల రీకార్పెటింగ్ పనులు.పారిశ్రామిక కాలుష్య నియం త్రణ చర్యలు, పటాన్‌చెరు, ముత్తంగి, ఐఐసీ ప్రాంతాల్లో నీటి సరఫరా మెరు గుపరిచేందుకు మిషన్ భగీరథ పథకంలో భాగంగా పైప్‌లైన్‌లు.పలు గ్రామా ల్లో పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాల్స్, స్కూళ్లు, అంగన్‌వాడీలకు నిధుల కేటాయింపు.విద్యుత్, రహదారి, మౌలిక వసతుల పనుల్లో ఎంఎల్‌ఏ నిధుల వినియోగం.ప్రజల స్పందనప్రజలలో మిశ్రమ అభిప్రాయాలు కనిపిస్తున్నాయి:కొంతమంది ప్రజలు ఆయనను "స్థానికంగా అందుబాటులో ఉండే నాయ కుడు", "అభివృద్ధి పనులు వేగంగా చేయించే వ్యక్తి"గా ప్రశంసిస్తున్నారు.అయితే కొంతమంది విమర్శకులు పారిశ్రామిక కాలుష్య నియంత్రణలో ఆయన చొరవ తక్కువగా ఉందని, స్థానిక సమస్యలకు తక్షణ పరిష్కారం దొరకడం లేదని అంటున్నారు. పటాన్‌చెరులో ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం, గృహనిర్మాణ అనుమతుల లావాదేవీలు వంటి అంశాలపై ప్రజా విమర్శలు కొనసాగుతున్నాయి.రాజకీయ విమర్శలురాజకీయ వర్గాల్లో కూడా గూడెం మహిపాల్ రెడ్డిపై విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి:ప్రతిపక్ష పార్టీలు ఆయనపై "కాంట్రాక్టర్లకు మద్దతు, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం" అంటూ విమర్శలు చేస్తున్నారు. మహిపాల్ రెడ్డి నాయకత్వం పటాన్‌చెరులో అభివృద్ధికి దోహదపడినప్పటికీ, పారిశ్రామిక కాలుష్యం, పౌరసౌకర్యాల లోపం వంటి సమస్యలు ఇంకా ప్రజల ఆవేదనగా ఉన్నాయి. రాజకీయంగా ఆయనకు శక్తివంతమైన పట్టు ఉన్నప్పటికీ, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల మరింత దృష్టి పెట్టాలని నియోజవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

### సిద్దిపేట (బీఆర్ఎస్) హరీష్ రావు



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ నేత, మాజీ మంత్రివర్యులు టి. హరీష్ రావు సిద్దిపేట నియోజకవర్గానికి వరుసగా ఎన్నో సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై ప్రజల మన్ననలు పొందారు. అభివృద్ధి, సేవా కార్యక్రమాలు, సిద్దిపేటను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నారు. అయితే తాజా రాజకీయ పరిస్థితుల్లో ఆయన పనితీరుపై ప్రజల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవు తోంది.నీటి వనరులు & మిషన్ భగీరథ: సిద్దిపేటలో ప్రతి ఇంటికి తాగునీరు అందిం చడంలో హరీష్ రావు పాత్ర కీలకం. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా నిలిచింది.రోడ్లు, వైద్య, విద్యా అభివృద్ధి: కొత్త రోడ్లు, ఆస్పత్రులు, ప్రభుత్వ కళాశాలలు, విద్యా సదుపాయాల విస్తరణతో పట్టణ రూపురేఖలు మారాయి. వైద్య శిబిరాలు, వృద్ధులకు సహాయం, మహిళా సంఘాలకు మద్దతు వంటి కార్యక్రమాల ద్వారా ఆయన ప్రజల్లో విశ్వాసం నెలకొల్పారు.ప్రజల అసంతృప్తి వ్యక్తమవుతున్న అంశాలుఉద్యోగావకాశాల కొరత: యువతలో నిరుద్యోగ సమస్య ఇంకా కొనసాగుతుందన్న అభిప్రాయం ఉంది.గ్రామీణ అభివృద్ధిలో మందగమనం: పట్టణానికి మించిన ప్రాధాన్యం సిద్దిపేట పరిసర గ్రామాలకు దక్కలేదన్న విమర్శ.రాజకీయ ఒత్తిడి , బీఆర్ఎస్ పతనం: బీఆర్ఎస్ పార్టీ బలహీనత కారణంగా హరీష్ రావు ఎదుర్కొంటున్న రాజకీయ సవాళ్లు పెరిగాయి.సర్వేలు ప్రకారం సిద్దిపేటలో ఇప్పటికీ హరీష్ రావు కి వ్యక్తిగతంగా మంచి ప్రజాదరణ ఉన్నప్పటికీ, పార్టీ స్థాయి అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది. కొంతమంది ప్రజలు "హరీష్ రావు తిరిగి మంత్రిగా రావాలని ఆశిస్తున్నాం" అంటుండగా, ఇంకొంతమంది "ఇప్పటి పరిస్థితుల్లో కొత్త నాయకత్వం అవసరం" అని అభిప్రాయపడుతున్నారు. సిద్దిపేటలో హరీష్ రావు ఇప్పటికీ అభివృద్ధి నాయకుడిగా ప్రజల్లో గౌరవం పొందుతున్నారు.కానీ ప్రస్తుత రాజకీయ సమీకరణల్లో ఆయనకు తదుపరి ఎన్నికల్లో సవాళ్లు తప్పవు.ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కొనసాగిస్తే, అభివృద్ధి పనులను మరింత బలోపేతం చేస్తే తిరిగి తన ప్రభావాన్ని నిలబెట్టుకునే అవకాశం ఉంది.

### సంగారెడ్డి (బిఆర్ఎస్) చింత ప్రభాకర్



ఎమ్మెల్యే చింత ప్రభాకర్ 2014 నుండి తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సమితి (భారత రాష్ట్ర సమితి %-% బిఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా పనిచేశారు. ప్రజల్లో స్పందన:సంగారెడ్డి ప్రాంతంలో చింత ప్రభాకర్ గురించి ప్రజల అభిప్రాయం మిశ్రమంగా ఉంది.కొంతమంది ఆయనను సాదాసీదా నాయకుడు, అందుబాటులో ఉండే వ్యక్తిగా ప్రశంసిస్తుంటే, మరికొందరు అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం తక్కువగా ఉందని విమర్శిస్తున్నారు.ప్రజలు చెప్పే పాజిటివ్ అంశాలు:స్థానిక సమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తారని ప్రజలు చెబుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్ వంటి చిన్న అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొంటున్నారు.సంక్షేమ పథకాల అమలులో చురుకైన పాత్ర వహించారని అభిప్రాయాలు ఉన్నాయి. విమర్శలు మరియు ప్రజా అసంతృప్తి.పెద్ద పరిశ్రమలు, ఐటీ రంగం వంటి ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులు సంగారెడ్డిలో జరగలేదని విమర్శలు ఉన్నాయి.నిరుద్యోగ సమస్య, యువతకు అవకాశాల లోపం వంటి అంశాల్లో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కొన్ని స్థానిక నాయకులతో విభేదాలు ఉండటం వల్ల రాజకీయంగా బలహీనత ఏర్పడిందని చెబుతున్నారు.అభివృద్ధి కార్యక్రమాలు:సంగారెడ్డి పట్టణంలో రోడ్లు, మురుగు వ్యవస్థ, తాగునీటి ప్రాజెక్టులు అమలు చేశారు.హౌసింగ్ స్కీమ్ కింద పేద కుటుంబాలకు గృహాల పంపిణీ జరిగింది.ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధికి కొంత నిధులు కేటాయించారని నివేదికలు సూచిస్తున్నాయి.



## దేవాలయ ఉద్యోగులకు మంత్రి కొండా సురేఖ బాసట

- 36 మంది లబ్ధిదారులకు రూ. 96.21 లక్షలు అందజేత
- అర్చకులు, ఉద్యోగులే దేవాదాయ శాఖకు వెన్నెముక
- మీ సేవలు గుర్తిస్తాం... అందరికీ అండగా ప్రజా ప్రభుత్వం...
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని చిన్న దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పదవీ విరమణ లేదా మరణాంతరం పొందే గ్రాట్యూటీ రూ. 4 లక్షల నుంచి రూ. 8 లక్షలకు పెంచడంలో మంత్రి సురేఖ కీలక పాత్ర పోషించారు. ఈ విధంగా పెంచిన తర్వాత పదవీ విరమణ పొందిన, మరణించిన అర్చకులు, ఉద్యోగుల కుటుంబీకులకు మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్ లో 36 మందికి రూ. 96.21 లక్షల చెక్కులును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హరీష్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. కాగా, సర్వీసులో ఉండగా మరణించిన వారికి దహన సంస్కారాల నిమిత్తం రూ. 20 వేల నుంచి రూ. 30 వేలకు పెంచినందుకు అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులు మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 36 మంది లబ్ధిదారులు, వారి కుటుంబీకులకు మంత్రి సంబంధిత చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో ఆదాయం గతం కంటే చాలా పెరిగిందంటే... అందుకు, దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, దేవాదాయ సిబ్బంది కృషి అని కొనియాడారు. గత ప్రభుత్వంలో ఒక దేవాలయం మినహా మిగతావి అన్నీ నిర్లక్ష్యానికి గురి చేశారని మంత్రి సురేఖ వాపోయారు. అయితే, తాము మాత్రం రాష్ట్రంలోని ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందుచేతనే, దేవాదాయ శాఖ నుంచి ఆదాయం గతం కంటే పెద్ద ఎత్తున పెరిగిందని గుర్తు చేశారు. 2023 సంవత్సరం చివరి అంకంలో రాష్ట్రంలోని ఉన్న 699 దేవాలయ సంస్థలను నుంచి రూ. 373.55 కోట్లు వస్తే... తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన కార్యక్రమాల ద్వారా రూ. 2024లో 544.61 కోట్లు వచ్చినట్టు దేవాదాయ శాఖ గణాంకాలే చెబుతన్నట్టు మంత్రి సురేఖ వివరించారు. గతంలో దేవాదాయ శాఖ అప్రాధాన్యం ఉండేదని... తాము వచ్చాక క్రియాశీలకంగా అయ్యాయని వారే చెబుతున్నారని... ఈ విషయం తనతో చాలా మంది ఇదివరకు అన్నారని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. ఆ శాఖలు గత ప్రభుత్వ పాలనా కాలంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని వ్యాఖ్యానించారు. తనకు దేవుడికి సేవ చేయడం చాలా ఇష్టమని, ప్రకృతిని కూడా దేవుడిగానే ఆరాధిస్తానని అన్నారు. అందుకే తనకు ఈ రెండు శాఖలు సోనియమ్మ, రాహుల్ గాంధీ, ఖర్గే, రేవంతన్న ఇచ్చారని తాను భావిస్తున్నట్టు వివరించారు. ఈ రెండు శాఖల్లో అభివృద్ధి పనులు చేసేందుకు తాను కృషి చేస్తున్నట్టు చెప్పారు. రానున్న రోజుల్లో కూడా దేవుడికి మరింత సేవ చేస్తూనే ఉంటానని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒకటే గుడికి నిధులు ఇచ్చారని, ఈ విషయం అందరికీ తెలిసిందేని అన్నారు. కానీ, తమ హయాంలో అన్ని గుడులకు నిధులు ఇస్తున్నట్టు చెప్పారు. తమకు రాగద్వేగాలు అనేవి లేవని, ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసుకునేందుకు తమ ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. తమ ప్రజా ప్రభుత్వ సంకల్పం ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేయడమేనని చెప్పారు. దేవాదాయ శాఖ ఉద్యోగులు ఆలయాల ప్రగతికి మరింత కృషి చేయాలని... బాగా పని చేసిన వారి సేవలను తాము తప్పక గుర్తిస్తామని మంత్రి సురేఖ వారికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహానికి వారంతా హర్షం వ్యక్తం చేశారు.

## పంచాయతీ రిజర్వేషన్లపై హైకోర్టును ఆశ్రయించిన గ్రామస్థులు

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ నేపథ్యంలో పంచాయతీ రిజర్వేషన్లపై పలువురు గ్రామస్తులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదంటూ ఒకరు పిటిషన్ వేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై మరో పిటిషన్ దాఖలైంది. వార్డులన్నింటిని ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారంటూ ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల కంటే బీసీల జనాభా అధికంగా ఉందంటూ ఇంకో పిటిషనర్ ఆరోపించారు.

సంగారెడ్డి జిల్లాలో పలు గ్రామాల్లో సరైన రిజర్వేషన్ల పాటించడం లేదంటూ ఆంధోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచు ఆగమయ్య పిటిషన్ దాఖలు చేశారు. రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీఓ 46 తీసుకొచ్చిందని పిటిషనర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలు ఉన్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కానీ బీసీలకు 117 సర్పంచు స్థానాలనే రిజర్వు చేశారని చెప్పారు.

సంగారెడ్డి జిల్లాలో బీసీ రిజర్వేషన్లు 19 శాతమే ఉందని పిటిషనర్ న్యాయవాది వెల్లడించారు. సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేసి మళ్లీ రిజర్వు చేసేలా ఆదేశించాలని కోర్టును పిటిషనర్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 17శాతం రిజర్వేషన్లు వస్తున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 46కు ఈ రిజర్వేషన్లు విరుద్ధంగా ఉన్నాయని మరో పిటిషనర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవిదేవి బుధవారం విచారణ చేపట్టారు. తదపరి విచారణను రేపటికి అంటే.. గురువారానికి వాయిదా వేశారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
27 నవంబర్ 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## తస్మాత్ జాగ్రత్త!

ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాలైన ఫరీదాబాద్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు, శిక్షణ మరియు రహస్య నిర్మాణాలు ఉన్నాయనే వార్తలు భారతదేశ అంతర్గత భద్రతకు పెనుసవాలుగా మారాయి. దేశ రాజధానిలోని కొన్ని మసీదులు మరియు మదర్సాల లోపల భూగర్భ బంకర్లు లేదా రహస్య నిర్మాణాలు ఉన్నాయని, వీటిని ఉగ్రవాదులు ఆయుధాలు నిల్వ చేయడానికి లేదా సమావేశాలు నిర్వహించడానికి ఉపయోగిస్తున్నారనే అనుమానాలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ ఆందోళనలను బలపరుస్తూ, ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీ వంటి విద్యా సంస్థలు రాడికల్ భావజాల వ్యాప్తికి మరియు ఉగ్రవాద కుట్రలకు కేంద్రాలుగా మారుతున్నాయనే నివేదికలు వెల్లడయ్యాయి. ఎర్రకోట పేలుడు వంటి సంఘటనలలో నిందితులు మతపరమైన సంస్థల ఆవరణలలో తలదాచుకున్నారనే వార్తలు ఈ అనుమానాలను మరింత పెంచుతున్నాయి. గత సంవత్సరాలలో కూడా ఇటువంటి సంస్థల ఆవరణలను సంఘ విద్రోహ శక్తులు దుర్వినియోగం చేస్తున్నాయనే పూర్వపు నివేదికలు ఉండటం వలన, ఈ విషయంపై ప్రభుత్వం మరియు భద్రతా సంస్థలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. మత సంస్థల ముసుగులో జరిగే ఈ కార్యకలాపాలు భారతదేశ సమగ్రతకు, భద్రతకు ముప్పుగా మారకుండా నిరోధించడానికి నిరంతర నిఘా మరియు కఠిన చర్యలు తక్షణావసరం.

ఈ తీవ్రమైన ఆరోపణల నేపథ్యంలో, విశ్వ హిందూ పరిషత్ వంటి సంస్థలు ఢిల్లీలోని మతపరమైన భవనాలలో సమగ్ర భద్రతా ఆడిట్‌ను నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం తరపున అధికారికంగా బహిరంగ ప్రకటనలు లేదా నిర్దిష్ట దర్యాప్తు వివరాలు ఇప్పటివరకు అందుబాటులో లేవు. అయినప్పటికీ, నిఘా సంస్థలు మరియు చట్ట అమలు ఏజెన్సీలు అకస్మాత్తుగా మరియు అత్యంత గోప్యంగా తమ దర్యాప్తులను మరియు నిఘా కార్యకలాపాలను పెంచే అవకాశం ఉంది. ఈ చర్యల్లో భాగంగా, ఇంటెలిజెన్స్ బ్యూరో వంటి సంస్థలు అనుమానాస్పద సంస్థలపై సాంకేతిక మరియు మానవ నిఘాను బలోపేతం చేయవచ్చు, నిర్మాణ అనుమతి పటాలను పరిశీలించి అక్రమ భూగర్భ నిర్మాణాలు ఏమైనా ఉన్నాయా అని తనిఖీ చేయవచ్చు. దీనితో పాటు, ప్రభుత్వం మదర్సాలలో ఆధునిక విద్యను ప్రోత్సహించడం ద్వారా రాడికల్ భావజాల వ్యాప్తిని అరికట్టడానికి సంస్కరణలను ప్రవేశపెట్టే అవకాశం ఉంది, అలాగే అనుమానాస్పద సంస్థలకు అందుతున్న దేశీయ లేదా విదేశీ నిధులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి ఏజెన్సీలు ఆర్థిక దర్యాప్తులను ముమ్మరం చేయవచ్చు. ఈ విధంగా, దేశ భద్రతకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా ఉండటానికి ప్రభుత్వం అన్ని కోణాల్లో జాగ్రత్త వహిస్తూ, పారదర్శకంగా మరియు కఠినంగా వ్యవహరించడం భారతదేశానికి ఈ సమయంలో అత్యంత కీలకం.

ఒకవేళ నిఘా మరియు భద్రతా సంస్థలు తమ దర్యాప్తులో భాగంగా, ఢిల్లీ లేదా ఫరీదాబాద్‌లోని మసీదులు, మదర్సాలు లేదా ఇతర మత కేంద్రాలలో భూగర్భ బంకర్లు లేదా అనుమానాస్పద నిర్మాణాలు ఉన్నాయని లేదా అక్కడ ఉగ్రవాద శిక్షణ లేదా రాడికల్ కార్యకలాపాలు జరుగుతున్నాయని నిర్ధారిస్తే, తదుపరి పరిణామాలు అనేక కోణాల్లో తీవ్రంగా ఉండవచ్చు. మొట్టమొదటగా, నిందితులపై చట్టపరమైన చర్యలు వెంటనే ప్రారంభమవుతాయి. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడటం, ప్రేరేపించడం లేదా సహకరించడం వంటి అభియోగాలపై జాతీయ దర్యాప్తు సంస్థ లేదా స్థానిక యాంటీ-టెర్రర్ స్క్వాడ్స్ ఉపా చట్టం కింద కేసులు నమోదు చేయవచ్చు. అనుమానాస్పద నిర్మాణాలలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు లేదా అక్రమ వస్తువులు దొరికినట్లయితే, వాటిని భద్రతా సంస్థలు స్వాధీనం చేసుకుని, ఆ ప్రాంతాన్ని పూర్తిగా సీజ్ చేసి, సంబంధిత సంస్థ లేదా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటారు. అదే విధంగా, ఫరీదాబాద్‌లోని యూనివర్సిటీ వంటి విద్యాసంస్థలపై ఆరోపణలు రుజువైతే, దాని గుర్తింపును రద్దు చేయడంతో పాటు, ఆ సంస్థ యాజమాన్యం మరియు అందులో పాల్గొన్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుంది. ఈ చర్యల యొక్క తదుపరి పరిణామం రాజకీయ మరియు సామాజిక స్థాయిలో తీవ్రమైన ప్రభావం చూపుతుంది. మతపరమైన సంస్థల ముసుగులో దేశ భద్రతకు ముప్పు కలిగించే కార్యకలాపాలు జరుగుతున్నాయని తేలితే, దేశవ్యాప్తంగా మతపరమైన ఉద్రిక్తతలు పెరిగే ప్రమాదం ఉంది. మెజారిటీ వర్గం నుండి ఈ సంస్థలపై మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు పెరుగుతాయి, అదే సమయంలో ముస్లిం సమాజంలోని ఒక వర్గం తమపై అన్యాయంగా వేధింపులు జరుగుతున్నాయని లేదా అకారణంగా నిందలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేయవచ్చు. దీనిని రాజకీయ పార్టీలు తమ ప్రయోజనాల కోసం వాడుకోవచ్చు, తద్వారా దేశంలో మత సామరస్యం దెబ్బతినే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం కమ్యూనిటీ ఔట్రీచ్‌ను పెంచాలి, నిజాయితీపరులైన మత పెద్దలు మరియు మేధావుల సహకారంతో ఉగ్రవాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించాలి. అంతిమంగా, భద్రతా సంస్థలు తమ చర్యలు పూర్తిగా చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉన్నాయని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది, తద్వారా దేశ భద్రతను కాపాడటంతో పాటు, అపార్థాలకు తావు లేకుండా విశ్వాసాన్ని నిలబెట్టుకోవచ్చు.

ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు లేదా మతపరమైన సంస్థలపై భద్రతాపరమైన తనిఖీలు జరిగినప్పుడు, సమాజంలో అపార్థాలు, భయాలు మరియు ఉద్రిక్తతలు తలెత్తకుండా నిరోధించడానికి ప్రభుత్వం అత్యంత సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యూహాన్ని అనుసరించాలి. మొట్టమొదటగా, ప్రభుత్వం యొక్క కమ్యూనికేషన్ పారదర్శకంగా మరియు వాస్తవాలపై ఆధారపడి ఉండాలి. నిఘా సంస్థలు లేదా పోలీసులు ఏదైనా నిర్దిష్ట సంస్థపై చర్య తీసుకున్న వెంటనే, ఆ చర్యకు గల కచ్చితమైన కారణాలను, దొరికిన సాక్ష్యాలు మరియు ఎటువంటి నిర్దిష్ట చట్టాల కింద కేసులు నమోదు చేయబడ్డాయి అనే వివరాలను అధికారికంగా వెల్లడించాలి, తప్పుదారి పట్టని విధంగా ప్రజలకు వివరించాలి. ఈ సమాచారాన్ని తరచుగా అధికారిక పత్రికా సమావేశాలు, హోం మంత్రిత్వ శాఖ తరపున అధికారిక ప్రకటనలు మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రజలకు అందించాలి. ఈ పారదర్శకత, కేవలం ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ చర్యలు జరగడం లేదనే విశ్వాసాన్ని పెంచడానికి సహాయపడుతుంది.

రెండవది, ప్రభుత్వం మితంగా మరియు సమతుల్యంగా కమ్యూనికేట్ చేయాలి. ఉద్రిక్తతలు పెంచే దూకుడు భాషను లేదా ఊహాజనిత ప్రకటనలను పూర్తిగా నివారించాలి. బదులుగా, ప్రశాంతంగా, చట్టబద్ధతను నొక్కిచెబుతూ మాట్లాడాలి. ఉగ్రవాదం అనేది ఏ ఒక్క మతానికి లేదా వర్గానికి సంబంధించిన సమస్య కాదని, అది దేశ మొత్తం ఎదుర్కొంటున్న ముప్పు అని ప్రముఖంగా తెలియజేయాలి. ఈ కమ్యూనికేషన్ కోసం, మత పెద్దలు మరియు స్థానిక కమ్యూనిటీ నాయకులతో సంభాషణలు ముఖ్యం. గౌరవనీయమైన మత పెద్దలు, మేధావులు మరియు కమ్యూనిటీ లీడర్‌లను ప్రభుత్వ ప్రతినిధులతో కలిపి మీడియా ముందు మాట్లాడేలా చేయడం ద్వారా, ప్రభుత్వం అన్ని వర్గాల సహకారాన్ని కోరుతోందనే బలమైన సంకేతం ఇవ్వబడుతుంది. ఈ నాయకులు తమ కమ్యూనిటీలకు చట్టాన్ని గౌరవించాలని మరియు విచారణలో సహకరించాలని పిలుపునివ్వడం ద్వారా శాంతిని పెంపొందించవచ్చు.

ప్రభుత్వం నిరంతరం నిశ్శబ్దంగా పనిచేయాలి. అనవసరమైన ప్రచారం లేకుండానే, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సామాజిక అవగాహన కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలలు మరియు స్థానిక కేంద్రాలలో నిర్వహించాలి. యువతను రాడికల్ భావజాలం వైపు ఆకర్షించే అంశాల గురించి హెచ్చరించడానికి, కౌంటర్ రాడికలైజేషన్ కార్యక్రమాలను ప్రవేశపెట్టాలి. ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నవారు కేవలం కొంతమంది వ్యక్తులు మాత్రమేనని, మొత్తం సమాజం దానిని వ్యతిరేకిస్తుందని స్పష్టంగా తెలియజేయాలి. ఈ సమగ్రమైన కమ్యూనికేషన్ వ్యూహం ద్వారా, ప్రభుత్వం ఒకవైపు దేశ భద్రతను కాపాడుతూనే, మరోవైపు వివిధ వర్గాల ప్రజలలో భద్రతా సంస్థలపై మరియు ప్రభుత్వ విధానాలపై విశ్వాసాన్ని పెంపొందించగలుగుతుంది.

# భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు




- న్యాయ, ఆర్థిక, రాజనీతి శాస్త్రాలలో నిష్ణాతుడైన డాక్టర్ బాబా సాహెబ్ అధ్యక్షుడు
- సర్వ శ్రేష్టలైన నిజాయితీగల వారితో కాజ్యాంగ కమిటీ ఏర్పాటు
- అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన కమిటీ
- అన్నిదేశాల మంచి ని గ్రహించి...ఇచ్చిన నివేదిక సర్కారు ఆమోదం
- స్వాతంతర్యం వచ్చిన మూడేళ్లకి పూర్తి స్థాయి రాజ్యాంగం అమలు

- శిరందాసు నాగార్జున,
9440222914

భారత రాజ్యాంగానికి తో 75 ఏళ్లు నిండాయి. బ్రిటీష్ వారి పాలన నుంచి మనం స్వరాజ్యం సాధించింది 1947 ఆగస్టు 15న అయినప్పటికీ పూర్తి స్థాయి రాజ్యాంగం కోసం మరో మూడేళ్లు ఆగవలసి వచ్చింది. అప్పటి వరకు కింగ్ జార్జి–5 సారథ్యంలో ప్రభుత్వం కొనసాగింది. స్వతంత్ర దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడం కోసం దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు 284 మందితో 1946 డిసెంబరు 9న రాజ్యాంగ నిర్మాణ సభ లేక రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. అందులో 15 మంది మహిళలు కూడా ఉన్నారు. వీరంతా పరోక్ష ఎన్నిక ద్వారా రాష్ట్ర శాసనసభలు, భారత్ సంస్థానాల నుంచి ఎన్నికయ్యారు. రాజ్యాంగ నిర్మాణ సభ 1947 ఆగస్ట్ 29న ముసాయిదా కమిటీని ఎన్నుకుంది. భారత దేశ మొదటి న్యాయ శాఖ మంత్రి, న్యాయ, ఆర్థిక, రాజనీతి శాస్త్రాలలో నిష్ణాతుడైన డాక్టర్ బాబా సాహెబ్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ అధ్యక్షత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో ప్రముఖ న్యాయనిపుణులు తమిళనాడుకు చెందిన కృష్ణస్వామి అయ్యర్, గోపాల స్వామి అయ్యంగార్, గుజరాత్‌కు చెందిన కన్నయ్యలాల్ మాణిక్ లాల్ మున్షీ, అస్సామ్‌కు చెందిన సయ్యద్ మహ్మద్ సాదుల్లా, పశ్చిమ బెంగాల్‌కు చెందిన బీఎల్ మిట్టల్, దేవి ప్రసాద్ ఖైతాన్ మొత్తం ఆరుగురు సభ్యులుగా ఉన్నారు. అనారోగ్య కారణంగా మిట్టల్ రాజీనామా చేయడంతో ఆ స్థానంలో కర్ణాటకకు చెందిన న్యాయపతి మాధవరావు, ఖైతాన్ మరణించడంతో ఆ స్థానంలో తమిళనాడుకు చెందిన తిరువళ్లూర్ తట్టై కృష్ణమాచారి ఎంపికయ్యారు. ఈ కమిటీ మొత్తం 11 సార్లు సమావేశమై రాజ్యాంగ ముసాయిదాపై 165 రోజులు చర్చించింది. ముసాయిదాపై వచ్చిన 7,363 ప్రతిపాదనలు, సవరణలలో 2,473 అంశాలను చర్చించి, పరిష్కరించింది. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన కమిటీ, వాటిలో ఉత్తమమైన వాటిని స్వీకరించింది.

ప్రజాస్వామ్య యుగంలో రాజ్యాంగానికి విశిష్ట స్థానం ఉంది. రాజ్యాంగం దేశానికి గుండెకాయవంటిది. ప్రపంచంలో ఏ దేశంలో లేనన్ని జాతులు, తెగలు, కులాలు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు, అనేక మతాలు, భాషలు, విభిన్న సంస్కృతులు మన దేశంలో ఉన్నాయి. వీటికి తోడు ఇక్కడ లింగ వివక్ష, అంటరానితనం వంటి పాశవిక ఆచారాలు ఉన్నాయి. అందువల్ల భారత రాజ్యాంగం రచించడం ఎంతో సంక్లిష్టతతో కూడుకున్న అంశం. రాజ్యాంగం అంటే కేవలం ప్రభుత్వ వ్యవస్థ, దాని విధివిధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు కోట్లాది ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను ప్రతిబింబించేదిగా ఉండాలి. భావితరాలకు సమ న్యాయం అందించాలన్న ఉద్దేశంతో డాక్టర్ అంబేద్కర్ సారథ్యంలోని ముసాయిదా కమిటీ మొత్తం రెండు సంవత్సరాల 11 నెలల 17 రోజులపాటు అవిశ్రాంతంగా శ్రమించింది. ఆ కమిటీ కృషి ఫలితంగానే సర్వోత్కృష్టమైన, ప్రపంచంలోనే అతిపెద్ద భారత రాజ్యాంగం రూపు దిద్దుకుంది. కమిటీ అధ్యక్షుడు డాక్టర్ అంబేద్కర్ 315 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్‌తో కూడిన తొలి రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు 1949 నవంబరు 25న సమర్పించారు. ఆ రోజున డాక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, "షెడ్యూల్ కులాల ప్రయోజనాలు పరిరక్షించే ఏకైక లక్ష్యంతోనే నేను రాజ్యాంగ సభలో అడుగుపెట్టాను. అత్యంత బాధ్యతాయుతమైన పనులను నాకు అప్పగిస్తారని నేను ఊహించలేదు. నిజానికి ముసాయిదా కమిటీలో నాకంటే సమర్థుడైన మిత్రుడు అల్లాడి కుప్పుస్వామి అయ్యర్ ఉన్నారు. అయినా, నా మీద నమ్మకం, విశ్వాసంతో దేశానికి సేవ చేసేందుకు నన్ను ఎన్నుకున్న ఈ సభకు నేనెంతగానో కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. సభ ఎంపిక చేసుకున్న మరో విలువైన వ్యక్తి చీఫ్ డ్రాఫ్ట్స్ మన్ ఎన్.ఎన్.ముఖర్జీ. ఆయన సహకారంలేకుంటే, రాజ్యాంగ రచనకు మరి కొన్ని సంవత్సరాలు పట్టేది. రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలు చేయాల్సినవారు చెడ్డవారైతే, అది చెడు చేస్తుంది. అలాగే, ఒక రాజ్యాంగం ఎంత చెడ్డదైనా, దాన్ని అమలు చేసేవారు మంచివారైతే, అది మంచే చేస్తుంది." అని చెప్పారు. భారత రాజ్యాంగంపై సుదీర్ఘ మేధోమథనం జరిగిన తర్వాత, 75 సంవత్సరాల క్రితం 1949 నవంబర్ 26న రాజ్యాంగ నిర్మాణ సభ భారత రాజ్యాంగాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. సభ ఆమోదించిన రాజ్యాంగంపై 1950 జనవరి 24న 284 మంది సభ్యులు సంతకాలు చేశారు. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఆ రోజునే మూడు సింహాలను జాతీయ చిహ్నంగా ఆమోదించారు. అప్పటి వరకు అమలులో ఉన్న బ్రిటీషు కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయిపోయింది. అదే రోజున రాజ్యాంగ సభ కూడా రద్దయింది. అయితే, అదే సభ 1952లో మొదటి సాధారణ ఎన్నికలు జరిగి, కొత్త పార్లమెంటు ఏర్పడే వరకు తాత్కాలిక పార్లమెంట్ గా కొనసాగింది. రాజ్యాంగం ప్రకారం, భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైంది. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా భారత రాజ్యాంగం రూపుదిద్దుకుంది. రాజ్యాంగ పీఠికలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూడు అంశాలను అవిభాజ్యంగా పొందుపరిచారు. మన దేశంలోని వివిధ ప్రాంతాలు, భాషలు, వివిధ మతాలు, సంస్కృలు, వేల కులాలను దృష్టిలో పెట్టుకుని, అందరికి ఆమోదయోగ్యమైన రీతిలో భారత లౌకిక రాజ్యాంగాన్ని రూపొందించారు. మతాలతో సంబంధంలేకుండా దేశ పౌరులందరికీ ప్రాథమిక హక్కులు, ఓటు హక్కు కల్పించారు. జాతీయ భాషలుగా 22 భాషలను గుర్తించారు. జనాభా ప్రాతిపదికన ప్రతి రాష్ట్రానికి అధికారంలో భాగం ఉండే విధంగా పార్లమెంటరీ వ్యవస్థ(రాజ్యసభ, లోక్ సభ)ని రూపొందించారు. రాజ్యాంగం ప్రవేశికలోనే పౌరులకు సంబంధించిన ప్రాథమిక హక్కులు, సమ న్యాయం, సమానత్వం, సౌభ్రాత్రుత్వం వంటివాటితోపాటు సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు. అదే దీని ప్రత్యేకత. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలతో కూడినదని అంతర్జాతీయ స్థాయి న్యాయనిపుణులు పలువురు పేర్కొన్నారు. రాజ్యాంగం దేశ ప్రజలకు అనేక హక్కులతోపాటు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే స్వేచ్ఛను కూడా ప్రసాదించింది.

# ఆర్థిక వ్యవస్థకు అగ్నిపరీక్ష!



- డాలర్‌తో పోలిస్తే రికార్డు కనిష్ట స్థాయి కి పడిపోయిన రూపాయి విలువ
- బలహీనపడినప్పుడు ఆర్ బిఐ జోక్యం చేసుకుని స్థిరీకరించాలి
- బలహీనపడటం అనేది దేశీయ ఆర్థిక వ్యవస్థ మెడపై కత్తి
- అమెరికన్ ఉద్యోగ మార్కెట్ బలహీనం - ద్రవ్యోల్బణం తగ్గుతున్న సంకేతాలు కాస్త ఊరట
- విదేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ద్వారా లాభాల తోనే సానుకూల స్థితి

తేజస్వి
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

భారత రూపాయి, అమెరికన్ డాలర్ మరియు క్రిప్టోకరెన్సీల విలువ దీర్ఘకాలికంగా పడిపోవడం కొనసాగితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరియు భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొంటాయి. ఈ మూడు ఆస్తుల స్వభావం వేరు అయినప్పటికీ, వాటి ఏకకాల బలహీనత ప్రపంచ పెట్టుబడి దారులలో అనిశ్చితి మరియు నమ్మకం లేమిని పెంచుతుంది. ఈ పరిస్థితి అంతర్జాతీయ ఆర్థిక ప్రవాహాలను అస్థిరపరుస్తుంది.

భారత రూపాయి దీర్ఘకాలం పాటు బలహీనపడటం కొనసాగితే, దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రధానంగా ద్రవ్యోల్బణం తీవ్ర ప్రభావం చూపుతుంది. భారతదేశం ముడి చమురు, ఎలక్ట్రానిక్స్ మరియు యంత్రాలు వంటి వాటి కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతుంది కాబట్టి, రూపాయి బలహీనపడటం వల్ల ఈ దిగుమతుల ఖర్చు భారీగా పెరుగుతుంది. పెరిగిన వ్యయాన్ని కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయాల్సి వస్తుంది, దీనివల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది.

దీంతోపాటు, విదేశీ కరెన్సీలలో తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడం ప్రభుత్వానికి మరియు కంపెనీలకు భారంగా మారుతుంది, ఇది దేశం యొక్క విదేశీ అప్పు భారాన్ని పెంచుతుంది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడుల విలువ క్షీణించడం చూసి, భారతీయ మార్కెట్ల నుండి పెట్టుబడులను వెనక్కి తీసుకోవచ్చు. ఈ మూలధన ఉపసంహరణ దేశీయ మార్కెట్లలో అస్థిరతను మరింత పెంచుతుంది.

అమెరికన్ డాలర్ దీర్ఘకాలం పాటు బలహీనపడటం కొనసాగితే, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను బహుళ-ధ్రువ వ్యవస్థ వైపు నెట్టేస్తుంది. డాలర్ మీద నమ్మకం తగ్గి, అంతర్జాతీయ వాణిజ్యానికి ఇతర కరెన్సీల వినియోగం పెరుగుతుంది. డాలర్ ఆధిపత్యం తగ్గితే, అమెరికా ప్రభుత్వం కూడా తన భారీ అప్పులకు నిధులు సమకూర్చడానికి అధిక వడ్డీ ఖర్చులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ మార్పు ప్రపంచ వాణిజ్య ప్రవాహాలను అస్థిరపరుస్తుంది మరియు అనేక దేశాలలో దిగుమతి ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీస్తుంది.

బిట్‌కాయిన్ వంటి క్రిప్టోకరెన్సీలు దీర్ఘకాలం పాటు పడిపోతూ ఉంటే, ఇది ఈ ఆస్తుల యొక్క 'నమ్మకమైన విలువ నిల్వ' అనే వాదనను బలహీనపరుస్తుంది. క్రిప్టో మార్కెట్‌లో కొనసాగుతున్న పతనం చిన్న పెట్టుబడిదారులకు తీవ్ర నష్టాలను కలిగించి, మొత్తం క్రిప్టో వ్యవస్థపై వారికి నమ్మకం పోయేలా చేస్తుంది. క్రిప్టో మార్కెట్ల పతనం ఇతర సాంప్రదాయ ఆర్థిక మార్కెట్‌లకు సంక్రమించే ప్రమాదం కూడా ఉంది. నిరంతర పతనం నియంత్రణలు మరింత కఠినతరం కావడానికి దారితీయవచ్చు.

ఈ మూడు రంగాలలో పతనాన్ని నిలువరించి, పరిస్థితిని మెరుగుపరచడానికి కేంద్ర బ్యాంకులు మరియు ప్రభుత్వాలు తక్షణ మరియు దీర్ఘకాలిక చర్యలను చేపట్టాలి. భారత రిజర్వ్ బ్యాంక్ వంటి కేంద్ర బ్యాంకులు ద్రవ్యోల్బణాన్ని లక్ష్యంగా చేసుకోవాలి. అధిక ద్రవ్యోల్బణం రూపాయి బలహీనతకు ప్రధాన కారణం. సరైన సమయంలో వడ్డీ రేట్లను మార్చడం ద్వారా, నిధుల లభ్యతను తగ్గించి, ధరలను నియంత్రించాలి.

రూపాయిలో ఏర్పడిన అధిక అస్థిరతను అరికట్టడానికి ఆర్‌బిఐ తన విదేశీ మారక నిల్వలను ఉపయోగించి డాలర్లను విక్రయించడం ద్వారా మార్కెట్‌లో జోక్యం చేసుకోవాలి. అంతేకాక, ప్రభుత్వం ఎగుమతులను ప్రోత్సహించడం మరియు నిత్యావసరాలు కాని వస్తువుల దిగుమతులను తగ్గించడం ద్వారా వాణిజ్య లోటును అదుపులో ఉంచాలి. క్రిప్టో మార్కెట్ల విషయానికి వస్తే, ప్రభుత్వాలు స్పష్టమైన నియంత్రణ విధానాలను రూపొందించడం ద్వారా పెట్టుబడిదారులకు భద్రతను కల్పించాలి.

ఈ క్లిష్ట పరిస్థితి మెరుగుపడే అవకాశాలు ప్రధానంగా విధానపరమైన చర్యలు మరియు అంతర్జాతీయ ఆర్థిక వాతావరణంపై ఆధారపడి ఉంటాయి. భారత ఆర్థిక వ్యవస్థ యొక్క బలమైన వృద్ధి కథనం మరియు స్థిరమైన దేశీయ డిమాండ్ రూపాయికి మద్దతు ఇచ్చే ప్రధాన అంశాలు. ముడి చమురు ధరలు తగ్గితే మరియు విదేశీ పెట్టుబడులు తిరిగి దేశంలోకి రావడం ప్రారంభిస్తే రూపాయి కోలుకునే అవకాశం చాలా బలంగా ఉంటుంది.

డాలర్ ఇప్పటికీ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన రిజర్వ్ కరెన్సీగా ఉంది మరియు ప్రమాదం ఏర్పడినప్పుడు పెట్టుబడిదారులు ఇప్పటికీ దానిని సురక్షితమైన ఆస్తిగా ఆశ్రయిస్తారు. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై స్పష్టమైన విధానాన్ని ప్రకటించినట్లయితే, డాలర్ తిరిగి బలం పుంజుకుంటుంది. క్రిప్టోకరెన్సీలు అధిక అస్థిరత కారణంగా పతనం తర్వాత వేగంగా కోలుకునే అవకాశం ఎప్పుడూ ఉంటుంది. సంస్థాగత పెట్టుబడిదారుల ప్రవేశం పెరిగితే, క్రిప్టోలకు దీర్ఘకాలికంగా మద్దతు లభిస్తుంది.

నిస్సందేహంగా, భారత రూపాయి, అమెరికన్ డాలర్ మరియు క్రిప్టోకరెన్సీలు ఒకేసారి పతనం కావడం అనేది ప్రపంచ ఆర్థిక మార్కెట్‌లలో తీవ్ర అనిశ్చితి మరియు ఆందోళన నెలకొందనడానికి స్పష్టమైన సూచన. రూపాయి బలహీనత భారతదేశంలో ద్రవ్యోల్బణం పెరుగుదలకు మరియు దిగుమతి ఖర్చులు పెరగడానికి దారితీస్తుంది. మరోవైపు, డాలర్ పతనం అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థలో దాని ఆధిపత్యాన్ని క్రమంగా తగ్గిస్తుంది. క్రిప్టో మార్కెట్‌లో కొనసాగుతున్న పతనం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఈ క్లిష్ట పరిస్థితిని అధిగమించడానికి,

భారత రిజర్వ్ బ్యాంక్ కరెన్సీ మార్కెట్‌లో సకాలంలో జోక్యం చేసుకోవడం, ప్రభుత్వం ఎగుమతులను ప్రోత్సహించడం, మరియు ప్రపంచ దేశాలు స్పష్టమైన ద్రవ్య విధానాలను అనుసరించడం కీలకం. ఈ విధానపరమైన చర్యలు మరియు అంతర్జాతీయ మార్కెట్‌లో స్థిరత్వం తిరిగి వస్తే, రూపాయి మరియు ఇతర ఆస్తులు దీర్ఘకాలంలో కోలుకునే అవకాశాలు బలంగా ఉన్నాయి.

# శాంతి వచనాలకే సమితి పరిమితమా?

ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో సంస్కరణలు తీసుకురావడం ఇక ఎంతమాత్రం ఆప్షన్ కాదని, అది తప్పనిసరి అని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. కృత్రిమ మేధ నుంచి ఆధునిక సాంకేతిక ఆవిష్కరణల వరకుఇవి కొద్దిమంది దేశాలకే పరిమితమై ఉండకూడదని, ప్రపంచవ్యాప్తంగా ప్రతి మనిషికి అందుబాటులోకి రావాలని ఆయన అన్నారు. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో ఆదివారం జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే.. ఇదే మాట భారత పాలకులు దశాబ్దాలుగా చెబుతున్నప్పటికీ సమితి భద్రతా మండలిలో వర్ధమాన దేశాలకు స్థానం దక్కకపోగా, రానురానూ సమితి ప్రతిష్ట మసకబారిపోతోంది. ప్రపంచంలో ఎక్కడ అశాంతి నెలకొన్నా.. ముందుగా స్పందించేది ఐక్యరాజ్యసమితే. యుద్ధాలకు స్వస్తి పలుకుతూ.. ప్రపంచ దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు మొదటి ప్రపంచయుద్ధం తర్వాత 1920 జనవరి 10న 'లీగ్ ఆఫ్ నేషన్స్ (ఎల్ఎన్)' ఏర్పాటైంది. నాటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ కృషి ఫలితంగా జెనీవా కేంద్రంగా ఏర్పడిన ఈ సంస్థ కొన్నాళ్లపాటు బాగానే తన విధిని నిర్వహించగలిగింది. కానీ, హిట్లర్ పోలండ్‌ను ఆక్రమించుకోవడంతో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం కావటంతో నానాజాతి సమితి ఉనికి ప్రశ్నార్థకమైంది. ఈ రెండో ప్రపంచ యుద్ధం సృష్టించిన ఘోరకలిని చూశాక.. మరో ప్రపంచ యుద్ధం రాకుండా చేసేందుకు, నిరంతరం ప్రపంచంలో చెలరేగే ఉద్రిక్తతలను చర్చలు, సంప్రదింపులతో తొలిదశలోనే అడ్డుకట్ట వేసి, తిరిగి శాంతి నెలకొనేలా చేసేందుకు ఒక అంతర్జాతీయ సంఘం ఉండాలనే ఆలోచనకు ప్రపంచ దేశాలు వచ్చాయి. ఆ ఆలోచన 24 అక్టోబర్ 1945న ఐక్యరాజ్యసమితి ఏర్పాటుకు దారితీసింది.

'రెండు ప్రపంచయుద్ధాలు మానవాళిపై మోపిన అంతులేని వ్యధను చూసిన మేము, యుద్ధం కలిగించే వినాశనం నుంచి రాబోయే తరాలను కాపాడుకోవాలని, మౌలిక మానవహక్కుల పట్ల, స్త్రీ–పురుష, చిన్న–పెద్ద దేశాల సమానహక్కుల పట్ల దృఢనిశ్చయంతో ఉండాలని, సామాజిక అభివృద్ధిని, మానవ జీవన ప్రమాణాలను పెంపొందించాలని.. ఐక్యరాజ్యాల ప్రజలమైన మేము నిర్ణయం తీసుకున్నాం' అంటూ 24 అక్టోబర్ 1945న ఐక్యరాజ్యసమితి తన సమున్నత లక్ష్యాన్ని ప్రకటించింది. సుమారు 8 దశాబ్దాల ఐరాస చరిత్రను చూస్తే, ఎన్నో గొప్ప విజయాలు, అంతకు మించిన ఘోర వైఫల్యాలూ కనిపిస్తాయి. మరో ప్రపంచయుద్ధం రాకుండా నిరోధించటం ఐరాస సాధించిన అతిపెద్ద విజయం కాగా.. కళ్లముందే అనేక యుద్ధాలు, దురాక్రమణలు జరుగుతున్నా చేష్టలుడిగి చూస్తూ చర్చలకు, శాంతి వచనాలకే పరిమితం కావటం, ప్రపంచ దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక అంతరాలను, పలు పర్యావరణ అంశాలపై సాధికారిక నిర్ణయాలు తీసుకోలేకపోవటం సంస్థ ఖాతాలో పడిన అతిపెద్ద వైఫల్యాలుగా చెప్పుకోవాలి. ఐరాస ఏర్పడే నాటికి ప్రపంచంలో ఉన్న పరిస్థితికి, నేటికీ చాలా మార్పులొచ్చాయి. భారత్‌తో సహా అనేక దేశాలు సమితి ఏర్పడిన తర్వాత వలస పాలన నుంచి విముక్తి పొంది, ప్రజాస్వామ్య పంథాలోలోనో లేక తమదైన పాలనా పద్ధతుల్లోనో ముందుకు సాగిపోయాయి. అయితే, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచాధిపత్యం కోసం అమెరికా, సోవియట్ యూనియన్ దేశాలు మరో నాలుగున్నర దశాబ్దాల పాటు ప్రచ్ఛన్న యుద్ధాన్ని కొనసాగించాయి. ఈ నేపథ్యంలో వచ్చిన అలీనోద్యమం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు తగ్గి, ఐరాస పని సులభమైంది. తొంభైయ్యవ దశకం తొలినాళ్లలో సోవియట్ యూనియన్ కుప్పకూలి ఏకధ్రువ ప్రపంచం ఏర్పడటంతో ఐరాస క్రమంగా బలహీనపడుతూ వచ్చింది. 1990 దశకం చివరి నాటికి ప్రపంచీకరణ ఫలితాలు వేగవంతం కావటంతో ఆర్థిక కూటములే ప్రపంచాన్ని శాసించడం మొదలైంది. బహుళ జాతి సంస్థల హవాతో పలు దేశాల సార్వభౌమత్వమే ప్రశ్నార్థకమై, అక్కడి ప్రజాస్వామిక వ్యవస్థలు బలహీనపడుతూ వచ్చాయి. వాటితోపాటే ఐక్యరాజ్య సమితి కూడా తన నైతిక శక్తిని కోల్పోయిందా అనే అనుమానాలూ రావటం మొదలైంది.

ప్రస్తుత కాలంలో ప్రపంచంలో ఎక్కడైనా ఉద్రికత్తలు తలెత్తితే శాంతిని పాటించాలంటూ చేసే ప్రకటనకే నేడు ఐరాస పరిమితమవుతోందనే విమర్శ బలంగా ఉంది. గతంలో వచ్చిన వియత్నాం యుద్ధం, ఇరాక్ – ఇరాన్‌యుద్ధం, అఫ్ఘానిస్థాన్ అంతర్యుద్ధం మొదలు నేటి ఇజ్రాయెల్ – పాలస్తీనా, ఉక్రెయిన్ – రష్యాల మధ్య జరుగుతున్న యుద్ధాలను సమితి నివారించలేకపోయింది. దశాబ్దాల తరబడి పొరుగుదేశం నుంచి ఉగ్రవాద బెడదను ఎదుర్కొన్న భారత్‌కు సమితి అండగా నిలవటం గానీ, నిర్ణయాత్మకమైన తీరులో స్పందించటం గానీ జరగలేదు. ఉగ్రభూతం మన అమాయక పౌరుల ప్రాణాలు బలిగొంటుంటే శాంతి వచనాలు వల్లించటానికే పరిమితమైన సమితి.. పలుమార్లు దేశ అంతర్గత విషయాల్లో తలదూర్చి విమర్శలు ఎదుర్కొంది. అదే సమయంలో పలు అగ్రరాజ్యాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన గురించి నామమాత్రంగానైనా ఐక్యరాజ్య సమితి స్పందించటం తక్కువే. అగ్రరాజ్యాల నిధుల మీద ఆధారపడి మనుగడ సాగిస్తున్న సమితి.. ఆ దేశాల జోలికిపోవటానికి సాహసించకపోవటాన్ని బట్టి సమితి కొన్ని దేశాల ప్రభావాలకు లోనవుతోందని వర్ధమాన ప్రపంచం బలంగా నమ్ముతోంది.

ఈ ఏడాది మార్చిలో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనీ గుటెరెస్ పాలస్తీనాలోని గాజా ప్రాంతంలోని పరిస్థితిని కళ్ళారా చూసి గాజాకు తక్షణం మానవీయ సాయం అందించాలని, అక్కడి నిరాశ్రయులకు నిరంతరం ఆహారం, ఇతర సామగ్రి సరఫరా చేరేలా చూడాలని విజ్ఞప్తి చేయగా దాన్ని ఏ దేశమూ పట్టించుకోలేదు. దీంతో ఆ తర్వాత అంతర్జాతీయ న్యాయస్థానం ఈ విషయమై ఇజ్రాయెల్‌కి ఆదేశాలు జారీ చేయాల్సి వచ్చింది. సమితి ఎంతగా బలహీనపడిందనేందుకు ఇది ఒక ఉదాహరణ. ఈ నేపథ్యంలో సమితి తన వ్యూహాలను మార్చుకోవటమే గాక తన స్వతంత్రతను నిలబెట్టుకోవాల్సి ఉంది. ప్రస్తుతం పలు అగ్రరాజ్యాలు ప్రమాదకరమైన అణ్వాయుధాలు చేయటంలో బిజీగా ఉండగా, మరోవైపు ఉగ్రభూతం పలు దేశాలను పీడిస్తూనే ఉంది. వర్తమాన పరిస్థితులు చూస్తుంటే.. మరో ప్రపంచయుద్ధం వస్తుందనే భయాలూ ఏర్పడుతున్నాయి. ఈ కీలక తరుణంలో ఐక్యరాజ్య సమితి మరింత క్రియాశీలంగా, స్వతంత్రంగా ఉంటేనే ప్రపంచశాంతికి పూచీ ఉంటుంది. అదే సమయంలో కేవలం ఐదు దేశాలకే పరిమితమైన భద్రతామండలిని విస్తరించటం లేదా మొత్తంగా దానిని రద్దు చేసి, కీలక నిర్ణయాలన్నీ సర్వ ప్రతినిధి సభ ద్వారా తీసుకోవటం అవసరం. దేశాల్లో జరిగే హక్కుల ఉల్లంఘనల గురించి సమితి మాట్లాడే నైతిక శక్తిని కూడగట్టుకోవాలంటే.. ముందు సమితి ప్రజాస్వామీకరించబడాలి. మారిన పరిస్థితుల్లో సమితిలో ఈ కీలక మార్పులు వచ్చేలా వర్ధమాన దేశాలు.. ముఖ్యంగా అతి పెద్ద జనాభా గల దేశంగా భారత పాలకులు, ఇతర వర్తమాన దేశాలు వీలైనంతగా చొరవ తీసుకోవాలి.

గోరంట్ల శివరామకృష్ణం– 9985216695

### చాగంటివారి చాదస్తం చిన్నారులకు ఎందుకు ?

మంత్రి లోకేష్ బాబు ..నీవు చాలా విద్యావంతుడవు అని అంటారు. మరి పరమ ఛాందసుడైన చాగంటి కొటేశ్వరావు చేత , నీతులు , విలువలూ , ప్రవచనాలు రాష్ట్రప్రజలకు చెప్పించటం ఏమిటి ? నవ్వుకుంటున్నారు. లోకేష్ గారు విదేశాలలో మంచిచదువులు చదువుకున్నవాడని పేరుంది . అలాగేఉండాలి

అయన అలోచనలుకూడా మగవారు స్నానం చేసినతరువాత విడిచిన గోచిపాత , ఆయన భార్యమాత్రమే ఉతకాలి అనిచెప్పే పరమ చాదస్తుడు చాగంటివారిని సలహాదారునిగా పెట్టుకోవటం ప్రభుత్వం చేసినతప్పు. ఇలాంటివారిప్రవచనాలు మహిళలోకాన్ని కించపరచేవిగాఉన్నాయి. విద్యార్థులకుకూడా అయన ప్రవచనాలు పాఠ్యాంశాలలో చేరుస్తానని లోకేష్ ప్రకటించటం విచారకరం. మరిఈరోజు ఒకకార్యక్రమంలో ఆయనతోకలసి చాదస్తాలు ప్రజలకు వినిపించటం ఎమిటో అర్థంకావటంలేదు. ప్రజలను ఈప్రభుత్వాలు ఎటుతీసుకపోతున్నాయో తెలియటంలేదు. మొన్న ఒక మోసకారుడైన సాయిబాబా శతజయంతి ప్రభుత్వపరంగా జరిపారు . ప్రధానులూ ..రాష్ట్రపతులూ ..గవర్నర్లూ వచ్చారు . ఆదివారి వ్యక్తిగతం అయింతేబాగుండేది. కానీ అధికారికంగా జరిపారు. మరిఈరోజు ఛాదస్తుడు చాగంటిని ప్రొత్సహిస్తున్నారు. లౌకికరాజ్యంలొ ఇలాంటివి చెయ్యకూడదు. ఇకనయినా చాదస్తాలు ఆపాలి. విద్యామంత్రిగా విద్యార్థులను విజ్ఞానవంతులుగా తయారుచేయండి. శాస్త్రీయవిద్యను అందించండి..ప్రశ్నించేతత్వాన్ని పెంచండి. అపుడె విద్యార్థిలోకం బాగుపడుతోంది .

నార్నెవెంకట సుబ్బయ్య
92906 17819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## థ్ వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ సిఫ్ ఆమోదం

ముంబై, నవంబర్ 25, 2025: పాంటోమాథ్ గ్రూప్‌లో భాగమైన థ్ వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నుండి ప్రత్యేక పెట్టుబడి ఫండ్ (సిఫ్) ప్రారంభించడానికి ఆమోదం పొందిందని ప్రకటించింది. ఈ ఫండ్, "డబ్ల్యుఎస్ఐఎఫ్" బ్రాండ్ పేరుతో, హెడ్జ్-ఫండ్ వంటి తక్షణ ప్రతిస్పందన సామర్థ్యాన్ని, పారదర్శక, నియంత్రిత పరిసరాల్లో అందించడానికి రూపొందించబడింది. ఈ ఆమోదంతో, థ్ వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్, భారతదేశంలో సిఫ్ వ్యూహాలను అందించే కొన్ని ఎంచుకోబడిన ఏఎంసీలలో చేరింది.
డబ్ల్యుఎస్ఐఎఫ్ లో పెట్టుబడులు పరిశోధన, ఆత్మవిశ్వాసం మరియు స్పష్టమైన విధానంపై ఆధారపడి ఉంటాయి. ప్రతి స్థానం క్రమపద్ధతిగా, సుదీర్ఘ కాలం ప్రదర్శనను ప్రోత్సహించే విధంగా పరిశీలన, పరిశోధన మరియు క్రమపద్ధతిలో అమలు చేయబడుతుంది. ఫండ్, మార్కెట్ సైకిళ్లలో సమానమైన, విభిన్న రిటర్న్‌ను అందించడానికి, బలమైన రిస్క్ పరిమాణం మరియు హెడ్జ్/దిశానిర్దేశక సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించడానికి రూపొందించబడింది.
కుమారి. మధు లునావత్, వ్యవస్థాపకుడు మరియు ఎండీ %ฉ% సీఈఓ, థ్ వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్, ప్రకటనలో పేర్కొన్నారు, "సిఫ్, భారతీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో నూతన దశను సూచిస్తున్నాయి. డబ్ల్యుఎస్ఐఎఫ్ ద్వారా, మేము వినియోగదారుల ప్రత్యేక రిస్క్ ప్రొఫైల్ మరియు ఆస్తి కేటాయింపు అవసరాలను పూరించే విధంగా వ్యూహాత్మక పెట్టుబడులను అందిస్తాము. ఫండ్ పరిశోధన, క్రమపద్ధతిలో అమలు మరియు బలమైన రిస్క్-నియంత్రణ ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా, హెచ్ఎన్ఈఐ, ఫ్యామిలీ ఆఫీసులు మరియు సోఫిస్టికేట్ వెల్త్ ప్లాట్‌ఫామ్‌లు కోసం సుదీర్ఘ కాలం, ఆల్-వెతర్ పెట్టుబడి పరిష్కారాన్ని అందిస్తుంది."



## డెర్మాఫ్రాక్‌ను ప్రారంభించిన ఒలివా




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతదేశ విశ్వసనీయ చర్మవ్యాధి నిపుణుల నేతృత్వంలోని క్లినిక్ చైన్ ఒలివా క్లినిక్స్ దీర్ఘకాలిక చర్మ ఆరోగ్యాన్ని పెంచడానికి రూపొందించిన డెర్మాఫ్రాక్‌ను ప్రారంభించడం ద్వారా ప్రజలను యవ్వన అనుభూతి చెందేలా, యవ్వనంగా కనిపించేలా చేయాలనే తపనను వెల్లడించింది. జూబ్లీహిల్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఒలివా క్లినిక్స్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖా సింగ్ తో కలిసి ప్రఖ్యాత నటి అనన్య నాగళ్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత నటి అనన్య నాగళ్ల మాట్లాడుతూ "నిరంతరం కెమెరా ముందు ఉండటం, నా చర్మం, జుట్టు, శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం నాకు భరించ లేని విషయం. నేను సైన్స్ నేతృత్వంలోని, చర్మవ్యాధి నిపుణులచే నడిపించబడిన బ్రాండ్‌లను విశ్వసిస్తాను - అందుకే ఒలివా ఎల్లప్పుడూ నేను ఇష్టపడే ప్రదేశాలలో ఒకటి. డెర్మాఫ్రాక్ నొప్పిలేకుండా ఉంటుంది, త్వరగా పూర్తవుతుంది, డౌన్ టైమ్ అంటూ ఏమీ ఉండదు. నా చర్మాన్ని తాజాగా, హైడ్రేటెడ్‌గా, కెమెరాకు సిద్ధంగా ఉంచడానికి నేను ప్రతి నెలా చేయగలిగే చికిత్స ఇది. సున్నితమైన ప్రాంతాలలో కూడా చాలా మృదువుగా ఉండటం వల్ల ఇది నాకు చాలా ఇష్టం - ఇది నిజంగా చర్మ ఆరోగ్యానికి భవిష్యత్తులా అనిపిస్తుంది" అని అన్నారు.

## ఆధునిక నిర్మాణంలో ఆలుకోర్ విస్తరణ ప్రభావం



ఆలుకోబాండ్ ప్రధాన బ్రాండ్ కింద స్విస్ సంస్థ 3ఎ కంపోసిట్స్ భారతీయ వాస్తుశిల్పానికి అధునాతన ఆలుకోర్ పదార్థాన్ని రెండు రూపాలలోఆలుకోర్ హనీకాంబ్ మరియు ఆలుకోర్ ఎసిపిసిమీఅందుబాటులోకి తెచ్చి దాని వినియోగాన్ని విస్తరించిందిబీ అల్యూమినియం కోర్‌తో ప్రత్యేక బలం, తేలిక, దీర్ఘకాలిక పనితీరు, అగ్నిభద్రత, వాతావరణ నిరోధకత వంటి లక్షణాలతో ఈ పదార్థం విమానాశ్రయాలు, మాల్స్, మెట్రో స్టేషన్లు, భారీ నివాస%-%వాణిజ్య నిర్మాణాల వంటి ప్రాజెక్టులకు అనువుగా ఉండటంతో పాటు 'మేక్ ఇన్ ఇండియా' కింద రాంజన్‌గాంగ్ ఉత్పత్తి కేంద్రంలో పూర్తిగా స్వదేశీ తయారౌతుందిబీ శక్తివంతమైన సాంకేతికత, రంగుల అనుకూలీకరణ, సమతలత, నాణ్యతా నియంత్రణతో వాస్తుశిల్పులకు క్లిష్ట-అందమైన డిజైన్లకు మార్గం సుగమం చేస్తూ, నిలకడైన-స్మార్ట్ భవనాల నిర్మాణానికి ఇది ప్రత్యేక పరిష్కారంగా నిలుస్తుందనే విషయాన్ని సంస్థ అధికారులు వివరించారు.

## అత్యధునిక పనితీరుతో ఐకూ 15 ప్రీమియం ఫ్లాగ్‌షిప్ ఆవిష్కరణ




ఐకూ తన కొత్త ప్రీమియం శ్రేణి ఉపకరణంగా ఐకూ 15ను ప్రకటించింది, ఇది అత్యంత శక్తివంతమైన నూతన తరం ప్రాసెసర్, అత్యధిక ప్రకాశం కలిగిన ద్విగుణిత రిజల్యూషన్ తెర, వేగవంతమైన స్వదేశీ కార్యనిర్వాహక వ్యవస్థ, మూడు అగ్రశ్రేణి కెమెరాల సముదాయం వంటి శ్రేష్ఠ లక్షణాలతో యువ ప్రొఫెషనల్స్ అవసరాలను తీర్చడానికి రూపుదిద్దుకుందిబీ అత్యధిక ఉష్ణ నియంత్రణతో దీర్ఘకాలిక భారమైన వినియోగాన్ని తట్టుకునే శీతలీకరణ నిర్మాణం, ఒకే ఛార్జ్‌తో రోజంతా సాగే అతిపెద్ద సామర్థ్యంతో కూడిన శక్తి నిక్షేపం, శీఘ్ర రాత్రి చిత్రణ అల్గోరిథములు, విభిన్న పరిస్థితులలో అత్యుత్తమ చిత్రీకరణ నాణ్యత, గేమింగ్ కోసం ప్రత్యేక కంప్యూటింగ్ సాంకేతికత, దీర్ఘకాల భద్రతా నవీకరణలు, మెరుగైన బాహ్య రక్షణ ప్రమాణాలు మరియు స్మార్ట్ వెలుగుల రూపకల్పనతో ఈ ఉపకరణం సంపూర్ణ అనుభవాన్నిచ్చేలా సిద్ధమై ఉందిబీ ముందస్తు బుకింగ్ ప్రయోజనాలు, వివిధ ఆర్థిక రాయితీలు, ఆకర్షణీయ ధరలతో ఇది మార్కెట్లో ప్రవేశించగా, దేశీయ తయారీ కేంద్రంలో రూపుదిద్దుకుంటూ సేవా కేంద్రాల విస్తృత వలయంతో వినియోగదారులకు మరింత సౌలభ్యాన్ని కల్పించనుంది.

## మహీంద్రా ప్రత్యామ్నాయ ఇంధన ట్రాక్టర్లతో వ్యవసాయంలో కొత్త యుగం




అగ్రోవిజన్ 2025లో మహీంద్రా సంస్థ పర్యావరణ హిత వ్యవసాయ యాంత్రీకరణకు దారినిడే కొత్త ప్రత్యామ్నాయ ఇంధన సాంకేతికతలను ప్రదర్శించిందిబీ సంకుచ గ్యాస్, జీవ గ్యాస్, ద్వంద్వ ఇంధన విధానంలో నడిచే యంత్రాలు, బహుళ పంట అవశేషాల నుంచి లభించే నేటి ఎండాంపు పనిచేసే ఇంజిన్, తక్కువ వ్యయం%-%తక్కువ కాలుష్యంతో అధిక శక్తినిచ్చే విద్యుత్ శ్రేణి యంత్రం వంటి పరిష్కారాలు రైతుల ఖర్చును తగ్గించి దిగుబడి-దక్షతలను పెంచే విధంగా రూపుదిద్దుకున్నాయిబీ చెన్నైలో ఉన్న పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన ఈ సాంకేతికతలు దేశం 2070 నాటికి తక్కువ కార్బన్ ఉద్గార లక్ష్యాన్ని చేరే దిశగా వ్యవసాయ రంగాన్ని మరింత పచ్చదనం వైపు నడిపే సామర్థ్యం కలిగివున్నాయిబీ శక్తి స్వావలంబన, స్థిరమైన పంట ఉత్పత్తి, తక్కువ నిర్వహణ ఖర్చుతో రైతులకు లాభదాయకంగా ఉండే ఈ యంత్రాలు మహీంద్రా-స్వరాజ్ బ్రాండ్ల విశ్వసనీయ డీజిల్ శ్రేణితో కలిసి భవిష్యత్ వ్యవసాయానికి సమగ్ర పరిష్కారాలను అందిస్తున్నాయి.

## మైల్‌స్టోన్ గియర్స్ ఐపీవోతో విస్తరణకు నూతన అడుగులు



మైల్‌స్టోన్ గియర్స్ లిమిటెడ్ సంస్థ తన అధిక ఖచ్చితత్వ ప్రసరణ భాగాల తయారీ సామర్థ్యాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో మార్కెట్ నియంత్రణ సంస్థకు రూపకల్పిత వివరాల పత్రాన్ని సమర్పించిందిబీ సుమారు వెయ్యికి పైగా కోట్ల రూపాయల విలువైన ప్రజా సమర్పణలో కొత్త వాటాల జారీతో పాటు కొంత భాగం అమ్మకందారుల ద్వారా విక్రయించబడనుండగా, సేకరించిన నిధులను రుణాల చెల్లింపు, హిమాచల్ ప్రదేశ్‌లో కొత్త నిర్మాణ కేంద్ర ఏర్పాటు, మరియు సాధారణ సంస్థ అవసరాలకు వినియోగించేందుకు ప్రణాళిక వేసిందిబీ ట్రాక్టర్, నిర్మాణ పరికరాలు, విద్యుచ్ఛాలిత వాహనాలు, రైల్వేలు, గాలిచక్రాలు వంటి విభిన్న పరిశ్రమలకు భాగాల సరఫరా చేస్తూ దేశీయ-అంతర్జాతీయ ప్రధాన తయారీదారులతో బలమైన సంబంధాలను ఏర్పరుచుకున్న ఈ సంస్థ, తమ వాటాలను దేశంలోని ప్రముఖ స్టాక్ మార్పిడి కేంద్రాలలో జాబితా చేయనుండగా, ప్రముఖ పెట్టుబడి సంస్థలు ఈ విడుదలకు నిర్వహణ బాధ్యతలు చేపట్టాయి.

## ఇన్విక్టా డయాగ్నస్టిక్ ప్రజా సమర్పణతో విస్తరణ

ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న ఇన్విక్టా డయాగ్నస్టిక్ లిమిటెడ్ తన సమగ్ర కిరణ వివరణ-పథాలజీ సేవల విస్తరణ కోసం డిసెంబర్ మొదటి తేదీన ప్రారంభమయ్యే ప్రజా షేర్ల సమర్పణను ప్రకటించి, షేర్ ధర పరిధిని ఎనభై నుంచి ఎనభై ఐదు రూపాయలుగా నిర్ణయించిందిబీ ఈ సమర్పణలో ముప్పై మూడు లక్షలకుపైగా కొత్త వాటాలు అందించబడి సుమారు ఇరవై ఎనిమిది కోట్ల రూపాయల నిధులు సమీకరించనుండగా, అందులో మెజారిటీ మొత్తాన్ని మహారాష్ట్రలో ఐదు కొత్త నిర్ధారణ కేంద్రాల స్థాపనకు కావలసిన వైద్య పరికరాల కొనుగోలుకు వినియోగించి మిగిలిన భాగాన్ని సాధారణ సంస్థ అవసరాలకు కేటాయించనున్నారుబీ ముందస్తు పెట్టుబడిదారుల కోసం ప్రత్యేక కేటాయింపులు, సాధారణ పెట్టుబడిదారులకు నిర్దిష్ట వాటాల పరిమితులు, లాట్ల ప్రామాణిక పరిమాణం వంటి నిర్మాణంతో ఈ సమర్పణ రూపొందించబడిందిబీ సంస్థకు పలు కేంద్రాలు, ప్రయోగశాలలు, వందలాది ప్రత్యేక పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో విస్తృత సేవా వలయం ఉండగా, అనుభవజ్ఞులైన ప్రమోటర్లు మరియు నిర్వహణ బృందం నేతృత్వంలో గత ఆర్థిక సంవత్సరాల్లో ఆదాయం-లాభాలు స్థిరంగా పెరిగిన సంగతి కంపెనీ వివరాలు తెలియజేస్తున్నాయి.

## మార్కెట్ లో రూ.6 లక్షల కోట్ల ర్యాలీ సెన్సెక్స్ నిఫ్టీ లాభం

### దేశీయ స్టాక్‌మార్కెట్లు మూడు రోజుల నష్టాల తర్వాత భారీ లాభాల్లో ముగిశాయి



ముంబై: దేశీయ స్టాక్‌మార్కెట్‌లో చాలా రోజుల తర్వాత బలమైన ర్యాలీ నమోదైంది. మూడు రోజుల వరుస నష్టాల తరువాత సూచీలు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుండి పాజిటివ్ సంకేతాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు ఈ ర్యాలీకి ప్రధాన కారణం. సెన్సెక్స్ 1,022 పాయింట్ల లాభంతో 85,609.51 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 26,205.30 వద్ద ముగిసింది. ఒక్క సెషన్‌లో బీఎస్ఈలోని కంపెనీల మార్కెట్ విలువ రూ.6 లక్షల కోట్లు పెరిగి 475 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్ మినహా అన్ని కంపెనీల షేర్లు లాభంలో ముగిశాయి. ముఖ్యంగా బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్, సన్‌ఫార్మా షేర్లు బలంగా లాభపడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ 62.21 డాలర్లు, బంగారం 4,159 డాలర్లు వద్ద ట్రేడవుతోంది.

ర్యాలీకి కారణం డిసెంబర్ పాలసీ మీటింగ్‌లో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించవచ్చని అంచనాలు. కొత్త డేటా ద్వారా రేట్ల కోతకు బలాన్ని ఇచ్చింది. 85 శాతం అనలిస్టులు రేట్లు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే వృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్లలో పెట్టుబడులు తరలే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఆర్‌బీఐ కూడా దేశీయంగా వడ్డీ రేట్లను తగ్గించవచ్చని సంకేతాలు ఇచ్చింది.

వాల్‌స్ట్రీట్‌లో కొనుగోలు మద్దతు, అంతర్జాతీయ మార్కెట్ల లాభం కూడా దేశీయ సూచీలకు సహకరించింది. అంతేకాక, క్రూడ్ ఆయిల్ ధరల తగ్గుదల, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితుల సానుకూల పరిణామాలు, విదేశీ మదుపర్ల కొనుగోళ్లు మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచాయి. నవంబర్ 25న రూ.785 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల కొనుగోలు కూడా సూచీలపై పాజిటివ్ ప్రభావం చూపింది. అంతేకాక, దేశీయ పెట్టుబడిదారుల మదుపు ఉత్సాహం కూడా ర్యాలీకి తోడ్పడింది. బ్యాంకులు, ఫైనాన్స్, ఐటీ రంగ కంపెనీల షేర్లపై భారీ కొనుగోళ్లు చోటుచేసుకున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, వడ్డీ రేట్ల సానుకూల అంచనాలు, మరియు క్రూడ్ ఆయిల్ ధరల తగ్గుదల కలిసిపోవడం దేశీయ సూచీలను మరింతగా ప్రోత్సహించాయి. మదుపర్లు దీన్ని భవిష్యత్ పెట్టుబడులకు మంచి సంకేతంగా భావిస్తున్నారు.

## అరుణ్ ఐస్‌క్రీమ్డో నట్ లాంచ్




ప్రసిద్ధ ఐస్‌క్రీమ్ దిగ్గజం అరుణ్ ఐస్‌క్రీమ్స్ మరో క్రొత్త రుచికరమైన విందును అందుబాటులోకి తెచ్చింది. కాసాటా స్లైస్, ఐకాన్, ఐబార్, స్పైరల్, బైట్స్, బాల్ ఐస్‌క్రీం, ఐస్‌క్రీం శాండ్‌విచ్, పుషప్ కాటన్ క్యాండీ వంటి హిట్ ఉత్పత్తులకు కొత్తగా 'అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్' చేరింది. .

కొత్తగా పరిచయం చేసిన ఐస్‌క్రీమ్ డోనట్‌పై నిర్వహించిన మార్కెట్ ట్రయల్స్‌లో వినియోగదారుల నుంచి అఖండమైన సానుకూల స్పందన లభించింది. ప్రత్యేక రుచి కలయిక, క్రీమీయైన టెక్చర్, ఆకర్షణీయమైన రూపం వినియోగదారులను బాగా ఆకట్టుకున్నాయి. కొత్త డోనట్స్ బెల్జియన్ చాక్లెట్ మరియు కుకీస్ ఎన్-క్రీమ్ అనే రెండు రుచుల్లో లభ్యమవుతాయి. ఒక్కో డోనట్ ధర 10 మాత్రమే. ఇవి అన్ని హెచ్ ఏ పి డైలీ మరియు అరుణ్ ఐస్‌క్రీమ్ రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉన్నాయి.

## విద్యార్థులకు ప్రత్యేక లెక్స్ క్వెస్ట్

### అందించిన చలనచిత్ర దర్శకుడు పరశురామ్




ప్రముఖ లా స్కూల్స్ ప్రతినిధులు సీనియర్ విద్యావేత్తలు, ప్రభావశీలులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల నిర్వహణ బృందాలు హాజరైన అభ్యాస్ లెక్స్ క్వెస్ట్ 2025 కార్యక్రమంలో అభ్యాస గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ నరేష్ రెడ్డి దుబ్బుడు మాట్లాడుతూ "యువ అభ్యాసకులకు సరైన వేదిక ఇచ్చినప్పుడు, వారు అసాధారణ స్పష్టత, విశ్వాసం మరియు ఉద్దేశ్యంతో పెరుగుతారని లెక్స్ క్వెస్ట్ 2025 మరోసారి నిరూపించింది. ఈ చొరవ కేవలం ప్రతిభను గుర్తించడం గురించి కాదు - ఇది తదుపరి తరానికి చట్టాన్ని న్యాయం మరియు అర్థవంతమైన సామాజిక పరివర్తన కోసం పిలుపుగా చూసేలా సాధికారత కల్పించడం మాలక్ష్యం అన్నారు.

స్పాన్సర్ విశ్వవిద్యాలయాల ప్యానెల్ చర్చలు, పూర్వ విద్యార్థుల పరస్పర చర్యలు, ఆకర్షణీయమైన వర్క్‌షాప్‌లు, అభ్యాస్ బూట్‌క్యాంప్ క్విజ్ మరియు లీనమయ్యే చట్టపరమైన అనుకరణలు ఉన్నాయి. విద్యార్థులు గ్రాండ్ బఫే లంచ్‌ను కూడా ఆస్వాదించారు మరియు ప్రత్యేకమైన లెక్స్ క్వెస్ట్ వస్తువులను అందుకున్నారు. విజేతలను ట్రోఫీలు, సర్టిఫికెట్లు మరియు నగదు బహుమతులతో సత్కరించారు.

## భారతీయ డిమాండ్ పునరుద్ధరణ నిఫ్టీ 29,000

ESTD 1944 PL Capital PRABHUDAS LILLADHER

పిఎల్ క్యాపిటల్ నివేదిక ప్రకారం, భారతీయ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పునరుద్ధరణ, కార్పొరేట్ లాభాలు మరియు పాయితీరులో పెరుగుదల, నిఫ్టీను 29,000 స్థాయికి చేరగలిగే అవకాశాన్ని కలిగించాయి. 2026లో 16% పిఎటి వృద్ధితో కంపెనీలు అంచనాలను మించి ప్రదర్శించాయి. యుపిఐ లావాదేవీలు ₹8.4 ట్రిలియన్ నుండి ₹11.5 ట్రిలియన్ కు పెరిగాయి, పండుగల సమయంలో వినియోగదారుల వ్యయం పునరుద్ధరించింది. జీఎస్టీ రేట్ల తగ్గింపు ద్వారా రిటైల్ ధరల్లో 5%-10% తగ్గింపు వచ్చింది, ఇది సిటీ మరియు గ్రామీణ మార్కెట్లలో వినియోగాన్ని ప్రోత్సహించింది.

నిఫ్టీ గత మూడు నెలల్లో 4% పెరుగుతూ దీర్ఘకాలిక కన్సాలిడేషన్ దశ నుంచి బయటకు వచ్చింది. రిపోర్ట్, 2026 కార్పొరేట్ లాభాల అధికత, అమెరికాతో సరుకు పన్నుల వివాద పరిష్కార ఆశలు, మరియు పండుగ%-%వివాహ సీజన్లో వినియోగ పునరుద్ధరణను దీని కారణంగా చూపిస్తుంది. పెద్ద స్థాయి రంగాలుగా హాస్పిటల్స్, కాపిటల్ గూడ్స్, సిమెంట్,ఇఎంఎస్, పోర్ట్స్, ఎన్బిఎఫ్సిలు, టెలికామ్ రంగాల ప్రదర్శన బలంగా ఉంది.పండుగల సీజన్‌లో ఉత్పత్తుల అమ్మకాలు 25% సంవత్సరం పెరిగాయి, 5 మిలియన్ తాత్కాలిక ఉద్యోగాలు సృష్టించాయి. వాహనాలు, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, గోల్డ్ %ฉ% సిల్వర్ కొనుగోళ్లు పెరిగాయి. ఆర్థిక సంవత్సరం26 రెండవ సగం కొంతమేర కుదింపునకు గురవ్వవచ్చునని రిపోర్ట్ హెచ్చరిస్తుంది, కానీ ఆదాయపు పన్ను కత్తిరింపు, 100 బేసిస్ పాయింట్ల రేట్ల తగ్గింపు, సామాన్య మోన్సూన్ మరియు తక్కువ ద్రవ్యోల్బణం వల్ల దేశీయ డిమాండ్ కొనసాగుతుందని పేర్కొంది.నిఫ్టీ 12-మాసాల లక్ష్యం 29,094 గా సూచించబడింది, బుల్ కేస్ 30,548, బేర్ కేస్ 26,184.

## 40 పైవయసు వృద్ధుల కోసం ఏజ్‌వెల్ ప్రారంభం




తనూరా శ్వేతా మీనన్ మరియుసునీల్ శెట్టి, 40 పైవయసు వృద్ధుల కోసం భారతదేశంలో మొదటి సమగ్ర ఆరోగ్యవేదిక ఏజ్‌వెల్ని ప్రారంభించారు. ఏజ్‌వెల్ అనేది వైద్య-సహజ ఆయుర్వేద ఉత్పత్తులు, ఆరోగ్యాన్ని మద్దతు ఇచ్చే పరిష్కారాలు, మరియు వృద్ధుల కోసం డిజైన్ చేయబడిన కమ్యూనిటీ ప్లాట్ఫారమ్‌లను కలిగి ఉంటుంది. ఇది కేవలం ఉత్పత్తుల ప్రారంభం మాత్రమే కాక, దేశవ్యాప్తంగా ఆరోగ్యవిధానాన్ని మలచే ఒక ఉద్యమాన్ని సూచిస్తుంది.

ఏజ్‌వెల్‌కనెక్ట్ ద్వారా 40ం వృద్ధులు ప్రైవేటు సోషల్ ఫ్లో, టెలిహెల్త్, నిపుణుల సేశన్స్, మరియు ఐఓటీ అనుసంధాన హెల్త్ ట్రాకర్ ద్వారా హృదయాల, నిద్ర, ఆక్సిజన్ స్థాయి వంటి ఆరోగ్య పరామితులను గమనించవచ్చు. ఏజ్‌వెల్ లివింగ్ రెసిడెన్సెస్ ద్వారా వృద్ధులకు స్వతంత్ర, రిసార్ట్-గ్రేడ్ సీనియర్ లివింగ్, 24/7 వైద్య సౌకర్యాలు, ఫిట్నెస్, మరియు సామాజిక కార్యక్రమాలు అందించబడతాయి.

విస్తరణ వ్యూహంలో కొచ్చి, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, మాల్దీవులు లో ఫ్లాగ్‌షిప్ స్టూడియోలు, 30ం ప్రీమియం భాగస్వామ్య స్థలాలు, మరియు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, క్యూకామ్ వంటి డిజిటల్ వాణిజ్య మాధ్యమాలలో ఉనికిని ఏర్పరుస్తుంది. ఈ సమగ్ర వృద్ధుల ఆరోగ్య ఫ్రేమ్‌వర్క్, భారతదేశంలో వృద్ధుల కోసం సుస్థిర, విశ్వసనీయ, మరియు జీవనశైలి-ఆధారిత ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

## భారతదేశంలో సఫ్రాన్ విశ్లేషణ, ఎంఆర్‌ఓ కేంద్రం ప్రారంభం




సఫ్రాన్ భారతదేశంలో విస్తరణను పెంచి, "మేక్ ఇన్ ఇండియా" పథకాన్ని మద్దతు ఇచ్చింది. హైదరాబాద్‌లో ప్రపంచంలో అతి పెద్ద లీపు ఇంజిన్ ఎంఆర్‌ఓ (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్) కేంద్రాన్ని ప్రారంభించింది. అదనంగా, రఫేల్ యుద్ధవిమానాలకు ఎం88 ఇంజిన్ కోసం కొత్త ఎంఆర్‌ఓ షాప్ నిర్మాణం మరియు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఇఎల్) తో జాయింట్ వెంచర్ ద్వారా "హామర్" ఎయిర్-టు-సర్ఫేస్ ఆయుధాన్ని స్థానికంగా తయారు చేసే ఒప్పందం కుదిరింది.

లీపు ఇంజిన్ ఎంఆర్‌ఓ కేంద్రం 45,000 చదరపు మీటర్ల స్థలంలో ఉంది, 300 ఇంజిన్‌లకు సేవలు అందించగల సామర్థ్యంతో 250-1,100 మందికి ఉద్యోగాలు సృష్టిస్తుంది. ఎం88 ఇంజిన్ కేంద్రం 5,000 చదరపు మీటర్లలో 600 ఇంజిన్ మాడ్యూల్స్‌ను మద్దతు ఇస్తుంది, 150 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. ఇరు కేంద్రాలు కూడా భారత రక్షణ మరియు వాణిజ్య విమానాల విస్తరణకు సేవలందిస్తాయి.

భారతదేశంలో సఫ్రాన్ 70 సంవత్సరాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తుంది, 18 సైట్లలో 3,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. 2030 నాటికి సఫ్రాన్ యొక్క భారతంలో ఆదాయం 3 బిలియన్ యూరోలను మించనుంది. ఈ ప్రాజెక్టులు స్థానిక మాన్యుఫ్యాక్చరింగ్, నైపుణ్య అభివృద్ధి, మరియు సివిల్, మిలిటరీ ఎయిరోస్పేస్ విభాగాల్లో ఉద్యోగ సృష్టిని పెంపొందిస్తాయి.




## నియమిత పోషణతో డయాబెటిస్ నియంత్రణ సాధించండి



భారతదేశంలో డయాబెటిస్ ఉన్న లక్షల మంది ప్రజల రోజువారీ జీవనంలో ఆహారం కీలక పాత్ర వహిస్తుంది. సాధారణంగా కొవ్వు, ప్రోటీన్ మరియు ఫైబర్ లో తక్కువగా ఉండే ఆహార పద్ధతులు బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రించడం కష్టంగా మారుస్తాయి. రోజువారీ భోజనం, దాని సమన్వయం, మరియు సరైన ఆహార నిర్మాణం గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచడానికి కీలకం.

సమతుల్య పోషణతో, మాధ్యమ ప్రోటీన్, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు మరియు ఫైబర్ కలిగిన ఆహారం గ్లూకోజ్ రూట్ ను మోస్తుంది, శక్తి స్థిరంగా ఉండటానికి సహాయపడుతుంది. మైయో-ఇనోసిటాల్ వంటి పోషకాలు ఇన్సులిన్ పనిచేయడాన్ని మద్దతు ఇస్తూ ఫాస్టింగ్ గ్లూకోజ్ మరియు హెచ్‌బిఎ1సి తగ్గింపులో సహాయపడతాయి. ఈ విధంగా, వ్యక్తులు రోజువారీ జీవనంలో గ్లూకోజ్ నియంత్రణను సులభంగా సాధించగలరు.

డయాబెటిస్-స్పెసిఫిక్ ఫార్ములా (డిఎస్ఎఫ్) వంటి నియమిత పోషణ ఎంపికలు స్థిరమైన గ్లూకోజ్ ప్రతిస్పందన, కొవ్వు తగ్గింపు, మరియు బరువు నిర్వహణలో మద్దతు ఇస్తాయి. ప్రొఫెసర్ ఆగ్నెస్ సీవ్ లింగ్ టే ప్రకారం, డిఎస్ఎఫ్ క్లినికల్ రీసెర్చ్ ద్వారా గ్లూకోజ్ నియంత్రణ మరియు కార్డియోమెటాబాలిక్ రిస్క్ తగ్గింపులో ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. సమతుల్యమైన పోషణ మరియు నిర్మాణాత్మక ఆహార విధానం డయాబెటిస్ నియంత్రణను మరింత సులభంగా మరియు సుస్థిరంగా చేస్తుంది.

## కియా 'డ్రైవ్ గ్రీన్'తో పర్యావరణకి నూతన అడుగు




కియా ఇండియా తన నిలకడైన రవాణా దృష్టిని బలోపేతం చేస్తూ 'కియా డ్రైవ్ గ్రీన్' పేరుతో కియా కనెక్ట్ అనువర్తనంలో పర్యావరణ కేంద్రిత వేదికను ప్రారంభించిందిబీ ప్రస్తుతం కేరెం క్లావిస్ విద్యుచ్ఛాలిత నమూనాలో అందుబాటులో ఉన్న ఈ సౌలభ్యం తరువాతి అన్ని విద్యుచ్ఛాలిత వాహనాలకు విస్తరించబడనుందిబీ నెలలో నడిపిన దూరాన్ని ఆధారంగా చేసుకుని అనువర్తనంలో వర్చువల్ చెట్టు ఎదుగుదల చూపడం, ఐదు దశల పర్యావరణ పురస్కార చిహ్నాలు ఇవ్వడం, నడక కారణంగా తగ్గిన కార్బన్ ఉద్గారాలను స్పష్టంగా చూపించడం ద్వారా వినియోగదారుల్లో పర్యావరణ అవగాహనను పెంచే విధంగా ఇది రూపుదిద్దుకుందిబీ వంద కిలోమీటర్ల ప్రయాణం దాదాపు పద్దెనిమిది కిలోలకుపైగా కార్బన్ తగ్గింపుని సూచిస్తుందని కంపెనీ తెలిపిందిబీ పర్యావరణ-హిత ప్రయాణాన్ని రోజువారి జీవనంలో భాగం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ ప్రారంభం కియా సంస్థ శుభ్రమైన రవాణా, సాంకేతికత, వినియోగదారుల అనుసంధానం వంటి అన్ని దశల్లో నిలకడను పెంపొందించాలనే దీర్ఘకాల సంకల్పాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

## స్పెక్టాక్యులర్ సౌదీ భారత నగరాల్లో సంస్కృతి సందడి



భారతదేశంలోని ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్, హైదరాబాద్ నగరాలలో మూడు రోజులపాటు విశేష ఆకర్షణలతో సాగిన 'స్పెక్టాక్యులర్ సౌదీ' ప్రదర్శన రెండు లక్షలమందికి పైగా సందర్శకులను ఆకట్టుకుని విజయవంతంగా ముగిసిందిబీ సౌదీ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బహుళ అనుభూతుల వేదికలో సాంప్రదాయ కళలు, కాఫీ-ఖర్జూరాల రుచులు, అరబిక్ నృత్యాలు, అక్షర కళ, సదూ నెయ్యడపు మూలలు, సంప్రదాయ వంటలు వంటి అనేక అంశాలు ప్రదర్శించబడ్డాయిబీ ప్రముఖ నటీనటులు సందడి చేయడంతో ఆకర్షణ మరింత పెరగగా, పర్యాటక భాగస్వామ్య సంస్థలు ప్రత్యేక ప్రయాణ ఆఫర్లతో అనుభవాన్ని మరింత బలపరిచాయిబీ ఈ ఐదు నగర ప్రదర్శన ద్వారా రెండు దేశాల మధ్య సాంస్కృతిక అనుబంధం మరింత గాఢమైందని నిర్వాహకులు పేర్కొంటూ, వందలాది వారపు విమానాల రూపంలో పెరుగుతున్న అనుసంధానంతో మరింత భారతీయులను సౌదీకి ఆహ్వానించేందుకు సిద్ధం కావడం తెలిపారుబీ అలాగే త్వరలో ప్రారంభమవనున్న కిద్దియా నగరంలోని వినూత్న వినోద ప్రదేశాలు, ఆన్‌సైట్ సహాయ కేంద్రాలలో అందించిన పత్ర-సహాయ సేవలు ప్రయాణ ప్రణాళికను సులభతరం చేసి, సౌదీ యొక్క సృజనాత్మకత, అతిథి సత్కారం, భవిష్యత్ దృక్పథాన్ని భారతీయులకు దగ్గర చేసింది.

## బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఫ్యాషన్ భవిష్యత్తు ఆవిష్కరణ




భారత ఫ్యాషన్ రంగానికి దిశ నిర్దేశం చేసే బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఈసారి మరింత విస్తృత రూపంలో తిరిగి వచ్చి, ఫ్యాషన్‌ను కేవలం ర్యాంప్ ప్రదర్శనగా కాకుండా కళ, సాంస్కృతికత, సాంకేతికతల సుదీర్ఘ సంగమంగా మలచిందిబీ గురుగ్రాములో భవిష్యత్ దృశ్య అనుభూతులను ఆవిష్కరించే అధ్యాయం, జైపూర్‌లో వేగం-శక్తి-మోటార్‌స్పోర్ట్స్ ప్రభావంతో కూడిన ప్రదర్శనలు, కలకత్తాలో శిల్పకళా వైభవాన్ని ఆధునిక దృక్కోణంతో కలిపే ముగింపు అధ్యాయం ద్వారా ఈ టూర్ ఫ్యాషన్ అనుభవాలను కొత్త పరిమాణాల్లో చూపించిందిబీ ప్రతిష్ఠాత్మక రూపకర్తలు, ప్రముఖ కళాకారులు, శైలి ప్రతీకలు కలిసి సృజనాత్మకతకు కొత్త రూపరేఖలు రాస్తూ, రాబోయే తరాల్ని ప్రేరేపించే భవిష్యత్ ఫ్యాషన్ దిశను ఈ వేదిక స్పష్టంగా నిర్ణయించిందిబీ భారతీయ ఫ్యాషన్ పరిణామాన్ని ముందుకు నడిపించాలనే లక్ష్యంతో రూపుదిద్దుకున్న ఈ టూర్ వినూత్నత, సంస్కృతి, కళాత్మకతుఅన్నీ ను ఏకం చేస్తూ కొత్త శకం ఆరంభాన్ని సూచించింది.

## ఏయూ చిన్న ఫైనాన్స్ బ్యాంక్ బోర్డులో కొత్త బలం

AU SMALL FINANCE BANK

దేశంలోని అతి పెద్ద చిన్న ఫైనాన్స్ బ్యాంక్‌గా ఉన్న ఏయూ చిన్న ఫైనాన్స్ బ్యాంక్, సార్వత్రిక బ్యాంక్‌గా మారేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో తన బోర్డును మరింత బలోపేతం చేస్తూ నరసింగనల్లూరు వెంకటేశ్ శ్రీనివాసన్, సత్యజీత్ ద్వివేది లను మూడు సంవత్సరాల కాలానికి స్వతంత్ర నియామకులుగా తీసుకుని, మలినీ తాడాణిని రెండోసారి అదే పదవికి మరో మూడు సంవత్సరాలకు పునర్నియమించిందిబీ నాలుగుదశాబ్దాలకుపైగా అనుభవం కలిగిన వెంకటేశ్ ఖతర్నాఖ ఆర్థిక నిర్వహణ, అంతర్జాతీయ బ్యాంకింగ్, విధాన పరిమార్పులలో కీలక పాత్ర పోషించగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ రంగం, ఆర్థిక చేరిక రంగాల్లో మూడున్నర దశాబ్దాల నైపుణ్యాన్ని తీసుకొస్తున్న ద్వివేది ఇప్పటికే అనేక జాతీయ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించాడుబీ సుస్థిరత, ప్రజా వ్యవహారాలపై ప్రత్యేక అనుభవమున్న తాడాణి వ్యాపార వ్యూహాల్లో పర్యావరణ దృక్కోణాలను కలిపే కార్యక్రమాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూ బ్యాంకుకు సలహా ఇస్తోందిబీ నూతన నియామకాలతో పాలన మరింత దృఢపడిందని బ్యాంక్ నిర్వహణ భావిస్తూ, భవిష్యత్ ఆవిష్కరణలు, సమగ్ర వృద్ధి లక్ష్యాలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్లగలమని ప్రకటించింది.

## ఐటీసీ హెూటల్స్ హిమాచల్‌లో స్టోరీఐ ఖోల్ చేస్తుంది



ఐటీసీ హెూటల్స్ తన ప్రీమియం బ్రాండ్ స్టోరీఐ విస్తరింపుగా హిమాచల్ ప్రదేశ్‌లో స్టోరీఐ ఆకన్ని నైనా టిక్కర్ ప్రారంభించింది, 42 గదులు మరియు సూట్లు కలిగిన ఈ బుటిక్ ప్రాపర్టీ చుర్దార్ శిఖరాలను చూచే సుగంధిత పైన్ అడవుల మధ్యలో నిర్మించబడిందిబీ ప్రకృతి, శాంతి మరియు నాణ్యమైన అతిథి సేవలను కలిపి రూపొందించబడిన ఈ హెూటల్ గెస్టులను వ్యక్తిగత, భావోద్వేగపూర్ణ అనుభవాలతో కలుపుతుంది, వివిధ రకాల డెలక్స్, సూపీరియర్, ప్రీమియం గదులు మరియు సూట్లు, ఆవిరి గల డైనింగ్, కే బై కయా కల్ప్ స్పా, అవుట్డోర్ ఆక్టివిటీస్ మరియు యోగా సెషన్లతో ఒక సమగ్రమైన విశ్రాంతి కేంద్రంగా ఆకర్షణీయంగా రూపొందించబడిందిబీ చండీగఢ్ విమానాశ్రయం నుండి కేవలం 90 నిమిషాల దూరంలో ఉండి, నైనా దేవి దేవాలయం, దాగ్‌శై మరియు మెన్రీ మోనాస్టరీ వంటి ప్రదేశాలకు సమీపంలో ఉన్న ఈ స్థలం ప్రకృతి ప్రేమికుల కోసం సౌకర్యవంతమైన, సృష్టిశీలమైన మరియు సంపూర్ణమైన విశ్రాంతి అనుభవాన్ని అందిస్తుంది.

## కనారా బ్యాంక్ ఎటి1 బాండ్లతో పెట్టుబడి లభించింది

కనారా బ్యాంక్ ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి బ్యాంకుగా అదనపు టియర్-1 బాండ్ మార్కెట్‌ను టాప్ చేయడం ద్వారా 3,500 కోట్ల రూపాయల మూలధనాన్ని సేకరించింది, ఇది భవిష్యత్ వృద్ధి ప్రణాళికలను మద్దతు ఇచ్చేందుకు మరియు తన మూలధన బేస్‌ను బలోపేతం చేయడానికి ఉద్దేశించబడిందిబీ ఈ బాండ్ ఈ నెల 28న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ప్లాట్‌ఫారమ్‌లో విడుదల కానుంది, 1,000 కోట్ల రూపాయల ఆధార భాగం మరియు 2,500 కోట్ల రూపాయల గ్రీన్ షూ ఆప్షన్‌తో నిర్మాణం చేయబడిన ఈ ఇష్యూ, ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో దేశీయ మార్కెట్‌లో ఎటి1 ఇష్యూ కోసం మొదటి చర్యగా భావించబడుతోందిబీ ఈ ఎటి1 బాండ్ రిలీజ్ బ్యాంక్ యొక్క మొత్తం 9,500 కోట్ల రూపాయల మూలధన పెంపు ప్రోగ్రాం భాగంగా ఉంటుంది, ఇందులో టియర్-1 మరియు టియర్-2 సాధనాలు కలిపి బేసెల్ III ప్రమాణాల ప్రకారం నియంత్రణ మూలధన నిష్పత్తులను బలోపేతం చేస్తాయి.

సూర్య
హైదరాబాద్
గురువారం
27 నవంబర్ 2025





"స్మితం చిన్నదే అయినా, దానికి హృదయాల్ని తాకే శక్తి ఉంది."
- మదర్ తెరిస్సా



"విద్యే స్వేచ్ఛకు మొదటి అడుగు, సమానత్వానికి చివరి లక్ష్యం."
- బి.ఆర్. అంబేద్కర్



"మనసు నిజాయితీగా ఉన్న చోట, మాటలు యుద్ధం చేయవు శాంతిని పంచుతాయి."
- టోల్స్టాయ్

# 2 కోట్ల మంది ఆధార్ నెంబర్లు తొలగింపు

● కేంద్రం సంచలన నిర్ణయం ● దాదాపు మరణించిన వ్యక్తుల ఆధార్ నెంబర్లను తొలగించినట్టు వివరణ
● వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన డేటా ప్రకారం తొలగింపు ప్రక్రియ




న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 2 కోట్లకు పైగా మంది ఆధార్ నంబర్లను యుఐడిఏఐ తొలగిస్తున్నట్లు ప్రకటించింది. వేరేవారు వాడకుండా కేవలం మరణించిన వారి ఆధార్ నంబర్లను డేటా బేస్ నుంచి రిమూవ్ చేసింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, ప్రజా పంపిణీ వ్యవస్థ, జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం, వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల నుంచి మరణించిన వ్యక్తుల డేటాను ఇటీవల యుఐడిఏఐ సేకరించింది. అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. కొంతమంది మరణించినవారి ఆధార్ కార్డులను వేరే పనులకు ఉపయోగించుకునే అవకాశముంది. దీంతో పాటు ఆధార్ డేటాబేస్ నిరంతర ఖచ్చితత్వాన్ని నిర్వహించడానికి దేశవ్యాప్తంగా మరణించిన వ్యక్తుల ఆధార్ నంబర్లను తొలగించినట్లు అధికారులు స్పష్టం చేశారు.

**చెక్ పెట్టేందుకే.. :** తొలగించిన ఆధార్ నంబర్ను మరొక వ్యక్తికి తిరిగి కేటాయించబడదని అధికారులు స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తి ఆధార్ ను మోసపూరితంగా కొంతమంది సంక్షేమ పథకాల కోసం ఉపయోగించుకుంటున్నట్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ఈ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు యుఐడిఏఐ అధికారులు స్పష్టం చేశారు.

అయితే ఇప్పటికే సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ను ఉపయోగిస్తున్న రాష్ట్రాల్లో మరణాలను నమోదు చేసేందుకు మైఆధార పోర్టల్లో కుటుంబసభ్యులు తమ ఇంట్లోని వ్యక్తులు ఎవరైనా మరణిస్తే నివేదించే సౌకర్యాన్ని యుఐడిఏఐ ప్రారంభించింది.

**పొరపాటున మీది తొలగిస్తే.. :** ఎప్పటికప్పుడు మరణించిన వ్యక్తుల డేటాను యుఐడిఏఐ తొలగిస్తుంది. గతంలో కూడా పలుమార్లు ఇలా తొలగించింది. దీని ద్వారా ఆధార్ డేటాబేస్ను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తున్నారు. అయితే కొంతమంది ఆధార్ కార్డులు గతంలో మరణించినట్లు తప్పుగా నమోదు కావడంతో డియాక్టివేట్ చేశారు. ఈ సారి అలాంటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఒకవేళ పొరపాటున ఎవరిదైనా తొలగిస్తే మళ్లీ యాక్టివేట్ చేసుకోవచ్చు.

దీని కోసం UIDAI ప్రాంతీయ కార్యాలయాన్ని సంప్రదించాల్సి ఉంటుంది. అప్పుడు మీది మళ్లీ యాక్టివేట్ అవుతుంది. అయితే ఒకసారి 2 కోట్ల మంది ఆధార్ నెంబర్లను తొలగించడం ఇదే తొలిసారి.



# ఇమ్రాన్ ఖాన్ జైల్లో మృతి?

● సామాజిక మాధ్యమాలలో వార్తా కథనాలు ● తమకు చూపించాలంటూ మద్దతుదారుల ఆందోళనలు
● కుటుంబ సభ్యులు సైతం కలవడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్

ఇస్లమాబాద్ : జైలు శిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ను చూపించాలంటూ ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు సైతం ఆయన్ని కలవడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం రాత్రి పెద్ద ఎత్తున నిరసనలు కూడా చేపట్టినట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం నడుస్తోంది. ఇందుకు సంబంధించినవిగా చెబుతున్న ఫొటోలు, వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. దీనంతటికీ కారణం ఇమ్రాన్ ఖాన్ జైల్లో మృతిచెందారనే వార్తలు బయటకురావడంగా తెలుస్తోంది. కాగా, 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్నారు ఇమ్రాన్ ఖాన్. అయితే, ఆయన్ని హతమార్చినట్లు సోషల్ మీడియాలో ఒక్కసారిగా వార్తలు ప్రచారం అయ్యాయి. దీనికి సంబంధించిన వార్తను బలూచిస్థాన్ విదేశాంగ శాఖ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.

పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసీమ్ మునీర్, నిఘా విభాగం ఐఎస్ఐ కలిసి ఆయన్ని హతమార్చినట్లు వార్తలు వస్తున్నాయని అందులో రాసుకొచ్చింది. ఇంకా పలు మీడియా సంస్థలు కూడా దీనికి సంబంధించి వార్తలను ప్రచురించినట్లు సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్ట్ చేశారు. మరోవైపు ఆయన అనారోగ్యంతోనూ మరణించి ఉండొచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. కానీ, ఇప్పటి వరకు వీటిని ధ్రువీకరించేలా అధికారికంగా ఒక్క ఆధారమూ బయటకు రాలేదు.

ఈ వార్తల నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్ సోదరీమణులు మంగళవారం రాత్రి జైలు దగ్గరకు చేరుకున్నట్లు తెలుస్తోంది. వెంటనే తమ సోదరుణ్ని కలిసేందుకు అనుమతించాలని డిమాండ్ చేసినట్లు పలు మీడియా సంస్థలు చెప్పాయి. కానీ, పోలీసులు అందుకు అనుమతించలేదని, పైగా వారిపై తీవ్రంగా దాడి కూడా చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలు చేస్తున్నట్లు సమాచారం. నిరసనలకు సంబంధించినవిగా పేర్కొంటూ పలు వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# చెన్నైలో హెచ్1బి వీసా ఫ్రాడ్

● 90 శాతం నకిలీవేనని అమెరికన్ దౌత్యవేత్త మహవష్ సిద్దిఖీ సంచలన వ్యాఖ్యలు
● భారతీయులకు జారీ చేసిన 80 నుంచి 90 శాతం హెచ్1బీ వీసాలు నకిలీవని ఆరోపణ

భారతీయ అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వలసేతర హెచ్1బీ వీసాలపై వివాదం కొనసాగుతూనే ఉంది. అయితే తాజాగా భారతీయ- అమెరికన్ దౌత్యవేత్త మహవష్ సిద్దిఖీ క్సూడా వీసాకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులకు జారీ చేసిన 80 నుంచి 90 శాతం హెచ్1బీ వీసాలు నకిలీవని ఆరోపించారు. నకిలీ డిగ్రీలు, రాజకీయ ఒత్తిళ్లతో వీసాలను పొందారని పేర్కొన్నారు. హెచ్1బీ వీసాకు కావాల్సిన నైపుణ్యాలు వారికి లేవని వ్యాఖ్యానించారు. మరోవైపు అమెరికా మాజీ ప్రతినిధి, ఆర్థికవేత్త డాక్టర్ దేవ్ బ్రాట్ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం చెన్నై నగరం నుంచే 2 లక్షలకు పైగా హెచ్1బీ వీసాలు పొందడంపై అనుమానం వ్యక్తం చేశారు.

**రాజకీయ ఒత్తిళ్లతో చర్యలు తీసుకోలేదు! :** అమెరికాలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ విభాగాల్లో నేటికి ప్రతిభావంతుల కొరత ఉందని, భారత్ నుంచి వచ్చేవారు దాన్ని భర్తీ చేయడానికి అవసరం ఉందని మహవష్ సిద్దిఖీ అంగీకరించారు. అయితే ఇందుకోసం భారతీయులకు జారీ చేసిన వీసాల్లో మోసం జరిగిందని ఆరోపించారు. 2005 నుంచి 2007 వరకు చెన్నై కాన్సులేట్లో ఆమె అమెరికా దౌత్యవేత్తగా పనిచేశారు. అయితే ఆ సమయంలో తాము ఆ మోసాన్ని గుర్తించి, విదేశాంగ కార్యదర్శికి సమాచారం ఇచ్చామని తెలిపారు. కానీ, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఇందులో అనేక మంది రాజకీయ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. దీనిపై ఎలాంటి దర్యాప్తు జరపకుండా తమను అడ్డుకున్నారని చెప్పారు. భారతీయ నాయకులను సంతృప్తి పరిచేందుకు ఈ మోసాలు జరిగాయని సిద్దఖీ వ్యాఖ్యానించారు.

చెన్నై కాన్సులేట్లో తాను ఉన్నప్పుడు 51వేలకుపైగా వలసేతర వీసాలు జారీచేశామని, వాటిలో ఎక్కువగా హెచ్1బీ వీసాలే ఉన్నాయని సిద్ధఖీ పేర్కొన్నారు. ఈ కాన్సులేట్ తమిళనాడు, కేరళ, కర్ణాటక, హైదరాబాద్ రాష్ట్రాలకు చెందిన వీసా దరఖాస్తులను పరిశీలించినట్లు చెప్పారు. అందులో హైదరాబాద్ నుంచి వచ్చిన దరఖాస్తుల పైన ఆందోళన వ్యక్తం చేశారు. అయితే భారత్లో మోసం, లంచం, సాధారణమైనవని, ఒక భారతీయ- అమెరికన్గా ఇలా చెప్పేందుకు తనకు కష్టంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఒకవేళ ఉద్యోగ ఇంటర్వ్యూలు చేసే వ్యక్తి అమెరికన్ అయితే, అభ్యర్థులు ఇంటర్వ్యూలకు కూడా హాజరయ్యేవారు కాదని సిద్దఖీ తెలిపారు. అదే భారతీయ అధికారులు ఇంటర్వ్యూలు చేస్తే, అభ్యర్థుల నుంచి లంచం తీసుకొని ఉద్యోగాలు ఇస్తారని వ్యాఖ్యానించారు.




**ఒక్క చెన్నై నగరం నుంచే 2,20,000 హెచ్1బీ వీసాలు ఎలా వచ్చాయి?**

ఇదిలా ఉండగా హెచ్1బీ వీసా మోసాలపై అమెరికా మాజీ ప్రతినిధి, ఆర్థికవేత్త డాక్టర్ దేవ్ బ్రాట్ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. చెన్నై నగరం నుంచే 2 లక్షలకు పైగా హెచ్1బీ వీసాలు పొందడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. వీసా కేటాయింపులు విషయంలో భారత్ చట్టబద్ధమైన పరిమితులు దాటిపోయిందన్నారు. ఓ పాడ్కాస్ట్లో ఆయన ఈ మేర వ్యాఖ్యానించారు. హెచ్1బీ వీసాలపై భారత్ నుంచి అమెరికాకు వచ్చేవారు 71శాతం మంది ఉండగా, చైనా నుంచి మాత్రం కేవలం 12 శాతం మంది మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. భారత్కు కేవలం 85 వేల వరకే హెచ్1బీ వీసాలు జారీ చేయాలన్న పరిమితి ఉందన్నారు. మరి అలాంటప్పుడు భారత్లో ఒక్క చెన్నై నగరం నుంచే 2,20,000 హెచ్1బీ వీసాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అది అమెరికన్ కాంగ్రెస్ నిర్ణయించిన పరిమితికి 2.5 రెట్లు ఎక్కువ అన్నారు. ఇందతా చూస్తుంటే అక్కడ ఏదో మోసం జరుగుతుందని స్పష్టమవుతుందని చెప్పారు.



# కొత్త కార్మిక కోడ్‌లు అందరికీ ప్రయోజనకరం

## నీతి ఆయోగ్

● ఉద్యోగులు, యజమానులిద్దరికీ లాభదాయకం ● నీతి ఆయోగ్ సభ్యుడు రాజీవ్ గౌబా

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్లు చట్టాల్లో గణనీయమైన మార్పులను తీసుకురానున్నాయని నీతి ఆయోగ్ సభ్యుడు రాజీవ్ గౌబా తెలిపారు. నూతన కార్మిక చట్టాల వల్ల ఇకపై కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా శాశ్వత ఉద్యోగులతో పాటు సమాన ప్రయోజనాలను పొందనున్నారని చెప్పారు. ఈ కొత్త కార్మిక కోడ్ల వల్ల కార్మికులు, యజమానులిద్దరికీ ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్మిక కోడ్లో ఉన్న ప్రాముఖ్యతను ఆయన వివరించారు."ఇటీవల కాలంలో అత్యంత ముఖ్యమైన సంస్కరణల్లో ఇది ఒకటి. ఈ నూతన కోడ్లు అమల్లోకి రావడం వల్ల కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా శాశ్వత ఉద్యోగుల మాదిరిగానే వెసులుబాటు పొందుతారు. అంతేకాకుండా పర్మినెంట్ ఉద్యోగుల వలే సెలవులు, వేతనాలు, భద్రతా హక్కులు, సెక్యూరిటీ వంటి ప్రయోజనాలు లభిస్తాయి. కాంట్రాక్ట్ ఉద్యోగులను ఏ రంగంలోనైనా, ఎంతమందినైనా నియమించుకునే అవకాశం ఉంది. దీంతో వారికి మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు ఈ సంస్కరణలు ఎంతో ఉపయోగపడుతాయి" అని ఆయన స్పష్టం చేశారు.

**మోదీ ప్రభుత్వ హయాంలోనే కీలకమైన సంస్కరణలు :** మోదీ ప్రభుత్వ హయాంలో జరిగిన సంస్కరణల్లో ఇది అత్యంత కీలకమైనదిగా రాజీవ్ అభివర్ణించారు. 'ఇవి కేవలం 29 చట్టాలను ఏకీకృతం చేయడమే కాదు. సులభమైన, పారదర్శకమైన, టెక్నాలజీ ఆధారిత వ్యవస్థ' అని తెలిపారు. ఇవి కార్మిక సంక్షేమాన్ని పెంపొందించడంలో, పెట్టుబడులు ఆకర్షించడంలో ఈ సంస్కరణలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

అదే విధంగా ఈ నూతన కోడ్లు ఉద్యోగ నియామక ప్రక్రియలో మార్పులు తీసుకొచ్చాయన్నారు. అపాయింట్మెంట్ లెటర్ తప్పనిసరి చేయడం, కనీస వేతనం నిర్ధరించడం, వేతనాలు సమయానికి చెల్లించడం, ఎక్కువ పనిగంటలకు తగిన వేతనం, సామాజిక భద్రత, మెరుగైన సౌకర్యాలు వంటి అనేక కార్మిక అనుకూలమైన సంస్కరణలను ఈ కొత్త నిబంధనల్లో పొందుపర్చినట్లు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం 2019 నుంచి 2020 మధ్య ఆమోదించిన నాలుగు కార్మిక కోడ్లు– వేతనాలు కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని ప్రదేశంలో పరిస్థితుల కోడ్ 2020, ఇప్పుడు అధికారికంగా అమల్లోకి వచ్చాయి. ఈ నాలుగు కోడ్లు పాత 29 కార్మిక చట్టాల స్థానంలో భర్తీ అయ్యాయి.

**కోడ్స్లో మహిళలకు ప్రత్యేక రక్షణ! :** కొత్త కార్మిక నిబంధనలు మహిళా ఉద్యోగులకు ప్రత్యేక రక్షణలు కల్పిస్తున్నాయి. ఇందులో మహిళలు ఎక్కువ గంటలు పనిచేసే వెసులుబాటు ఉంది. అయితే వారి భద్రత, రవాణా బాధ్యత మాత్రం సంబంధిత సంస్థలే చూసుకుంటాయి.

50 మందికి పైగా ఉద్యోగులు ఉన్న చోట మాత్రం క్రెచ్ సౌకర్యం తప్పనిసరి. అలాగే రాష్ట్ర జాతీయ లేబర్ బోర్డుల్లో 33% మహిళలు ఉండాల్సి ఉంటుంది. ప్రసూతి సెలవుల తర్వాత ఇంటి నుంచి పనిచేసే అవకాశాన్ని కూడా చట్టబద్ధం చేశారు.

# 41 మంది మావోయిస్టులు సరెండర్

## అందులో హిడ్మా అనుచరులే ఎక్కువ




రయ్పూర్ : ఛత్తీస్గఢ్లో పెద్దఎత్తున మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. తాజాగా 12 మంది మహిళలు సహా మొత్తం 41 మంది మావోయిస్టులు బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 32 మంది నక్సల్స్పై కోటి 19లక్షల రూపాయల రివార్డు ఉంది. వీరిలో కొందరికి ఇటీవల మరణించిన మోస్ట్ వాటెండ్ మావోయిస్టు మాద్వి హిడ్మాతో సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస విధానం నచ్చటం వల్లే లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ వెల్లడించారు. లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో 39 మంది దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ-గరియాబంద్-నౌపాడ డివిజన్లకు చెందినవారు అని ఎస్పీ వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ సాయంగా 50 వేల రూపాయల చొప్పున అందించినట్లు చెప్పిన ఎస్పీ మిగతా మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పుణ మార్గెమ్ విధానం వల్ల భద్రతో పాటు గౌరవం పెరుగుతుంది. డీఆర్జీ, నక్సల్ సెల్, ఎస్టీఎఫ్ సహా పలు కోబ్రా, సీఆర్పీఎఫ్ బెటాలియన్లు మావోయిస్టుల లొంగుబాటులో కీలక పాత్ర పోషించాయి. లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ-గరియాబంద్-నౌపాడ డివిజన్లకు చెందిన వారు ఉన్నారు. ఐదుగురు పీఎల్జీఏ మొదటి బెటాలియన్ కమిటి సభ్యులు, ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, నలుగురు మిలిటరీ ప్లాటూన్ కమాండర్లు, ఒకరు డిప్యూటీ కమాండర్, ఆరుగురు మిలిటరీ ప్లాటూన్ సభ్యులు, జనతా సర్కార్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు ఉన్నారు.

# సైన్యంలో కొరత దేనికి ఉంది?

● ఏటా లక్ష మంది 'అగ్నివీర్'లను తీసుకోనున్నారా? ● ఇప్పటికే ప్రతి ఏడాది 45 వేల నుంచి 50 వేల మంది సైన్యంలో చేరిక



త్రివిధ దళాల్లో బలగాల కొరతను భర్తీ చేసేందుకు రానున్న రోజుల్లో నియామకాలను పెంచే యోచనలో భారత సైన్యం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రతి ఏడాది 45 వేల నుంచి 50 వేల మందిని నియమించుకుంటుండగా.. ఈ సంఖ్యను లక్షకు పెంచే ఆలోచనలో ఉన్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. కరోనా మహమ్మారి సమయంలో రెండేళ్ల పాటు నియామకాలు నిలిపివేయడమే ఈ కొరతకు కారణంగా తెలుస్తోంది. కరోనా సమయంలో 2020, 2021లో రెండేళ్లపాటు సైన్యంలో నియామకాలు నిలిచిపోయాయి. అదే సమయంలో ఏడాదికి 60వేల నుంచి 65 వేల మంది సైనికులు పదవీవిరమణ చేశారు. ఆ తర్వాత (నాలుగేళ్ల సమయానికి) 2022లో అగ్నిపథ్ పథకం ప్రారంభమైంది. భారీ స్థాయిలో నియామకాలు చేపట్టేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. ఆ ఏడాది త్రివిధ దళాల్లో దాదాపు 46వేల ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేసింది.

**'గాజు పెట్టె'లో రాజ్యాంగ అసలు ప్రతులు.. ఎందుకంటే!**

కేంద్ర ప్రభుత్వం గతంలో వెల్లడించిన వివరాలను పరిశీలిస్తే 2023లోనే త్రివిద దళాల్లో 1.55లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సైన్యంలో ఏటా పదవీ విరమణలకు, నియామకాలకు మధ్య వ్యత్యాసం ఉండటంతో భారీ స్థాయిలో ఖాళీలు ఏర్పడుతున్నట్లు సమాచారం.

ఇటీవల ఏడాదికి దాదాపు 20 నుంచి 25 వేల ఖాళీలు ఉంటుండడంతో ప్రస్తుతానికి 1.8లక్ష ఖాళీలు ఏర్పడినట్లు అంచనా. ఓ జాతీయ మీడియా కథనం ప్రకారం అగ్నిపథ్ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 1.75లక్షల మంది అగ్నివీరులను నియమించుకున్నట్లు తెలిసింది. అయితే, అగ్నివీరుల (Agniveer) నాలుగేళ్ల వ్యవధి వచ్చే ఏడాదితో పూర్తి కానుంది. వీరిలో అనేక మందితోపాటు రెగ్యులర్ సైనికులు కూడా పదవీవిరమణ చేయాల్సి రానుండడంతో రానున్న రోజుల్లో ఖాళీలు భారీగా పెరుగుతాయి. ఈ నేపథ్యంలో వీటిని భర్తీ చేసేందుకు ఏడాదికి లక్ష మంది అగ్నివీరులను నియమించుకోవాలని భారత సైన్యం యోచిస్తున్నట్లు సమాచారం. శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులను దృష్టిలో ఉంచుకొని ఈ అదనపు నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# అతిపెద్ద రాజ్యాంగం భారతదేశానిది

● తెలుగు సహా.. 9 భాషల్లో రాజ్యాంగం ● తెలుగు, మరాఠీ, నేపాలి, పంజాబ్, బోడో, కాశ్మీరి, ఒడియా, అస్సామీ, మలయాళం భాషల్లో




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్న్యూస్ వచ్చింది. ఇప్పుడు రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు సులువుగా అర్థం చేసుకునే రోజు వచ్చింది. తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగాన్ని తొమ్మిది భాషలలో డిజిటల్గా విడుదల చేశారు. తెలుగు భాష సహా.. మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, ఒడియా, అస్సామీ, మలయాళంలో రాజ్యాంగాన్ని అనువాదించారు. బుధవారం మొత్తం దేశం రాజ్యాంగ నిర్మాతలకు గౌరవం ఇచ్చే రోజు అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారతదేశానిది. ఇందులో 26 భాగాలు, 12 షెడ్యూళ్లు 448 అధికకరణలు ఉన్నాయి. రాజ్యాంగం ఇంగ్లీషు ప్రతిలో దాదాపు 1,17,369 పదాలున్నాయి. ఇంగ్లీషు, హిందీ రెండు కాపీలు చేతితోనే రాశారు. హిందీ, ఇంగ్లీషులో రాసిన రాజ్యాంగం అసలు కాపీలు హీలియంతో నింపిన ప్రత్యేకమైన కేసుల్లో పార్లమెంటు లైబ్రరీలో భద్రపరిచారు. రాజ్యాంగ ప్రతులను ప్రేమ్ బిహరీ నారాయణ్ అనే వ్యక్తి ఇటాలిక్ శైలిలో అందంగా రాశారు. భారత రాజ్యాంగం అధికారికంగా అమల్లోకి వచ్చింది 1950 జనవరి 26 అన్న విషయం అందరికి తెలుసు. అయితే 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా పరిగణిస్తారు. 1950 జనవరి 26 ఉదయం 10:18 గంటలకు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత గణతంత్ర రాజ్యంగా అవతరించింది భారత్. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సమయంలో దాదాపు 283 రాజ్యాంగసభ సభ్యులు సంతకం చేసారు. అదే సమయంలో స్వతంత్ర భారత్కు తొలి న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వ్యవహరించారు. 1955లో జనవరి 26న తొలిసారి గణతంత్ర పరేడ్ నిర్వహించారు.

# కర్ణాటకలో 'సీఎం' ఎవరనేది త్వరలో నిర్ణయిస్తాం

● కర్ణాటక సంక్షోభాన్ని నిలువరించే ప్రయత్నం జరుగుతోంది
● నేను, సోనియా, రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం
● ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ : కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య ఉన్న టగ్-ఆఫ్-వార్ త్వరలోనే పరిష్కారమవుతుందని చెప్పారు. 'సోనియా, రాహుల్ గాంధీ, తాను కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తాం' అని ఖర్గే స్పష్టం చేశారు. కాగా, రానున్న 48 గంటల్లో రాహుల్-ఖర్గేల సమావేశం జరగనుందని, ఆ తర్వాత, బహుశా శుక్రవారం సిద్ధరామయ్య, డీకేఎస్లను దిల్లీకి పిలిపించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**రంగంలోకి రాహుల్ గాంధీ :** కర్ణాటక ముఖ్యమంత్రి సీటు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ల మధ్య కొన్నాళ్లుగా టగ్-ఆఫ్-వార్ కొనసాగుతోంది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ, ఈ సమస్యను పరిష్కరించేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. 'వేచి ఉండండి. నేను మీకు కాల్ చేస్తా' డీకే శివకుమార్కు ఓ మెసేజ్ పెట్టారు. దీనితో కర్ణాటక రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే డీకే శివకుమార్ మరోసారి దిల్లీకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని కలిసేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి సీటు విషయంగా, డీకే శివకుమార్ మంగళవారం అర్ధరాత్రి పీడబ్ల్యూడీ మంత్రి సతీష్ జార్కిహొళితో సమావేశం అయినట్లు సమాచారం. రహస్య ప్రాంతంలో వీరి భేటీ జరిగినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. ఇరువురి మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఇది జరిగినట్లు తెలుస్తోంది. నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వెలువడుతున్న వేళ, వీరిద్దరి రహస్య సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

**డిసెంబరు 1లోపే సీఎం మార్పు! :** కర్ణాటకలో సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. డిసెంబరు 1న పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి హైకమాండ్ నాయకత్వ మార్పుపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. దీనిపై చర్చించేందుకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు త్వరలోనే భేటీ అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి నెల వరకు యథాస్థితిని కొనసాగించాలని, మంత్రివర్గ విస్తరణ కోసం సిద్ధరామయ్య వర్గం పట్టుపడుతోంది. అయితే, డీకే శివకుమార్కు సీఎం పదవి కట్టబెట్టాల్సిందని ఆయన మద్దతుదారులు ఒత్తిడి చేస్తున్నారు. మరి దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

**ఎందుకీ రగడ :** 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ సమయంలో మొదటి రెండున్నర సంవత్సరాలు సిద్ధరామయ్య, తరువాతి రెండున్నర సంవత్సరాలు డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా ఉండాలని ఒప్పందం చేసుకున్నారు. వాస్తవానికి ఈ ఒప్పందం ప్రకారం ఈ నవంబర్ 20తో సిద్ధరామయ్యకు ఇచ్చిన గడువు ముగిసింది. కానీ సీఎం పీఠం వదులుకోవడానికి సిద్ధరామయ్య సిద్ధంగా లేరు. దీనితో డీకే వర్గం సీఎం పీఠాన్ని శివకుమార్కు అప్పగించాలని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తోంది.

# శత్రువుల కుట్రలను మనం ఛేదిస్తాం

● పాక్ సైన్యం 'ప్రొఫెషనలిజం'తో గ్లోబల్ స్టేచర్ను పెంచుకుంది
● పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ ప్రగల్భాలు



పెంఆవర్ : మే నెలలో భారత్తో జరిగిన ఘర్షణలో తమ సాయుధ దళాలు 'వృత్తి నైపుణ్యాన్ని' ప్రదర్శించాయని పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ పేర్కొన్నారు. దీనితో తమ పాకిస్థాన్ గ్లోబల్ స్టేచర్ పెరిగిందని ప్రగల్భాలు పలికారు. రావల్పిండిలోని జనరల్ హెడ్ క్వార్టర్స్లో బుధవారం నిర్వహించిన 'నేషనల్ సెక్యూరిటీ వర్క్షాప్ 27'లో మునీర్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వర్క్షాప్లో పాల్గొన్నవారికి, పాకిస్థాన్ ప్రాంతీయ, అంతర్గత భద్రత గురించి, ప్రస్తుత జాతీయ భద్రత గురించి సమగ్రమైన బ్రీఫింగ్ ఇచ్చినట్లు పాక్ ఆర్మీ మీడియా విభాగం ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్ల్ తెలిపింది. ఈ బ్రీఫింగ్ తరువాత వారితో అసిమ్ మునీర్ స్వయంగా మాట్లాడారని పేర్కొంది."భారత్తో జరిగిన 'మార్కా-ఇ-హక్' (ధర్మ యుద్ధం)లో మన సాయుధ దళాలు చూపిన వృత్తి నైపుణ్యం, సంకల్పం, నిబద్ధత పాకిస్థాన్ స్టేచర్ను పెంచాయి. అని పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్- అసిమ్ మునీర్, అన్నారు. అసిమ్ మునీర్ ఈ సందర్భంగా ప్రపంచ రాజకీయ సమస్యలు, సరిహద్దు ఉగ్రవాదం, హైబ్రిడ్ ముప్పుల గురించి గురించి కూడా మాట్లాడారు. ఉగ్రవాదానికి బయట నుంచి మద్దతు లభిస్తుండడం, సమాచార యుద్ధం లాంటి సవాళ్లు ఉన్నప్పటికీ, పాక్ సాయుధ బలగాలు, నిఘా సంస్థలు, చట్ట సంస్థలు అచంచలమైన వృత్తి నైపుణ్యాలను, సంకల్పాన్ని ప్రదర్శించాయని ఆయన నొక్కి చెప్పారు.

**సగం ప్రపంచం నాశనం చేస్తాం :** మునీర్ వంకర కూతలు కూయడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ ఆయన భారత్పై తన అక్కసు వెళ్లగక్కారు. భారత్ నుంచి ముప్పు ఎదురైతే తమ దేశం సగం ప్రపంచాన్ని నాశనం చేస్తుందని మునీర్ హెచ్చరించారు. తమది ఒక అణ్వస్త్ర దేశమని, తాము పతనమవుతామని అనిపిస్తే తమతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామని అన్నారు.

**భారత్ కాళ్లబేరానికి వచ్చిన పాక్ :** పాక్ ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్లోని పహల్గాంలోకి చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా దాడులు చేసి 26 మంది పౌరులను బలిగొన్నారు. దీనికి ప్రతీకారంగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి, పాక్, పీఓకేల్లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అనేక మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీనితో మే 10న భారత్ సైనిక చర్యలను ఆపేసింది. అయితే భారత్ చేసిన దాడుల్లో అమెరికాకు చెందిన ఎఫ్-16 జెట్ సహా కనీసం డజను పాక్ సైనిక విమానాలు ధ్వంసమయ్యాయి లేదా దెబ్బతిన్నాయని భారత ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తెలిపారు.



కుంతా కింక:
"మనిషి విలువ, అతను ఏది పొందాడన్నదిలో కాదు౹ ఏది పంచాడన్నదిలో ఉంటుంది."



పీ.వి. నరసింహా రావు:
"ఒక నిర్ణయం దేశ భవిష్యత్తును మార్చగలదంటే, ఆలోచన మరింత బాధ్యతగా ఉండాలి."



గురజాడ అప్పారావు:
"మనిషి మంచితనం అతని మాటలతో కాదు౹ అతని పనులతో వెలుగుతుంది."

# బీసీలకు మంత్రి కోమటిరెడ్డి మోకాలడ్డు

● బీసీలకు పదవి అడ్డుకోవడంపై సర్వత్రా నిరసన ● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, పార్టీ పదవులు ఇస్తే అడ్డుకోవడమా ● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నేతలు ● బీసీ నేతను అడ్డుకుంటున్న రెడ్డి మంత్రి ● నల్గొండ జిల్లాలో బీసీ నేతను డిసిసి అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి ● ఏఐసీసీ, సీఎం, టీపీసీసీ అధ్యక్షులకు లేఖ రాసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ● పున్న కైలాష్ నేతకు మద్దతిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు ● పున్న కైలాష్ తెలంగాణ ఉద్యమ నేత





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు బీసీ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న పరిస్థితుల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి బీసీ నేతకు పదవి ఇవ్వద్దన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ డిసిసి అధ్యక్ష పదవులను ప్రకటించింది. ఇందులో భాగంగా నల్గొండ డిసిసి అధ్యక్షునిగా బీసీ పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమకారుడు పున్న కైలాష్ నేతను నియమించారు. డీసీసీ అధ్యక్షుడిగా పున్న కైలాష్ నేత నరికాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. డీసీసీ బాధ్యతల నుంచి కైలాసంను తప్పించి, సమర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడిగా తాజాగా నియమితులైన కైలాష్ తనను, తన కుటుంబ సభ్యులను అవమానించే రీతిలో అకారణంగా దుర్భాషలాడిన వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని వెంకటరెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా పున్న కైలాష్ నేత నరికాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు.

డీసీసీ బాధ్యతల నుంచి కైలాసంను తప్పించి, సమర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడిగా తాజాగా నియమితులైన పున్న కైలాష్ నేతను తప్పించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు లేఖలు రాశారు.

ఆ వీడియోలను, తాను సమాచారాన్ని సైతం పెన్‌డ్రైవ్ ల ద్వారా అందజేశారు. కైలాష్ గతంలో తనను ఇలాగే దూషించినా తాను ఏమీ అనలేదని, ఇప్పుడు బాధ్యత కలిగిన పదవిలోకి వచ్చిన తర్వాత కూడా అసభ్యకర పదజాలంతో ఉన్న వీడియోలను వైరల్ చేయించడం తనకు ఆవేదన కలిగించిందని వెంకటరెడ్డి పేర్కొన్నారు. డీసీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. కైలాష్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అతడిని డీసీసీ అధ్యక్ష పదవి నుంచి తప్పించి, సమర్థులకు అవకాశం ఇవ్వాలని సీఎంకు రాసిన లేఖలో కోరారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ ఎవరిపైనా వ్యక్తిగతంగా కక్ష సాధింపు ధోరణికి పాల్పడలేదని, అయినప్పటికీ, ఒక పర్యాయం ఎంపీగా గెలిచానని, తెలంగాణ కోసం నాడు మంత్రి పదవిని త్యజించానని పేర్కొన్నారు. మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ వెంకటరెడ్డి ఈ అంశాన్ని ప్రస్తావించి ఆవేదన వ్యక్తం చేయగా సీఎం, ఇతర మంత్రులు సముదాయించినట్లు తెలిసింది. కాగా, మంత్రి ఫిర్యాదును సీఎం, పీసీసీ చీఫ్ సీరియస్‌గా తీసుకున్నట్లు కాంగ్రెస్ నేతలు చెబు తున్నారు. డీసీసీ బాధ్యతల విషయంలో ఏం చేయాలనే అంశంపై జిల్లా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని స్థానికంగా చర్చ సాగుతోంది. పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన సందర్భంలో డీసీసీ అధ్యక్ష వ్యవహారంపై రాజకీయ రచ్చ రేగడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మంత్రి వెంకటరెడ్డి స్వయంగా ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై మాట్లాడేందుకు, ప్రస్తావించేందుకు ఇతర నేతలెవరూ సుముఖత చూప లేదు. సీఎం, పార్టీ అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుందని పేర్కొంటున్నారు. ఈ విషయమై కైలాష్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా తాను మంగళవారం ఉదయం మంత్రి వెంకటరెడ్డిని కలిసి క్షమాపణ కోరానని తెలిపారు. పెద్ద మనసుతో తనను క్షమించాలని, నల్లగొండ జిల్లాలో ఆయన సూచనలు, సలహాల మేరకు పనిచేస్తానని తెలిపానని చెప్పారు.

**బీసీ నేతలు రాహుల్ గాంధీకి ఉన్న కైలాష్ ను అనుకూలంగా ఉత్తరాలు :**

పున్న కైలాష్ నేత పై కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ఫిర్యాదు పై రాహుల్ గాంధీకి వెంకన్న నేత రాసిన లేఖ తెలుగు అనువాదం చేసి స్థానిక మీడియాలో సైతం ప్రచారం జరుగుతుంది. అయితే రాహుల్ గాంధీకి, పున్న కైలాష్ నేత నియామకాన్ని గౌరవించి బీసీ హక్కులను కాపాడండి ః రాజ్యాంగ విలువలను గౌరవం ఇవ్వండి అంటూ ఎనిసి అధ్యక్ష పదవిలో రాహుల్ గాంధీకి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలందరికీ చేరవేయడానికి మీరు రాజ్యాంగ పుస్తకంతో దేశవ్యాప్తంగా పయనిస్తూ కొత్త తరం యువతకు స్ఫూర్తినిచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ భారత్ జోడో యాత్ర మిమ్మల్ని ప్రజలకు మరింత చేరువ చేసింది. "జోడో, నాట్ తోడో" అనే మీ సందేశం ఏకత, సమానత్వం, న్యాయం కోసం ప్రతి భారతీయుని హృదయంలో నిలిచిపోయింది అని పేర్కొన్నారు. తెలంగాణ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక నాయకత్వంపై సందేహాలు ఉన్నప్పటికీ, బీసీ వర్గాలు మీపై ఉన్న నమ్మకం, మీ నిజాయితీ, మీ సామాజిక న్యాయపట్ల కట్టుబాటు ఆధారంగా కాంగ్రెస్‌కు ఘన విజయాన్ని అందించాయి. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీసీ ఓట్లు కాంగ్రెస్ విజయాన్ని నిర్ణయించాయి.

**తెలంగాణలో బీసీ వర్గాల్లో తీవ్రమైన ఆందోళనలకు దారి తీస్తున్నాయి:**

జీ.ఓ. 46 కారణంగా బీసీ రాజకీయ అవకాశాలు కోల్పోయారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో కేవలం 17% రిజర్వేషన్ మాత్రమే ఇవ్వడం అన్యాయం. బీసీ వర్గాలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహంతో ఉన్నాయి. పార్టీలో బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలన్న మీ పట్టుదలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పద్మశాలి (బీసీ) వర్గానికి చెందిన లిప్పన్న కైలాష్ నేతని నియామకం బీసీల్లో అపారమైన ఉత్సాహాన్ని రేపింది. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో బీసీ జనాభా అత్యధికంగా ఉంది. ఉస్మానియా యూనివర్శిటీ జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక సభ్యుడు. ఆయనతో కలిసి పోరాడిన అనేక మంది విద్యార్థి నాయకులు టీఆర్ఎస్ లోకి వెళ్లి ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లుగా ఎదిగినప్పటికీ తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ వద్దే నిలబడిన నాయకుడు. గత పది సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు, ఒత్తిడులు ఎదురైనా, కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారు. ఆయన త్యాగం, నిబద్ధతకు సరైన గౌరవం ఇవ్వడం పార్టీ బాధ్యత. కానీ ఇంత గొప్ప బీసీ నాయకుడిని రాజకీయ ప్రేరేపిత పోలీసు ఫిర్యాదు ఆధారంగా పదవి నుంచి తొలగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేఖ రాయడం బీసీ నాయకత్వానికి అవమానమే కాకుండా మీ నిర్ణయాన్ని, మీ నాయకత్వాన్ని అగౌరవపరిచే చర్య. ఇలాంటి చర్యలు బీసీల్లో కాంగ్రెస్ పట్ల, మీ నాయకత్వం పట్ల ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయడమే.

**అందువల్ల, మేము వినయపూర్వకంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాము:**

బీసీ నాయకుల గౌరవం, హక్కులను రక్షించేందుకు వెంటనే జోక్యం చేసి, అన్యాయాన్ని ఆపండి, పార్టీ అంతర్గతంగా సామాజిక న్యాయాన్ని బలపరిచే మీ నిర్ణయాలపై ??ధంగా నిలబడండి. పంచాయితీ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు న్యాయమైన వాటా కల్పించండి. బీసీలకు మీరు అండగా నిలబడితే వారు కాంగ్రెస్‌పై ఉంచుకున్న విశ్వాసం మరింత బలపడుతుంది. మీ సమయోచిత చర్య సమానత్వం, న్యాయం, గౌరవం వంటి రాజ్యాంగ విలువలకు కాంగ్రెస్ నిజంగా కట్టుబడి ఉందని దేశానికి తెలియజేస్తుంది. మీ సానుకూల నిర్ణయం కోసం బీసీ వర్గాలు ఆశతో ఎదురుచూస్తున్నాయని బీసీ నేత, చేనేత దినోత్సవ రూపకర్త యర్రమాద వెంకన్న నేత నిజాయితీ నేత రాహుల్ గాంధీకి లేఖ రాశారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు బీసీ ఉద్యమం మరోవైపు బీసీ నేతలకు పదవులు ఇస్తే తొలగించాలని ఫిర్యాదు చేయడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది విశేషం.

## కామారెడ్డి డిక్లరేషన్ ఎక్కడికి పోయింది

● కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రకులాలకే పెద్ద పీట
● ఇది రేవంత్ రెడ్డి నైజం ● రాహుల్ వాగ్దానం నీటి మూటేనా?
● 22శాతం రిజర్వుషన్లు దేనికి సంకేతం
● బీసీలు సర్పంచులు, వార్డు మెంబర్లు కూడా కావద్దా




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో బీసీలకు హామీ ఇచ్చిన రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గడం సిగ్గుచేటు చర్య అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యానగర్‌లో బీసీ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చేపట్టిన దీక్షకు వివిధ వర్గాల నుంచి విస్తృత మద్దతు లభించింది.

అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ"పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టంగా హామీ ఇచ్చి ఇప్పుడు వెనక్కి తగ్గడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసలైన స్వభావాన్ని బయటపెడుతోంది. బీసీలపై ప్రేమ ఉన్నట్టు నటిస్తూ దొంగ హామీలు ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టే రోజులు దగ్గరపడ్డాయి. 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేస్తున్నారు" అని ఘాటుగా విమర్శించారు. "ఇకపై వాడివేడిగా బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం. ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి బీసీ సత్తా ఏంటో తెలుసుకునే సమయం ఆసన్నమైంది" అని ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. ఈ ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపిన బీసీ నేతలు ఎంపీ ఆర్ కృష్ణయ్య, మాజీ స్పీకర్ మధుసూదనచారి, సినీ డైరక్టర్ ఆర్ నారాయణ మూర్తి, వకులభరణం, గుజ్జ సత్యం, డా. ర్యాగ అరుణ్, నీలం వెంకటేష్, అనంతయ్య, రాజేందర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# బీసీ ద్రోహులు కాంగ్రెస్, బిజెపిలు

● బీసీలను నమ్మించి నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్, బిజెపిలదే ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను నిట్ట నిలువున తగ్గించి బీసీ లను రాజకీయ సమాధి చేయాలని కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుట్రలు చేస్తున్నాయని, వారి కుట్రల ఫలితమే 60 శాతం ఉన్న బీసీలకు 17 శాతం రిజర్వేషన్లు దక్కయని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈనెల 30వ తేదీన హైదరాబాదులో జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభ కు సంబంధించిన వాల్ పోస్టర్ ను బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ కో చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ లతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 42% రిజర్వేషన్లు దేవుడెరుగు గానీ, కనీసం గతంలో 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల కంటే ఇప్పుడు జరిగే సర్పంచ్ ఎన్నికలలో నిట్ట నిలువునా తగ్గించడం చాలా అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ విధానం పేరుతో బీసీలను తడి గుడ్డతో గొంతు కోసిందని, 42% అమలు చేసి ఉంటే 5300 సర్పంచ్ స్థానాలు బీసీలకు దక్కేవని, 17% బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం మూలంగా కేవలం 2176 సర్పంచ్ స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించారని, మూడు వేల కు పైగా బీసీలు సర్పంచ్ స్థానాల కు గండి కొట్టారని, బీసీలకు రావాల్సిన రిజర్వు స్థానాలను జనరల్ స్థానాలకు కేటాయించి తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల రాజ్యాన్ని గ్రామస్థాయి నుండి తీసుకురావాలని కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో 30 మండలాలలో ఒక్క గ్రామపంచాయతీ బీసీకి రిజర్వు కాలేదని, 80 మండలాలలో ఒకటి రెండు మాత్రమే రిజర్వ్ అయ్యాయని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 471 గ్రామపంచాయతీలకు ఒక్క గ్రామ పంచాయతీ కూడా బీసీలకు రిజర్వ్ చేయలేద న్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఏడు జిల్లాల్లో 10 శాతం లోపు బీసీ రిజర్వేషన్లు, పది జిల్లాల్లో 20 శాతం లోపు రిజర్వేషన్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఇష్టానుసారంగా ఎలాంటి శాస్త్రీయమైన ఆధారాలు లేకుండా బీసీ రిజర్వేషన్లు కేటాయించి బీసీలను పచ్చి మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఈనెల 17న సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీలకు చట్టపరంగా కాకుండా పార్టీపరంగా 42 శాతం కేటాయిస్తామని, ఇంకొక మారు 60 శాతం ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్, వారు ప్రకటించి నేటి వరకు 9 రోజులు గడిచిన రేపటినుండి (ఈరోజు నుండి) గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ లు వేస్తున్నప్పటికీ నేటికీ అతిగతి లేకపోవడం వీసులను మరోసారి మోసం చేస్తున్నాడా అనడానికి ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజెపి బీసీల పట్ల వ్యతిరేక వైఖరి మూలంగానే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు చారిత్రాత్మకంగా తీరని అన్యాయం జరుగుతుందని, దీనిని సరిదిద్దాల్సిన కాంగ్రెస్ బిజెపి పార్టీలు పార్టీ పరంగా ఇస్తామని మోసం చేస్తూ బీసీలకు రెండు పార్టీలు ద్రోహులుగా మారారని ఆయన మండిపడ్డారు. బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు స్పందించకపోవడం చాలా విచారకరమన్నారు బీసీలకు జరుగుతున్న అన్యాయం జీర్ణించుకోలేకే ఈరోజు బీసీ శ్రేణులు గాంధీభవనం ముట్టడించాయని, రేపు మాకు బిజెపి కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల షెడ్యూల్ తో సంబంధం లేకుండా బీసీ జేఏసీ ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు తీవ్రతరం చేస్తామని అందులో భాగంగానే ఈ నెల 30వ తేదీన చలో హైదరాబాద్ పేరుతో ఇంద్ర పార్క్ వద్ద బీసీల రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహిస్తామని, డిసెంబర్ 8 9వ తేదీలో ఢిల్లీలో పార్లమెంట్ను ముట్టడిస్తామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గా పెరికే సురేష్ ను నియమిస్తూ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణలు ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా, బీసీ జేఏసీ కో చైర్మన్ శేఖర్ సగర, జాజుల లింగం గౌడ్, వేముల రామకృష్ణ, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, తారకేశ్వరి, సమతా యాదవ్, గౌతమి, వరికుప్పల మధు, గూడూరు భాస్కర్, వెంకటేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ గౌడ్, ఇంద్రం రజక, కొప్పుల చందు, పద్మావతి, బండి గారి రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం

● ఘనంగా దళిత బహుజన పార్టీ ఆవిర్భావ దినోత్సవం
● పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమరి కృష్ణ స్వరూప్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో.. 76 వ భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శన చేయడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి. కృష్ణ స్వరూప్ అంబేద్కర్ విగ్రహం నకు పూల మాల తో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ గారి నాయకత్వం లో రెండు సంసరాల. పదకొండు నెలలు. పెద్దఎనిమిది రోజులు శ్రమించి భారత రాజ్యాంగం ను రూపొందించారని.. ఆధునిక భారతావని కి రాజ్యాంగం ద్వారా ఈ దేశంలో ని పౌర సమాజానికి ప్రపంచం లోనే గొప్ప సామాజిక న్యాయ రాజ్యాంగం ను అందించారాని.. ఈ లాంటి సమత రాజ్యాంగం ను.. ప్రజాస్వామ్యం. రిపబ్లిక్.లౌకిక వ్యవస్థ లను ధ్వంసం చేయడానికి మోడీషా. రేవంత్ రెడ్డి సర్కార్‌లు కుట్రలు చేసారన్నారు మనువాదుల పాలకుల నుండి డాక్టర్. అంబేద్కర్ రాజ్యాంగంను రక్షించికోకపోతే.. సామాజిక బానిసత్వం తప్పదన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దోపిడీ మాఫియా పాలకుల పైన దళిత బహుజన ప్రజలు తిరుగుబాటు చేయకపోతే బౌషత్ లేదన్నారు.ఈ కార్యక్రమం లో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్. వి. ఎల్. రాజు. మహిళా విభాగం అధ్యక్షురాలు రోజలీలా. రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు. దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ ఇటికాల. గణేష్. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్. ఎస్సి.. ఎస్టీ. అడ్వకేట్ స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. మోహన్ రావు. మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా. దేవేందర్. పార్టీ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిపర్తి. సుబ్బారావు.నాయకులు చందు. మహేష్. చంద్ర శేఖర్. మధు తదితరులు పాల్గొన్నారు.

# చేపలను విరివిగా వినియోగిద్దాం

● నాంపల్లిలో గగన్ విహార్ కాంప్లెక్స్ వద్ద ఫిష్ క్యాంటీన్ ప్రారంభించిన ఎంపీ చామల, అనిల్ కుమార్ యాదవ్
● పాల్గొన్న ఫిషరీస్ చైర్మన్ మెట్టు మెట్టు సాయికుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : చేపల వాడకాన్ని ప్రజల వద్దకు తీసుకురావాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని ఈ విధంగా ఫిష్ క్యాంటీన్ రూపంలో తీసుకువచ్చామని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , తెలంగాణ ఫిషరీస్ డెవలప్‌మెంట్ చైర్మన్ మెట్టు సాయికుమార్ , జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి లు అన్నారు. ఈ మేరకు తెలంగాణ ఫిష్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా రెండవ ఫిష్ క్యాంటీన్ ప్రారంభించు కున్నామని తెలిపారు. మొదటి క్యాంటీన్ మత్స్యశాఖ ప్రధాన కార్యాలయం మాసబ్ ట్యాంక్ ప్రక్కన ఉండగా, ఇప్పుడు నాంపల్లి గగన్ విహార్ కాంప్లెక్స్ మెట్రో పిల్లర్ 1300 వద్ద ఈ యొక్క ఫిష్ క్యాంటీన్ బుధవారం నాడు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి నేతృత్వంలో లాంఛనంగా ప్రారంభోత్సవం చేశామన్నారు. రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ క్యాంటిన్‌లో తాను కొన్ని ఫిష్ ఐటమ్స్ ను రుచి చూశానని, చాలా టెస్ట్ గా ఉన్నాయన్నారు. ప్రతిరోజు ఇదే విధమైన రుచితో ప్రజల కు అందిస్తే మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. అలాగే ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే పలువురు డాక్టర్ల సలహాల మేరకు వారానికి ఒకసారి ఫిష్ తీసుకోవాలని సూచనల మేరకు ఫిష్ వాడకాన్నివినియోగిస్తునే అటు ప్రజల వద్దకు విరివిగా తీసుకురావాలనే మా ప్రభుత్వ ప్రయత్నం చేస్తోందన్నారు. అది కూడా ఇలా ఫిష్ క్యాంటీన్ల రూపంలో అమలు చేస్తున్నామని, ఇటు నిరుద్యోగులకు ఇది ఆర్థికంగా చక్కటి అవకాశం కూడానన్నారు. ఇలాగే క్యాంటీన్ పెట్టుకోవాలని అనుకునే యువత , నిరుద్యోగులు ముందుకు రావాలని వారికి మా మత్స్యశాఖ తరపున తగినంత సహయ సహకారాలు అందజేస్తామని తెలియ చేశారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేపల విక్రయాన్ని విరివిగా చేపట్టాలని నిర్ణయించిందని, దీని దృష్ట్యా తాము కూడా చేపల ఆహారదారులకు కోసం ఫిష్ క్యాంటీన్లను నగరంలో పెంచుకోవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇది రెండో క్యాంటిన్ అని త్వరలో మరిన్ని క్యాంటీన్‌లను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని, ఆ విధంగా చేపల వాడకాన్ని ప్రజల వద్దకు తీసుకు వెళ్తామన్నారు. ఇప్పటికే తెలంగాణ ఫిషరీస్ డెవలప్‌మెంట్ చైర్మన్ మెట్టు సాయికుమార్ సూచనల మేరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఈ విధంగా ఫిష్ క్యాంటీన్ రూపంలో తీసుకువచ్చామన్నారు.

## హస్తకళలకు ఆదరణ కల్పిద్దాం

● 'దస్తకర్ హైదరాబాద్ బజార్' ప్రారంభంలో జయేష్ రంజన్
● డిసెంబర్ 2వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ఎక్స్‌పో



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హస్తకళలకు ఎంతో ప్రసిద్ధి చెందిన 'దస్తకర్ హైదరాబాద్ బజార్' ఎక్స్‌పోను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ బుధవారం ప్రారంభించారు. అమీర్‌పేట కమ్మ సంఘం హాల్లో ఈ ఎక్స్‌పో డిసెంబర్ 2వ తేదీ వరకు జరగనుంది. ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం పదకొండు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌లో భాగంగా చేనేత రంగ కారులు, కార్మికులకు ప్రభుత్వం ప్రోత్సహం ఇస్తోందన్నారు. ఈ క్రమంలోనే దస్తకర్ తన 5వ హైదరాబాద్ హ్యాండ్స్ అండ్ కల్చర్ వేడుకకు సాదర స్వాగతం పలుకుతున్నామన్నారు. దస్తకర్ 1981లో ప్రారంభమైందని, అప్పట్లో భారతదేశంలో హస్తకళలకు ఆదరణ లేదన్నారు. భారత మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హయాంలో హస్తకళలకు ఆదరణ కల్పించారని, దీనిని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ ముందుకు వెళ్లండని ఆదేశించిందన్నారు. ఆ ఉద్దేశంతో ఈ దస్తకర్ ను ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ మహిళలు, యువత కూడా మన చేనేత కళాకారులను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా దస్తకర్ ప్రతినిధి షెల్లీ జైన్ మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోలో 75 పైగా స్టాల్స్ కలవన్నారు. నాలుగు దశాబ్దాలుగా హస్తకళాకారుల సేవలో ఉన్నామన్నారు. ఈ ఎక్స్‌పోలో పూర్తిగా చేతితో తయారు చేసిన వస్తువులు మాత్రమే ఉన్నాయన్నారు. చేనేత వస్త్రాలు, కుండలు, తోలు పాదరక్షలు, ఆభరణాలు, ఎంబ్రాయిడరీ ఉన్నాయని తెలిపారు.

### గ్రామపంచాయతీ ఎన్నికలకు బిజెపి నేతలు సిద్ధం కావాలి

**బిజెపి తెలంగాణ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంటెస్టెడ్ అభ్యర్థులు, ఇతర ముఖ్య నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్, బిజెపి జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ లు పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కీలక మార్గదర్శకాలు ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుంచి వార్డు మెంబర్ నుంచి సర్పంచ్ వరకు బిజెపి అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేయాలని, వారికి పార్టీ శ్రేణులు బలమైన మద్దతు అందించి, అత్యధిక స్థానాల్లో గెలిపించాలనే దిశగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి నిధులు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం మాత్రమే. గ్రామీణ రోడ్లు, పీఎం కిసాన్ పైసలు, మరుగుదొడ్లు, గ్రామీణ ఉపాధిహామీ పథకం, వీధి దీపాలు, స్మశానాల అభివృద్ధి వంటి పనులు కేంద్ర నిధులతోనే కొనసాగుతున్నాయి. ఈ వాస్తవాలను ప్రతి గ్రామానికి బిజెపి శ్రేణులు చేరవేయాలని రాంచందర్ రావు గారు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బిజెపి అభ్యర్థులను రంగంలోకి దించాలని, ప్రజలు కోరుతున్న మార్పునకు బలాన్నిచ్చేలా అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలని, ఈ ఎన్నికలు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడానికి బలమైన పునాది కావాలని రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు గారు పిలుపునిచ్చారు.

## గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తోంది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండండని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ఏమాత్రం స్పందించని బీజేపీ ప్రధాన దోషి అయితే, కాంగ్రెస్ కూడా పట్టించుకోక పోవడాన్ని ఏమనాలని కవిత అన్నారు. ఇక ప్రధాన ప్రతిపక్షం నిద్రపోతోంది. వారి గురించి మాట్లాడితే నన్ను బద్నాం చేస్తున్నారు. రిజర్వేషన్లు లేని చోట బీసీలు పెద్ద ఎత్తున నామినేషన్లు వేసి గెలవాలి. అవసరమైతే ఎన్నికలను పోస్ట్ పోన్ చేయాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది. ఇప్పటి వరకు దేశంలో ఏ సంస్థలో కూడా సంపూర్ణంగా బీసీ రిజర్వేషన్లు అమలు కాలేదు. లెటర్ అండ్ స్పిరిట్ అని రాజ్యాంగంలో రాసి ఉంటుంది. రాసి ఉన్న దానితో పాటు రాజ్యాంగ స్ఫూర్తి కలిసినప్పుడే రాజ్యాంగ విలువలు కాపాడబడతాయి. కానీ రాజ్యాంగం యొక్క అసలైన స్పిరిట్ ను పట్టించుకోవటం లేదు. ఇప్పటికీ బీసీలు, మహిళలు, ఆదివాసీలకు అవకాశాలు రావటం లేదు. డబ్బు విలువ పెరిగింది, రాజ్యాంగ స్ఫూర్తి తగ్గింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా బీసీల హక్కుల కోసం చాలా పోరాటాలు జరిగాయి. తెలంగాణ వచ్చాక కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించింది. ఆ హామీ అమలు కోసం పూలే ఫ్రంట్ తో కలిసి జాగృతి ఉధృతంగా ఉద్యమం చేసింది. ఫలితంగా విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు తెచ్చారు. కానీ ఆ బిల్లు ఇప్పటికీ రాష్ట్రపతి వద్దనే ఆగిపోయింది. ఆ తర్వా త మేము రైల్ రోకో చేస్తామని హెచ్చరిస్తే ఆర్డినెన్స్ తెచ్చారు. ఆ ఆర్డినెన్స్ కూడా గవర్నర్ గారి దగ్గరే ఆగిపోయింది. బిల్లు అమలు చేయించాల్సిన బీజేపీ మాట్లాడటం లేదు. అందుకే ఈ అంశంలో ప్రధాన దోషి బీజేపీయేనని అంటున్నాను. ఇక కాంగ్రెస్ వాళ్లు మా బీసీలు ఎంత మంది ఉన్నారో చెప్పమంటే అబద్ధాలు చెబుతున్నారు. కులగణన పేరుతో బీసీల సంఖ్యను చాలా తక్కువ చేసి చూపారు. ఇదే విషయాన్ని మేము అప్పుడే ప్రస్తావిస్తే మమ్మల్ని అవహేళన చేశారు. కానీ మేము చెప్పింది నిజమన్న విషయం ఇప్పుడు గ్రామపంచాయితీ రిజర్వేషన్ల ద్వారా తెలుస్తోంది. 50 లోపే రిజర్వేషన్లు అని చెప్పటం కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న ద్రోహమే. కొత్తగూడెం జిల్లాలో 25 పంచాయితీలు మాత్రమే నానా షెడ్యూల్ లో ఉన్నాయి. గతంలో అక్కడ ఒక్క పంచాయితీకి కూడా బీసీ రిజర్వేషన్ దక్కలేదు. ఇప్పుడు కూడా ఒక్క పంచాయితీకి రిజర్వేషన్ దక్కలేదు. కానీ కాంగ్రెస్ పార్టీ కులగణన సరిగా చేసి ఉంటే అక్కడ సగం గ్రామాల్లో బీసీ రిజర్వేషన్ ఉండేది. కాంగ్రెస్ పార్టీ కులగణన తప్పుల తడక అనేందుకు కొత్తగూడెం జిల్లాయే సరైన ఉదాహరణ అని తెలిపారు.

## పేదలకు అండగా భారత రాజ్యాంగం

**న్యాయమూర్తి మంద మురళి**

తెలంగాణ న్యూరో ప్రతినిధి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ద్వారానే బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం సౌభాతృ త్వం లభిస్తున్నాయని న్యాయమూర్తి మంద మురళి పేర్కొన్నారు. బుధవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ కులాల ఐక్య ఫెడరేషన్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మందా మురళి మాట్లాడుతూ నవంబర్ 26న జరుపుకుంటున్న భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు డాక్టర్ అంబేద్కర్ ఎంతో కష్టపడి దేశ ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా ఈ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. అందుబాటులో ఉందని దీన్ని చదువుకుంటే వారికి మన ధైర్యం పెరుగుతుందని ధైర్యం కూడా వస్తుందని చట్టం లోని ఉన్న అన్ని హక్కులు తెలుస్తాయని న్యాయమూర్తి మంద మురళి పేర్కొన్నారు.

# కొంత మోదం.. కొంత ఖేదం

# కొత్త లేబర్ చట్టాలు

**సర్కార్‌పై భగ్గుమన్న కార్మిక, హక్కుల సంఘాలు**

**స్వాగతిస్తున్న భారత పరిశ్రమల సమాఖ్య**

**మొత్తం నాలుగు కొత్త లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21, 2025 న నోటిఫై చేసింది. తక్షణమే అమలులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. కార్మిక చట్టాల్లో కీలక మార్పులు చేస్తూ ఈ కొత్త లేబర్ కోడ్స్ తెచ్చింది. దశాబ్దాలుగా ఉన్న కార్మిక చట్టాల స్థానంలో ఈ కొత్త కార్మిక కోడ్స్ అమలవుతాయి. కొత్త చట్టాల్లో ప్రధానంగా చూసుకుంటే వేతన జీవులపై ప్రభుత్వం పడే ఒక ప్రధా మార్పు ఉంది. నవంబర్ 21న విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వేతనానికి ప్రత్యేకమైన అర్థాన్ని కేంద్రం పేర్కొంది. వేతనంలో బేసిక్ పే, డీఏ, అలవెన్సులు అన్నీ కలిపి ఉంటాయి. మొత్తం వేతనంలో 50 శాతం ఉంటుంది. గ్రాట్యుటీ, పెన్షన్, సామాజిక భద్రతా ప్రయోజనాలను లెక్కించడంలో నిర్దేశిత ప్రమాణాలు సూచించింది.దీంతో ఉద్యోగుల టేక్ హోమ్ శాలరీ తగ్గిపోవచ్చని నిపుణులు లెక్కలు వేస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**



కొత్త లేబర్ కోడ్స్ ద్వారా వేతనాల లెక్కింపు మారిపోతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. కొత్త రూల్స్ ప్రకారం పీఎఫ్, గ్రాట్యుటీ, సామాజిక భద్రతా ప్రయోజనాలు అనేవి ఉద్యోగి మొత్తం వేతనంలో కనీసం 50 శాతంగా ఉండాలి. అలవెన్సులు ఈ పరిమితిని మించి ఉంటే అదనపు మొత్తాన్ని పీఎఫ్, గ్రాట్యుటీ, ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలను లెక్కించేందుకు తిరిగి జోడించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. బేసిక్ పే, అలవెన్సుల్లో మార్పులు ఉన్న కారణంగా వేతనాలను కొత్త రూల్స్ ప్రకారం లెక్కిస్తారని దీంతో కీలక మార్పులు ఉంటాయంటున్నారు. టేక్ హోమ్ శాలరీ తగ్గేందుకే అవకాశం ఉందంటున్నారు. అయితే, నెలకు రూ.15 వేల కన్నా తక్కువ సంపాదించే వారికి పీఎఫ్ కంట్రిబ్యూషన్ కారణంగా టేక్ హోమ్ శాలరీపై ప్రభావం ఉంటుందని చెబుతున్నారు.

కేంద్రం యిటీవల తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ రాష్ట్రం లోని భారత పరిశ్రమల సమాఖ్య స్వాగతించింది. అయితే, పౌర హక్కుల, కార్మిక సంఘాలు వాటిని తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎన్నో పోరాటాల తరువాత సాధించుకున్న హక్కులను ఈ లేబర్ కోడ్స్ కాలరాస్తాయని ఈ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ ఏడాది నవంబర్ 21 నుండి అమలులోకి వచ్చిన ఈ 4 కోడ్స్ ను వ్యతిరేకిస్తూ నవంబర్ 26న అఖిల భారత స్థాయిలో కార్మిక సంఘాలన్ని ఆందోళన చేస్తున్నాయి. మరొక వైపు ఉద్యోగులందరికీ నియామక పత్రాలు, కార్మికులకు కనీస వేతనాలు, గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లకు సంక్షేమం, ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు ఏడాది సర్వీసుకే గ్రాట్యుటీ, 40 సంవత్సరాలు పైబడిన ఉద్యోగులకు ప్రతి ఏడాది వైద్య పరీక్షలు, అన్నీ షిఫ్టుల్లో, అన్ని రకాల పనుల్లో మహిళలకు పనికల్పించటం ఈ కోడ్‌ల వలన జరిగే ప్రయోజనాలని కేంద్రం వాదిస్తున్నది. వీటికోసమే వేతనాల కోడ్ (2019)బీ పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రత కోడ్ (2020), వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పనిప్రదేశాల్లో పరిస్థితుల కోడ్ (2020)లను తక్షణమే అమల్లోకి తెచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

### సామాజిక భద్రత

ఇప్పటికే అనేక దేశాలు తమ చట్టాలను సరళీకరించి, ఏకీకృతం చేసినా మన దేశంలో కాలం చెల్లిన చట్టాలనే కొనసాగిస్తున్నామని ఈ లేబర్ కోడ్స్ ను విడుదల చేస్తూ కేంద్రం పేర్కొంది. ఈ కోడ్స్ కు 2020లోనే కేంద్రం నుండి ఆమోదం లభించింది. దేశంలో సామాజిక భద్రత 2015 లో 19 శాతం ఉండగా, 2025 నాటికి అది 64 శాతానికి చేరినట్లు కేంద్రం చెబుతూ ఉంది. కొత్త కోడ్స్ ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళి కార్మిక అనుకూల వ్యవస్థ ఏర్పాటు అవుతుందనేది కేంద్రం వాదన.

### అమలు వాయిదా

కార్మిక సంఘాల వ్యతిరేకత వల్ల కేంద్రం ఈ కోడ్స్ ని అమలుచేయలేకపోయింది. ఈ కోడ్స్ లో భాగం అయిన పని గంటల పెంపుకు మాత్రం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో పాటు తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు ఇంతకుముందే అమోదం తెలిపాయి. కర్ణాటక పనిగంటలను 14 కు పెంచే ప్రయత్నం చేసి కార్మిక సంఘాల నుండి వచ్చిన వ్యతిరేకతవల్ల దాని అమలు వాయిదా వేసింది.

### పని గంటలు పెంచుతూ ఉత్తర్వు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాత్రం సెప్టెంబర్ 20వ తారీఖున పరిశ్రమల్లో పని గంటలను 10 కి పెంచుతూ ఉత్తర్వు ఇచ్చింది. పొరుగున వున్న తెలంగాణ ప్రభుత్వం జులై 10న యిదే నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతానికి రెండు ప్రభుత్వాలు వారంలో పని గంటలను 48 గంటల గరిష్టపరిమితి కొనసాగిస్తున్నాయి. ఈ చర్యను 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో భాగమని ఈ ప్రభుత్వాలు చెబుతున్నాయి. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాలలోని ప్రతిపక్షంలో వున్న పార్టీలు బిఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ ఎటువంటి వైఖరి తీసుకోలేదు.

### నాలుగు చట్టాలు ఇవీ...

ఇప్పటికే ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్‌లుగా పునర్నిర్మించింది. అవి.. వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020లుగా రూపొందించింది. ఉద్యోగుల జీతాలను ప్రభావితం చేసే అత్యంత ముఖ్యమైన అంశం వేతనాల కోడ్. ఇది వేతనాలు ఏకరీతి, విస్తరించిన నిర్వచనాన్ని పరిచయం చేస్తుంది.

వేతనాలు కొత్త నిర్వచనం కాస్ట్-టు-కంపెనీ (సిటిసి) ఫ్రేమ్‌వర్క్‌లో కీలకమైన నిర్మాణాత్మక మార్పును తప్పనిసరి చేస్తుంది. నాన్-అలవెన్స్ భాగాలు, ప్రాథమిక వేతనం, కరవు భత్యం, నిలుపుకునే భత్యం - ఉద్యోగి మొత్తం సిటిసిలో కనీసం 50 శాతం ఉండాలి. భత్యాలు - ఇంటి అద్దె భత్యం, రవాణా - పరిమితం చేశారు. అవన్నీ కలిపి మొత్తం వేతనంలో 50 శాతం మించకూడదు. వారు అలా చేస్తే అదనపు మొత్తాన్ని చట్టబద్ధమైన సహకారాలను లెక్కించడానికి వేతనాలకు తిరిగి జోడిస్తారు.

### కొత్త లేబర్ కోడ్‌లతో టేక్ హోమ్ తగ్గుతుందా?

కొత్త లేబర్ కోడ్ కారణంగా చాలా మంది ఉద్యోగుల మొత్తం సిటిసి అలాగే ఉన్నప్పటికీ, నెలవారీ నికర టేక్-హోమ్ జీతంలో తగ్గింపు కనిపించే అవకాశం ఉంది. అధిక చట్టబద్ధమైన తగ్గింపులు.. ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యుటీ వంటి చట్టబద్ధమైన సహకారాలను ప్రాథమిక వేతనం శాతంగా లెక్కించబడతాయి. పెరిగిన మూల వేతనం, పెరిగిన తగ్గింపు.. కొత్త నియమం వేతనాలు భాగాన్ని సిటిసిలో కనీసం 50 శాతంగా బలవంతం చేస్తుంది కాబట్టి పిఎఫ్ గ్రాట్యుటీ సహకారాలను లెక్కించడానికి ఉపయోగించే బేస్ స్వయంచాలకంగా పెరుగుతుంది. అధిక పిఎఫ్ సహకారం, సిఎఫ్ కి తప్పనిసరి ఉద్యోగి సహకారం, ప్రస్తుతం ప్రాథమిక వేతనంలో 12 శాతం ఉంది. ఇది పెద్ద బేస్ మొత్తంపై లెక్కించబడినందున పెరుగుతుంది. గ్రాట్యుటీ పెరుగుదల.. గ్రాట్యుటీని చివరిగా పొందిన వేతనాలు, సర్వీస్ సంవత్సరాల ఆధారంగా లెక్కిస్తారు. వేతన ఆధారం ఎక్కువగా ఉండటం అంటే గ్రాట్యుటీకి యజమాని బాధ్యత కూడా పెరుగుతుంది, దీనినిసిటిసి బడ్జెట్‌లో చేర్చవచ్చు.మొత్తం సరస ఒక స్థిర బడ్జెట్ కాబట్టి, పన్ను విధించబడని లేదా తేలికగా పన్ను విధించబడిన అలవెన్సుల నుండి (టేక్-హోమ్ పేలో భాగమైన) ఎక్కువ భాగాన్ని తప్పనిసరి చట్టబద్ధమైన తగ్గింపులకు (PF/గ్రాట్యుటీ) తరలించినప్పుడు, తక్షణ నగదు ప్రవాహం తగ్గుతుంది. ముఖ్యంగా ఉద్యోగులు ప్రతి నెలా ఇప్పటికంటే తక్కువ జీతం పొందుతారు. అయితే ఆ తగ్గిన జీతం మాత్రం పీఎఫ్ లేదా గ్రాట్యూటీలో కలిపే అవకాశం ఉంది. యజమానులు తమ చట్టబద్ధమైన బాధ్యతను తగ్గించడానికి జీత భాగాలను మార్చే పద్ధతిని తగ్గించడం ద్వారా మొత్తం అధికారిక శ్రామిక శక్తికి సామాజిక భద్రతా వలయాన్ని బలోపేతం చేయడం ఈ కోడ్‌ల లక్ష్యం.

## రూ.7 లక్షల ప్యాకేజీ ఉంటే మార్పులు ఇవే



బేసిక్ శాలరీ పాత పద్ధతిలో రూ.2,80,000 (సీటీసీలో 40 శాతం) ఉండగా కొత్త పద్ధతిలో రూ.3,50,000లకు (సీటీసీలో 50 శాతం) చేరుతుంది.

పీఎఫ్ కంట్రిబ్యూషన్ బేసిక్ పేలో 12 శాతం అంటే పాత పద్ధతిలో రూ.33,600, కొత్త పద్ధతిలో రూ.42,000 అవుతుంది.

గ్రాట్యుటీ బేసిక్ పేలో రూ.4.81 శాతం అంటే పాత విధానంలో రూ.13,468, కొత్త విధానంలో రూ.16,835 అవుతుంది.

దీంతో టేక్ హోమ్ శాలరీ పాత రూల్స్ ప్రకారం రూ.6,52,932 గా ఉంటే, కొత్త విధానంలో అది రూ.6,41,165కు తగ్గుతుంది.

**రూ.10 లక్షల ప్యాకేజీ ఉన్న వారికి**

బేసిక్ పే పాత విధానంలో రూ.4 లక్షలు, కొత్త విధానంలో రూ.5 లక్షలు

గ్రాట్యూటీ పాత విధానంలో రూ.19,240, కొత్త విధానంలో రూ.34,510

పీఎఫ్ కంట్రిబ్యూషన్ పాత విధానంలో రూ.48000, కొత్త విధానంలో రూ.60,000

టేక్ హోమ్ శాలరీ పాత పద్ధతిలో రూ.8,84,760, కొత్త విధానంలో రూ.8,69,490

**రూ.15 లక్షల ప్యాకేజీ లెక్కలు**

బేసిక్ శాలరీ పాత విధానంలో రూ.6 లక్షలు, కొత్త విధానంలో రూ.7,50,000

పీఎఫ్ పాత విధానంలో రూ.72 వేలు, కొత్త విధానంలో రూ.90 వేలు

గ్రాట్యుటీ పాత విధానంలో రూ.28,860, కొత్త విధానంలో రూ.36,075

టేక్ హోమ్ శాలరీ పాత పద్ధతిలో రూ.12,78,642, కొత్త పద్ధతిలో రూ.12,65,228

## జీతం లెక్కింపులో మార్పు



కొత్త కోడ్‌లకు ముందు చాలా మంది యజమానులు ప్రాథమిక వేతనాన్ని తక్కువగా ఉంచారు (తరచుగా సిటిసిలో 50 శాతం కంటే తక్కువ), వివిధ భత్యాలను పెంచారు. ప్రావిడెంట్ ఫండ్ , గ్రాట్యుటీని ప్రధానంగా ప్రాథమిక వేతనం ఆధారంగా లెక్కించడం వలన, తప్పనిసరి చట్టబద్ధమైన సహకారాలను తగ్గించడానికి ఇది జరిగింది. కొత్త నిబంధనల ప్రకారం గతంలో 50 శాతం పరిమితి కంటే తక్కువ ప్రాథమిక వేతన నిర్మాణాన్ని కలిగి ఉన్న కంపెనీలు వాటి సిటిసి నిర్మాణాన్ని పునర్నిర్మించవలసి ఉంటుంది.

### పరిశ్రమ వర్గాల అభిప్రాయం:

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ తెలంగాణ శాఖ లేబర్ కోడ్లను తెచ్చినందుకు కేంద్రాన్ని అభినందించింది. యివి సరియైన సమయం లో వచ్చాయని పేర్కొంటూ ఆధునిక భారత దేశ నిర్మాణం లో యివి తోడ్పడతాయి అన్నది. దేశం లో పారిశ్రామిక సంబంధాలను ఈ కోడ్‌లు మెరుగుపరుస్తాయని, యజమానుల ఉద్యోగుల మధ్య మంచి సంబంధాలు ఏర్పాటుకు దోహదపడతాయని సీఐఐ తెలంగాణ ఛైర్మన్ ఆర్. శివప్రసాద్ రెడ్డి అన్నారు. "29 చట్టాలను కలిపి చేసిన ఈ కోడ్స్ వేతనాల పెంపుకు, సామాజిక భద్రతను విస్తరించటానికి, పని ప్రదేశంలో కార్మికులకు భద్రత పెంచటానికి, నియమాలలో యజమానులు ఉద్యోగుల మధ్యన స్పష్టత తెస్తాయి," అన్నారు.

### హక్కుల సంఘాల వైఖరి:

ఈ చర్య కార్మికుల హక్కుల మీద జరుగుతున్న ఒక దాడి అని వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేసింది. "పెట్టుబడులను ఆకర్షించే పేరుతో చేపడుతున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనేది కార్మికుల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. ఇది కార్మికుల విశ్రాంతి హక్కును తొలగించి పనివేళలు పెంచడాన్ని సమర్థిస్తుంది. యిది రాజ్యాంగం కల్పించిన బాధ్యతల నుండి ప్రభుత్వం వెనక్కి తగ్గడమే," అని వేదిక పేర్కొంది. ప్రజాస్వామ్య శక్తులన్నీ ఈ తిరోగమన చర్యను వ్యతిరేకించాలని వేదిక తన ప్రకటనలో పేలుపునిచ్చింది.

ఎనిమిది గంటల పని దినం ఆధునిక సమాజం లో కార్మిక హక్కులకు మూలమని, అది పెట్టుబడిదారులు దయతో యిచ్చిన హక్కు కాదని కార్మికవర్గం దశాబ్దాల తరబడి చేసిన పోరాటఫలితమని, ఈ హక్కును వ్యవస్థీకృతం చేయటం లో అంబేద్కర్ నిర్ణాయక పాత్ర పోషించారు. 1940 లలో అంబేద్కర్ నిరంతర కృషి వలన వచ్చిన హక్కు యిది. యిప్పుడు దానిని కార్పొరేట్ ల ప్రయోజనాలకోసం కాలరాస్తున్నారు, అని ఆ సంఘం మండిపడింది.

**బి.వి.రమణ**
**94407 40015**



# సౌతాఫ్రికాతో సిరీస్ ఓటమి

● డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టిక- టాప్ 2లో ఆసీస్, సౌతాఫ్రికా ● పాకిస్థాన్ కంటే కిందకు పడిపోయిన టీమ్ఇండియా







స్వదేశంలో సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్ సిరీస్లో భారత్ ఘోర ఓటమి మూటగట్టుకుంది. రెండు టెస్టుల్లోనూ ఓడిపోయి క్వీన్స్వీప్ అయ్యింది. గువాహటి వేదికగా జరిగిన రెండో టెస్టులో ఏకంగా 408 పరుగుల తేడాతో ఓడి, భారత టెస్టు చరిత్రలో అతిపెద్ద ఓటమిగా చెత్త రికార్డు నమోదు చేసింది. దీంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ పాయింట్ల పట్టికలో భారత్ ఒక స్థానం దిగజారింది. మరి ప్రస్తుతం టీమ్ఇండియా ఏ పొజిషన్లో ఉంద ంటే?

**భారత ఓటమి పాకిస్థాన్కు మేలు!**

తాజా సిరీస్లో రెండు ఓటములతో భారత్, పాకిస్థాన్ కంటే కిందకు దిగజారింది. ఈ మ్యాచ్తో సహా ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్లో భారత్ ఇప్పటిదాకా తొమ్మిది టెస్టులు ఆడింది. ఈ తొమ్మిదిలో నాలుగు టెస్టుల్లోనే టీమ్ఇండియా విజయం సాధించింది. నాలుగు మ్యాచ్లో ఓడగా, ఇంకో టెస్టును డ్రా చేసుకుంది. దీంతో 48.15 పాయింట్ పర్సెంటేజీతో భారత్ ఐదో స్థానానికి పడిపోయింది. మరోవైపు, భారత్ ఓటమి వల్ల పాకిస్థాన్కు మేలు జరిగింది. పాక్ ఇప్పటిదాకా రెండు టెస్టులు ఆడగా, అందులో ఒకదాంట్లో విజయం సాధించింది. మరొక టెస్టులో ఓడిపోయింది. దీంతో 50 శాతం పాయింట్ పర్సెంటేజీతో నాలుగో స్థానానికి ఎగబాకింది. ఈ మ్యాచ్కు ముందు పాక్ ఐదో స్థానంలో ఉంది. అయితే సౌతాఫ్రికాపై భారత్ ఓటమితో, పాక్ 1 స్థానం మెరుగుపడింది.

**ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా ఆధిపత్యం**

కాగా, 2027 డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. ఆసీస్ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్లు ఆడగా, అన్నింట్లోనూ నెగ్గింది. దీంతో 100 శాతం పాయింట్ పర్సెంటేజీతో అగ్రస్థానంలో ఉంది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ సౌతాఫ్రికా కూడా మెరుగైన స్థానంలోనే ఉంది. ఈ సైకిల్లో 4 టెస్టులు ఆడిన సౌతాఫ్రితా మూడు విజయాలు నమోదు చేసింది. అందులో తాజా సిరీస్లో భారత్పైనే రెండు విజయాలు ఉండడం విశేషం. దీంతో నాలుగింట మూడు విజయాలతో సౌతాఫ్రికా 75 శాతం పాయింట్ పర్సెంటేజీతో రెండో పొజిషన్లో కొనసాగుతోంది. శ్రీలంక రెండు టెస్ట్ మ్యాచ్లో 1 విజయంతో 66.67 పాయింట్ పర్సెంటేజీతో మూడో ప్లేస్లో ఉంది.

## నేను కోచ్గా ఉన్నప్పుడే ట్రోఫీలు గెలిచింది

● వైట్వాష్ తర్వాత గంభీర్ కామెంట్స్ ● సౌతాఫ్రికాతో క్లీన్స్వీప్ ● ప్రెస్మీట్లో గంభీర్ సెన్సేషనల్ కామెంట్స్



గువాహటి టెస్టులో సౌతాఫ్రికాపై భారత్ ఘోర ఓటమి చవిచూసింది. 408 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. పరుగుల పరంగా టెస్టు క్రికెట్ చరిత్రలో టీమ్ఇండియాకు ఇదే అతి పెద్ద ఓటమి. దీంతో సౌతాఫ్రికాతో రెండు టెస్టు మ్యాచ్ల సిరీస్లో భారత్ క్లీన్స్వీప్ అయ్యింది. అయితే ఈ సిరీస్ ఫలితంతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అతడి కోచింగ్ పీరియడ్లోనే గతేడాది స్వదేశంలో న్యూజిలాండ్పైనా 3-0తో భారత్ క్లీన్స్వీప్ అయ్యింది. ఒక కోచ్ పీరియడ్లో స్వదేశంలో భారత్ రెండు సార్లు క్లీన్స్వీప్ అవ్వడం ఇదే తొలిసారి .దీంతో గంభీర్పై ఒత్తిడి పెరుగుతోంది. అతడు తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలే వల్లే జట్టుకు ఈ పరిస్థితి అంటూ నెటిజన్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ క్రమంలో సౌతాఫ్రికాతో రెండో టెస్టు మ్యాచ్ అనంతరం స్వయంగా గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్లో పాల్గొన్నాడు. ఇందులో కోచ్గా తన భివిష్యత్ ఏంటని మీడియా ప్రశ్నించగా, గంభీర్ సంచలన కామెంట్స్ చేశాడు. ఇంతకీ అతడు ఏమన్నాడంటే?'నా భవిష్యత్పై నిర్ణయం తీసుకోవాల్సింది బీసీసీఐనే. అంతిమంగా భారత్లో క్రికెటే ముఖ్యం. నేను కాదు. ఈ విషయాన్ని నేను కోచ్గా బాధ్యతలు తీసుకున్న రోజే చెప్పాను. ఈరోజు కూడా అదే చెబుతున్నా. అయితే ఇంగ్లాండ్ సిరీస్లో అద్భుతమైన ఫలితాలు రాబట్టింది కూడా మేమే అనే విషయాన్ని జనాలు అని మర్చిపోతున్నారు. కానీ అందరూ న్యూజిలాండ్ సిరీస్ గురించే మాట్లాడుతున్నారు'.'అలా అయితే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ ట్రోఫీలు కూడా గెలిచింది నా కోచింగ్ పీరియడ్లోనే. ఇప్పుడున్న జట్టులో కుర్రాళ్లే ఎక్కువ. వాళ్లకు ఉన్న అనుభవం తక్కువ. కుదురుకోవడానికి వాళ్లకు కాస్త సమయం పడుతుందని నేను ఇదివరకే చెప్పాను. కుర్రాళ్లుకు ఇంకా టైమ్ ఇవ్వాలి. అయినా ఓటమిపై అందర్నీ నిందించాలి. ఓటమికి అందరిదీ బాధ్యతే' అని గంభీర్ అన్నాడు.

**ఇదే గంభీర్ రికార్డు :** తాజా ఓటమితో భారత్ స్వదేశంలో ఆడిన గత 7 మ్యాచ్లో ఐదింట ఓటమిపాలైంది. ఇక గంభీర్ హెడ్ కోచ్గా బాధ్యతలు తీసుకున్న తర్వాత 19 టెస్టుల్లో 10 మ్యాచ్లో టీమ్ఇండియా ఓడింది. గతేడాది స్వదేశంలో భారత్, న్యూజిలాండ్ను ఢీ కొట్టింది. ఆ సిరీస్ను కూడా 3- 0తో కోల్పోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటలోనూ భారత్ విఫలమైంది. ఆసీస్తో ఆడిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీని టీమ్ఇండియా 1- 3 కోల్పోయింది. అయితే ఈ ఏడాది యంగ్ ప్లేయర్లతో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమ్ఇండియా మంచి ఫలితం రాబట్టింది. ఐదు మ్యాచ్ల సిరీస్ను 2-2తో డ్రా చేసుకుంది.

**ఇదే తొలిసారి :** స్వదేశంలో సౌతాఫ్రికాపై వైట్వాష్కు గురికావడం భారత్కు 25ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా సౌతాఫ్రికా 2000 సంవత్సరంలో భారత్ను క్లీన్స్వీప్ చేసింది. అంతేకాకుండా ఈ సిరీస్లో రెండు టెస్టుల్లోనూ భారత్ నుంచి ఏ ఒక్క బ్యాటర్ కూడా మూడంకెల స్కోర్ అందుకోలేదు. గత 30ఏళ్లలో స్వదేశంలో టెస్టు సిరీస్లో టీమ్ఇండియా ప్లేయర్లు సెంచరీ చేయకపోవడం ఇదే తొలిసారి.

## సాయి సుదర్శన్ పోరాడినా... చిత్తుగా ఓడిన టీమిండియా



దక్షిణాఫ్రికాతో రెండో టెస్టులో టీమిండియా బ్యాటర్ సాయి సుదర్శన్ ఓర్పుతో బ్యాటింగ్ చేశాడు. వికెట్ కాపాడుకునేందుకు చాలాసేపు క్రీజులో పాతుకుపోయాడు. సఫారీల పదునైన బంతులను ఎదుర్కొనేందుకు బాగా కష్టపడ్డాడు. వికెట్ పడకుండా ఉండేందుకు శతవిధాలా ప్రయత్నించి విజయవంతం కాలేకపోయాడు. ముత్తుసామి బౌలింగ్లో మార్క్రమ్కు క్యాచ్ ఇచ్చి ఆరో వికెట్గా అవుటయ్యాడు. 27/2 ఓవర్నైట్ స్కోరుతో చివరి రోజు ఆట ప్రారంభించిన టీమిండియా లంచ్ విరామానికి ముందు 31 పరుగులు మాత్రమే జోడించి మరో మూడు వికెట్లు చేజార్చుకుంది. కుల్దీప్ యాదవ్ (5), ధ్రువ్ జురేల్(2), రిషబ్ పంత్(13) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. మరో ఎండ్లో సాయి సుదర్శన్ మాత్రం క్రీజులో పాతుకు పోయాడు. 2 పరుగులతో చివరి రోజు ఆట మొదలు పెట్టిన ఈ ఎడంచేతి వాటం బ్యాటర్ ఆత్మరక్షణ ధోరణిలో సఫారీ బౌలర్లను ఎదుర్కొన్నాడు. పరుగులు రాబట్టకపోయినా వికెట్ కాపాడుకునేందుకు ప్రాధాన్యం ఇచ్చాడు. ఈ క్రమంలో ఈ సిరీస్లో అత్యధిక బంతులు ఎదుర్కొన్న భారత బ్యాటర్గా నిలిచాడు. 139 బంతుల్లో ఒకే ఒక్క ఫోర్తో 14 పరుగులు మాత్రమే చేశాడు. దీన్ని బట్టే అర్థమవుతోంది సాయి ఎంత స్లోగా ఆడాడో. మ్యాచ్ ఎలాగూ ఓడిపోతాం కాబట్టి.. వికెట్లు పడకుండా ఉంటే డ్రా అవుతుందన్న ఉద్దేశంతో అతడు ఇలా బ్యాటింగ్ చేశాడని విశ్లేషకులు అంటున్నారు. టీమిండియా చిత్తు మ్యాచ్ విషయానికి వస్తే టీమిండియా 408 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో చిత్తుగా ఓడిపోయింది. రెండో 549 పరుగుల టార్గెట్తో బరిలోకి దిగిన భారత్ 140 పరుగులకు ఆలౌటయింది. జడేజా 87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 54 పరుగులు చేసి కేశవ మహరాజ్ బౌలింగ్లో అవుటయ్యాడు.

## బాస్కెట్ బాల్ పోల్ ఉరికంబం అయ్యింది..



బాస్కెట్ బాల్ పోల్ ఉరికంభం అయ్యింది.. ఈ ప్లేయర్ ఎలా చనిపోయాడో చూడండి..మృత్యువు ఎప్పుడు ఎలా ఎవరి పైన పగబడుతుందో ఊహించడం కష్టం అనేదానికి ఉదాహరణ ఈ ఘటన. సరదాగా ఆడుకుంటున్న ప్లేయర్.. చనిపోయిన విధానం చూసి దేశం అంతా షాక్ కు గురైంది. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్.. సోసల్ మీడియాలో వైరల్ గా మారింది. హర్యానాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో చూసిన వారిని ఒక్కసారిగా దిగ్భ్రాంతిలో పడేసింది. రోహతక్ లో

బాస్కెట్ బాల్ ప్రాక్టీస్ చేస్తున్న 16 ఏళ్ల టీనేజ్ కుర్రాడు.. పోల్ మీద పడి తీవ్ర గాయాలపాలై చనిపోయాడు. రోహతక్ లోని లఖాన్ మజ్రా గ్రామంలో ఉదయం 10 గంటలకు ఈ ఇన్సిడెంట్ జరిగింది. బాస్కెట్ బాల్ కోర్టులో ఒక్కడే ప్రాక్టీస్ చేస్తుండగా.. ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాక్టీస్ లో భాగంగా పరుగున వెళ్లి.. పోల్ కు ఉన్న బాస్కెట్ ను జంప్ చేసి పట్టుకున్నాడు. అంతే.. మధ్యలోకి విరిగిన స్తంభం.. అమాంతం ఆ కుర్రాడి ఎదపైన పడిపోయింది. భయంకరమైన ఈ ఘటనను చూసిన ఇతర ప్లేయర్స్ వెంటనే వెళ్లి ఎంతో ప్రయాసపడి పోల్ ను ఎత్తారు. గాయపడిన యువకుడిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందడం విషాదాన్ని నింపింది. నేషనల్ లెవెల్ లో అదరగొడుతున్న ప్లేయర్: చనిపోయిన 16 ఏండ్ల ప్లేయర్ నేషనల్ లెవెల్ లో అద్భుత ప్రదర్శన చేస్తున్నట్లు తెలుస్తోంది. వివిధ కాంపిటీషన్స్ లో పథకాలు సాధించినట్లు సాటి ప్లేయర్స్ తెలిపారు. కంగ్రాలో జరిగిన 47వ సబ్ జూనియర్ చాంపియన్?షిప్ లో, హైదరాబాద్ లో జరిగిన 49వ చాంపియన్ షిప్ లో అదే విధంగా పుదుచ్చేరిలో 39వ యూత్ చాంపియన్ షిప్ లో పథకాలు సాధించాడు. ఈ ఘటన హర్యానా వ్యాప్తంగా ఉన్న క్రీడా సదుపాయాలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఎందుకంటే ఈ ఘటనకు రెండు రోజులకు ముందు బహదుర్గర్ లో కూడా ఇలాంటి ప్రమాదమే జరగడం ఈ చర్చకు కారణం. హెూషియర్ సింగ్ స్పోర్ట్స్ స్టేడియంలో 15 ఏళ్ల బాస్కెట్ బాల్ ప్లేయర్ పైన కూడా పోల్ పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగిన ఈ ప్రమాదంలో రోహతక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు

### ఆసియా ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్‌షిప్..

# భారత్‌కు రజతం



థాయ్లాండ్లోని పట్టాయాలో జరిగిన ఆసియా ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్షిప్ 2025లో భారత్ రజత పతకం సాధించింది. టీమ్ డ్రెస్సేజ్ విభాగంలో ఈ పతకం దక్కింది. గౌరవ్ పుండీర్ (ఉత్తరప్రదేశ్), దివ్యకృతి సింగ్ (రాజస్థాన్), శృతి వోరా (మహారాష్ట్ర)లతో కూడిన భారత బృందం కేవలం 0.2 శాతం పాయింట్ల తేడాతో స్వర్ణాన్ని కోల్పోయింది. టోర్నీకి ఆతిథ్యమిస్తున్న థాయ్లాండ్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా, హాంకాంగ్ కాంస్యం సాధించింది.

## వరల్డ్ కప్ ఫైనల్లో పాకిస్థాన్‌ని ఓడించాలి




2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమిపై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ రివెంజ్ తీర్చుకునే ఆలోచనలో ఉన్నాడు. ప్రపంచ కప్ షెడ్యూల్, వేదికలను ప్రకటించిన కార్యక్రమంలో సూర్యకుమార్ యాదవ్ కు "వరల్డ్ కప్ ఫైనల్ ఎవరితో ఆడాలనుకుంటున్నారు" అనే ప్రశ్న ఎదురైంది. దీనికి సూర్య స్పందిస్తూ ఆస్ట్రేలియా ఫైనల్ కు రావాలి. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఓడించాలి అని తన అభిప్రాయాన్ని తెలిపాడు. మరోవైపు రోహిత్ శర్మ గతం గతమే. ఖచ్చితంగా ఇండియా ఫైనల్స్ కు వచ్చి టైటిల్ గెలవాలని రోహిత్ చెప్పుకొచ్చాడు. ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్-2026 షెడ్యూల్ను మంగళవారం (నవంబర్ 25) రిలీజ్ చేసింది. ఇండియా, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చే ఈ మెగా టోర్నీ వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. ఎప్పుడూ లేని విధంగా టోర్నీలో 20 జట్లు తొలిసారి తలపడుతున్నాయి. టోర్నీ ఇండియాలో జరగనుండడంతో భారీ హైప్ నెలకొంది. గ్రూప్-ఎలో ఇండియా, పాకిస్తాన్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా ఉన్నాయి. గ్రూప్-బిలో శ్రీలంక, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, జింబాబ్వే, ఒమన్ ఉన్నాయి. అంచనాలకు తగ్గట్టు ఆడితే ఇండియా, ఆస్ట్రేలియా జట్లు ఫైనల్ కు రావొచ్చు. ఒకవేళ ఆస్ట్రేలియా ఫైనల్ కు వస్తే టీమిండియా రివెంజ్ తీర్చుకుంటుందో లేదో చూడాలి.

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్..

### మళ్లీ అగ్రస్థానంలో : రోహిత్ శర్మ



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ (781 రేటింగ్ పాయింట్లు) వన్డే ర్యాంకింగ్స్లో మళ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. గతవారం టాప్లో నిలిచిన న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ (766) రెండో ర్యాంక్కు పడిపోయాడు. వెస్టిండీస్తో జరిగిన మూడు వన్డేల సిరీస్ను న్యూజిలాండ్ 3-0తో క్లీన్స్వీప్ చేసింది. అయితే, చివరి రెండు వన్డేల్లో డారిల్ మిచెల్ ఆడకపోవడంతో రేటింగ్ పాయింట్లను కోల్పోయాడు. మరో నాలుగు రోజుల్లో సౌతాఫ్రికాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్లో రోహిత్ ఆడనున్నాడు. ఆ మ్యాచ్లో రాణిస్తే హిట్మ్యాన్ అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంటాడు. అఫ్గాన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ మూడు, శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. శ్రేయస్ అయ్యర్ ఎనిమిది నుంచి తొమ్మిదో ర్యాంక్కు పడిపోయాడు. కేఎల్ రాహుల్ 16వ ర్యాంక్లో ఉన్నాడు. టీ20 ఆల్రౌండర్ ర్యాంకింగ్స్లో జింబాబ్వే ప్లేయర్ సికిందర్ రజా కెరీర్లో తొలిసారి అగ్రస్థానానికి చేరుకున్నాడు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్లో బుమ్రా, బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో ఇంగ్లాండ్ ఆటగాడు జో రూట్ నంబర్వన్ ర్యాంక్లో కొనసాగుతున్నారు.

## అహ్మదాబాద్‌లో కామన్వెల్త్ క్రీడలు



దిల్లీ: 2030 కామన్వెల్త్ క్రీడల నిర్వహణ హక్కులు భారత్కు దక్కాయి. నెల కిందే దాదాపు ఖాయమైనప్పటికీ.. బుధవారం గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ స్పోర్ట్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ధ్రువీకరించారు. 2010 క్రీడలకు భారత్ దిల్లీలో ఆతిథ్యమిచ్చింది. ఈసారి అహ్మదాబాద్ వేదికగా నిలవనుంది. 2036 ఒలింపిక్స్కు ఆతిథ్యమివ్వాలని భారత్ కోరుకుంటున్న తరుణంలో.. కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్య హక్కులు దక్కడం కీలక పరిణామం. ఈ క్రీడలకు 2030లో వందేళ్లు పూర్తి కానుండడం విశేషం. వీటి నిర్వహణ కోసం నైజీరియా నగరం అబుజా నుంచి పోటీ ఎదురైంది. కానీ ఎగ్జిక్యూటివ్ బోర్డు అహ్మదాబాద్ వైపే మొగ్గుచూపింది. "అహ్మదాబాద్లో 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న సందర్భంగా ప్రతి పౌరుడికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మన భారత్ను ప్రపంచ క్రీడా కేంద్రంగా మార్చాలనే ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు ఇది నిదర్శనం. దశాబ్దానికి పైగా సాగిన కృషితో ప్రపంచ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను మోదీ అభివృద్ధి చేశారు. సమర్థమైన పాలన ద్వారా మన దేశ సామర్థ్యాన్ని మెరుగుపరిచారు" అని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. "భారతదేశం విస్తృతిని, యువశక్తిని, ఆశయాలను, సుసంపన్నమైన సంస్కృతిని, అపారమైన క్రీడాభిమానాన్ని, ప్రాముఖ్యతను తీసుకువస్తుంది. కామన్వెల్త్ క్రీడలకు సంబంధించిన మన తదుపరి శతాబ్దాన్ని గొప్పగా ప్రారంభించబోతున్నాం" అని కామన్వెల్త్ స్పోర్ట్ అధ్యక్షుడు డాక్టర్ డొనాల్డ్ రుకరే అన్నారు.

# నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబో స్టార్ట్



వరుస బ్లాక్‌బస్టర్‌ల దూసుకెళ్తున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, వీరసింహారెడ్డి సంచలన విజయం తర్వాత బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేనితో మరోసారి చేతులు కలిపారు. ఈ ఇద్దరి కొలాబరేషన్ లో హిస్టారికల్ ఎపిక్ చ%చీదీఖ%111 చిత్రాన్ని ప్రతిష్టాత్మక వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. బాలకృష్ణ సరసన నయనతార కథానాయికగా నటిస్తున్నారు. సింహా, జై సింహా, శ్రీ రామరాజ్యం తర్వాత బాలకృష్ణ, నయనతార కలిసి నటిస్తున్న నాల్గవ చిత్రం ఇది. ఈ ప్రాజెక్టు నేడు హైదరాబాద్‌లో ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ స్క్రిప్ట్‌ను నిర్మాతలకు అందజేశారు. బాలకృష్ణతో అనేక బ్లాక్‌బస్టర్ లను అందించిన దర్శకుడు బి గోపాల్ క్లాప్ కొట్టారు. బాలయ్య కుమార్తె తేజస్విని కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మొదటి షాట్‌కు బోయపాటి శ్రీను, బాబీ, బుచ్చి బాబు సమిష్టిగా దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమానికి స్టార్ దర్శకులు, నిర్మాతలు అనేక మంది ప్రముఖ అతిథులు హాజరయ్యారు.

గోపిచంద్ మలినేని తొలిసారిగా హిస్టారికల్ డ్రామాలోకి అడుగుపెడుతున్నారు. కమర్షియల్ బ్లాక్‌బస్టర్స్ రూపొందించే తన ప్రత్యేక మాస్ టచ్‌ను ఒక భారీ చారిత్రక కథలో మిళితం చేస్తూ, నందమూరి బాలకృష్ణను ఇప్పటివరకు చూడని ఓ కొత్త అవతార్ చూపించబోతున్నారు. స్పెషల్ పోస్టర్‌లో బాలకృష్ణ.. ఒక చేతిలో ఖడ్గం, మరో చేతిలో యాంకర్ పట్టుకుని అఖండమైన రాజసంతో కనిపించారు. గడ్డం, పొడవాటి జుట్టు, శక్తివంతమైన తీరుతో సమరశూరుడిలా అదరగొట్టారు. హిస్టారికల్ ఎపిక్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం భావోద్వేగాలు, అద్భుతమైన యాక్షన్, విజువల్ వండర్ గా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచబోతోంది.

## 'ఆంధ్ర కింగ్ తాలూకా'లో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా' తో అలరించబోతున్నారు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. ఈ సందర్భంగా కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ కథ విన్నప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?**

ఈ కథని ఒక ప్రేక్షకుడిగా విన్నాను. స్టోరీ చెప్పగానే ఫ్యాన్స్ కి కనెక్ట్ అయిపోయాను. ఇందులో చాలా అద్భుతమైన ఎమోషన్ ఉంది. అందరి జీవితంలో ఇలాంటి ఎమోషన్ వుంటుంది. అది నాకు ఎమోషనల్‌గా చాలా కనెక్ట్ అయ్యింది. అసలు అభిమానులు ప్రేమకు లాజిక్ వుండదు. ఎందుకు ఇంతగా ప్రేమిస్తారు? దానికి మనం అర్హులమేనా? అనిపిపిస్తుంటుంది కదా. అందుకు నేను బాగా కనెక్ట్ అయ్యాను.

**ఫాన్స్‌తో మీకు మెమోరియల్‌గా ఉండే మూమెంట్స్ ఏమైనా ఉన్నాయా?**

చాలా ఉన్నాయి. నేను నా బర్త్ డే(సెప్టెంబర్ 18)ని ఫ్యాన్స్ డే గా అనౌన్స్ చేశాను. ఆ రోజంతా వాళ్లదే. ఎంతో మంది ఫ్యాన్స్ వచ్చి లక్షల్లో ఖర్చు పెట్టి పెద్ద వేడుకల చేస్తారు. పెద్ద కటౌట్లుపెడతారు. సింహాసనం మీద కూర్చో పెడతారు. పూలతో అభిషేకం చేస్తారు. నేను ఎంత వద్దని చెబుతున్నా.. ఈరోజు మాదే అంటారు. వాళ్ళ అభిమానానికి అవధులు లేవు.

**సూపర్ స్టార్ సూర్య క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**

ఒక స్టార్ జీవితం ఎలా ఉంటుందో అలానే ఉంటుంది. ఫ్యాన్స్ క్రేజ్, అప్ అండ్ డౌన్స్ అన్నీ ఉంటాయి. హ్యూమన్ ఎమోషన్స్, ప్రేమ, రిచ్ పూర్‌కి మధ్య ఉండే ఒక సంఘర్షణ ఎలివేషన్స్ అన్ని కమర్షియల్ యాంగిల్ లో చేసిన సినిమా ఇది. అవన్నీ సినిమాకి అద్భుతంగా కలిసి వచ్చాయి. ఒక స్టార్ కి అభిమానికి మధ్య ఉండే ఎమోషన్‌ని చాలా అద్భుతంగా చెప్పారు. అది చాలా కొత్తగా అనిపిస్తుంది.

మైత్రి రవి డైరెక్టర్ మహేష్ బాబు వచ్చి ఈ కథ చెప్పారు. వాళ్లు చెప్తున్నప్పుడే చాలా అద్భుతంగా కనెక్ట్ అయ్యాను. ఒక్కొక్క డైలాగ్ మనసును హత్తుకునే లాగా ఉంది. ప్రతి సీనుకు మధ్య ఉండే కనెక్షన్ అద్భుతం. ఇలాంటి మంచి సినిమా చేసినందుకు మైత్రి మూవీ మేకర్స్‌కి థాంక్యూ చెప్పాలి. ఈ సినిమాలో నేను భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. ఫ్యాన్స్‌కి ఏదైనా చెప్పాలని ఒక కోరుకుంటుంది. అది ఈ సినిమాతో దొరికినందుకు చాలా సంతోషంగా ఉంది.

**మీ ఫస్ట్ డే ఫస్ట్ షో ఎక్స్‌పీరియన్స్ గురించి?**

నేను చేసిన 'A'సినిమా డే ఫస్ట్ థియేటర్‌కి వెళ్ళా, అయితే ఆడియన్స్ అందరూ సినిమా చూడకుండా నా కోసం బయటికి వచ్చేశారు. అసలు అది డిఫరెంట్ స్క్రీన్ ప్లే వున్న సినిమా. ఆడియన్స్ సినిమా మిస్ అవుతారనే ఫీలింగ్ కలిగింది. అప్పటినుంచి థియేటర్ కి వెళ్ళడం ఆపేశాను. చిన్నప్పుడు సినిమా చూడటం పెద్ద విషయం. అదొక గ్రేట్ ఎక్స్ పీరియన్స్. ఏడాదికి ఒకసారి వెళ్ళడమే గొప్ప. నేను సినిమాల్లోకి వచ్చిన తర్వాత రజనీకాంత్, చిరంజీవి సినిమాలను ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేవాడిని. నాగార్జున శివ సినిమా కూడా ఫస్ట్ డే ఫస్ట్ షో చూశాను.

**రామ్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

రామ్ ఎక్స్‌ట్రార్డినరీ ఎనర్జిటిక్ పెర్ఫార్మర్. ఇంటర్వెల్ సీక్వెన్స్ లో ఆయన యాక్షన్ చూస్తే గూస్ బంప్స్ వస్తాయి. ఆ సీన్ మీరు చూసినప్పుడే మీరే చెప్తారు. ఆయన రియల్ గా ఒక ఫ్యాన్ లాగా నటించారు. ఒక స్టార్ అయి ఉండి అలా నటించడం అంత ఈజీ కాదు. ఒక అభిమానిలో ఉండే అమాయకత్వం ఎనర్జీ మాస్ అన్ని అద్భుతంగా కనిపించాయి. ఒక స్టార్ కి అభిమానికి మధ్య ఉండే కనెక్షన్ డివైన్. అలాంటి ఒక ఎమోషన్ ని ఆయన పండించిన విధానం అద్భుతం .

**భాగ్యశ్రీతో మీకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయా?**

ఉన్నాయి. ఇందులో రామ్ గారు భాగ్యశ్రీ గారి మధ్య కెమిస్ట్రీ చాలా అద్భుతంగా వర్క్ అయింది. ఒక రెట్రో ఫీలింగ్‌ని కలిగించే ఆ లవ్ స్టోరీ హార్ట్ టచ్చింగ్‌గా ఉంటుంది. నేటివిటీని అద్భుతంగా తీసుకువచ్చారు.డైరెక్టర్ గారికి హ్యాట్సాఫ్ చెప్పాలి.చిన్న చిన్న డీటెయిల్స్ మీద చాలా చక్కని వర్క్ చేశారు.

## అనుపమ పరమేశ్వరన్ యాక్షన్ కామెడీ 'ది పెట్ డిటెక్టివ్'



ఇండియాలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ 5 ఎప్పటిప్పుడు కొత్త కంటెంట్‌తో ప్రేక్షకులను అలరిస్తూనే ఉంది. తాజాగా మరో డిజిటల్ ప్రీమియర్‌తో ప్రేక్షకులను మెప్పించ టానికి సిద్ధమవుతోంది. అదే 'ది పెట్ డిటెక్టివ్'. నవంబర్ 28 నుంచి జీ 5లో మలయాళం, తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ప్రణీష్ విజయన్ దీన్ని తెరకెక్కించారు. షాఫ్ యు దీన్ ప్రధాన పాత్రలో నటించటంతో పాటు నిర్మాతగానూ తొలి అడుగు వేశారు. ఇంకా ఈ చిత్రంలో వినాయకన్, వినయ్ ఫార్ట్, అనుపమ పరమేశ్వరన్, శ్యామ్ మోహన్, జోమన్ జ్యోతిర్ ఇతక పాత్రల్లో నటించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే జోస్ అలులా (షాఫ్ యు దీన్) ఓ డిటెక్టివ్. అతనికి చెప్పుకోదగ్గక కేసులుండవు. అయితే తనను తాను నిరూపించుకోవాలని ఎదురు చూస్తుంటాడు. ఇలాంటి పరిస్థితుల్లో కనిపించకుండా పోయిన ఓ పెంపుడు జంతువు కేసుని సాల్వ్ చేయటానికి ఒప్పుకుంటాడు. ఈ కేసుని శోధించే క్రమంలో ఏర్పడ్డ గందరగోళ పరిస్థితుల్లో ఇంటర్నేషనల్ స్మగ్లర్స్, కిడ్నాపర్స్, కనిపించకుండా పోయిన ఓ చిన్నారి, మెక్సికన్ మాఫియా డాన్, అరుదైన చేప, కనిపించకుండా పోయిన అమ్మాయిని వెతికే పోలీస్ ఇన్స్పెక్టర్ అందరూ ఈ కథలోకి ఎంట్రీ ఇస్తారు.

## 'గిర గిర గింగిరాగిరే' రిలీజ్



యంగ్ హీరో రోషన్ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా'ఛాంపియన్'తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కథల ఎంపికలో, ప్రతిసారీ బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో స్వప్న సినిమాస్ వెరీ స్పెషల్. ఫస్ట్-లుక్ పోస్టర్లు, టీజర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్- గిర గిర గింగిరాగిరే ప్రోమో కూడా మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ రోజుగిర గిర గింగిరాగిరే పాట లిరికల్ వీడియో విడుదలైంది. మిక్కీ జే మేయర్ ఈ సాంగ్ ని మెలోడీయస్ ట్రీట్ గా కంపోజ్ చేశారు. మనుసని హత్తుకునే విధంగా కట్టిపడేసేలా వుంది. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం గ్రామ జీవితం, బంధాలు, అల్లికలా ఒక ప్రత్యేకతని తీసుకొస్తుంది. రామ్ మిరియాల రా, రస్టిక్ వాయిస్ పాటకు మరింత స్పెషల్‌గా మార్చింది. రోషన్ అనస్వరల మధ్య కెమిస్ట్రీ అందంగా ఉంది. రోషన్ తన ఎనర్జీ, గ్రేస్‌తో ఆకట్టుకుంటే, అనస్వర తన సహజమైన అందంతో మంత్రముగ్ధులను చేస్తుంది. ఇద్దరి ఆన్-స్క్రీన్ జోడీ మనసుకి దగ్గరగా అనిపిస్తుంది.తోట తరణి ప్రీ-ఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతమైన డీటెయిల్స్‌తో రిక్రియేట్ చేశారు, ఆర్. మధీ కెమెరా వర్క్ ఆ ప్రపంచంలోకి మనల్ని లీనం చేస్తుంది. ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలను లెజెండరీ కోటగిరి వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్నారు. గిర గిర గింగిరాగిరే తో చాంపియన్ సంగీత ప్రయాణం అద్భుతంగా ఆరంభమైయింది.

## 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఆల్బమ్‌కి అద్భుతమైన రెస్పాన్స్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'తో అలరించబోతున్నారు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. ఈ సందర్భంగా వివేక్ %ఃు% మెర్విన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ మ్యూజిక్ జర్నీ గురించి చెప్పండి? ఈ సినిమా అవకాశం ఎలా వచ్చింది?**

మా ఇద్దరిదీ చెన్నై. మేము తమిళ్లో 20 సినిమాలు చేశాం. ఆంధ్ర కింగ్ తెలుగులో మా మొదటి సినిమా. 2024లో రామ్ గారు మాకు కాల్ చేశారు. చాలా మంచి మ్యూజిక్ చేస్తున్నారని ఆల్ ది బెస్ట్ అని చెప్పారు. ఒక నెల రోజులు తర్వాత ఈ ప్రాజెక్టు గురించి చెప్పారు. అలా సినిమాల్లోకి వచ్చాం.

**ఈ సినిమాల్లో మొత్తం ఎన్ని పాటలు ఉంటాయి ?**

ఇప్పటివరకు నాలుగు పాటలు రిలీజ్ అయ్యాయి. ఇంకా మూడు పాటలు సినిమాలో ఉన్నాయి. కథలో చాలా కీలకమైన పాటలు అవి. అందుకే ఇప్పుడే రిలీజ్ చేయలేదు సినిమా రిలీజ్ తర్వాత విడుదల చేస్తాం. ఇందులో ప్రతి పాట విజువల్ గా స్టన్నింగ్‌గా ఉంటుంది. ఇందులో ప్రతిదీ మాకు ఫేవరెట్ సాంగ్. ఇప్పటివరకు రిలీజ్ అయిన ప్రతి పాటకి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో ఆడియన్స్ ఒక రెట్రో సౌండ్ ని ఫీలవుతారు. మేము ఈ సినిమాలో పాటలకి లిరికల్ గా చాలా ఇంపార్టెన్స్ ఇచ్చాం.

## సాయి కృష్ణ దమ్మాలపాటి హీరోగా '16 రోజుల పండగ'

వినాయకుడు, విలేజ్ లో వినాయకుడు, కేరింత వంటి విజయవంతమైన చిత్రాలని అందించిన డైరెక్టర్ సాయికిరణ్ అడివి దర్శకత్వంలో రూపొందనున్న కొత్త చిత్రం '16 రోజుల పండగ'. సాయి కృష్ణ దమ్మాలపాటి హీరోగా పరిచయం అవుతున్నారు. గోపిక ఉదయన్ హీరోయిన్. ఈ చిత్రంలో రేణు దేశాయ్, అనసూయ భరద్వాజ్, వెన్నల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రదా పిక్చర్స్, సాయి సినీ చిత్ర బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం-1గా సురేష్ కుమార్ దేవత, హరిత దుద్దుకూరు, ప్రతిభ అడివి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైయింది. ముహూర్తపు సన్నివేశానికి కోన వెంకట్, కేకే రాధా మోహన్ నిర్మాతలకి స్క్రిప్ట్ అందించారు. డైరెక్టర్ శేఖర్ కమ్ముల క్లాప్ కొట్టారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కెమరా స్విచాన్ చేశారు. ఫస్ట్ షాట్ కు డి సురేష్ బాబు గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాతలు అల్లు అరవింద్ గారు, మైత్రి రవి గారు దామోదర ప్రసాద్ గారు ఈ కార్యక్రమానికి హాజరై టీం కి అభినందనలు తెలిపారు.



# ఆకట్టుకుంటున్న ఫస్ట్ లుక్

# వానర



అవినాశ్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా "వానర". ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న "వానర" సినిమా సోషియో ఫాంటసీ కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు రాబోతోంది."వానర" చిత్రాన్ని శంతను పతి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాశ్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతోంది. రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ లో హీరో అవినాశ్ బైక్ పై వెళ్తుండగా, ఆయనను రక్షణగా హనుమంతుడు వెంటే వెళ్తున్న స్టిల్ ఆసక్తి కలిగిస్తోంది. "వానర" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

### పర్ఫెక్ట్ కమర్షియల్ డార్క్ కామెడీ

## రివాల్వర్ రీటా

నేషనల్ అవార్డ్ విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేష్ టైటిల్ రోల్ లో నటిస్తున్న క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'రివాల్వర్ రీటా'. జేకే చంద్రు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సుధన్ సుందరం & జగదీష్ పళనిసామి నిర్మించారు. నవంబర్ 28న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ నిర్వహించారు. హీరోయిన్ కీర్తి సురేష్



మాట్లాడుతూ.. అజయ్ గారితో వర్క్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది. అలాగే ఇందులో సునీల్ గారు చాలా డిఫరెంట్ రోల్ చేశారు. మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. ఇందులో రాధిక చాలా చక్కని పాత్ర చేశారు. మా ఇద్దరికి కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. ఇది పర్ఫెక్ట్ డార్క్ కామెడీ ఫిలిం.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044